Ist Edition 1923
2nd Edition 1947

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co; Educational Publishers,
4382 - 1947

సంఘర్షణ – పుణ్యపాపములు

౧

రోగశయ్య

" నే నొక్కసారి రామమల్ల సాహేబును జూడఁగల్గినయెడల నాకు రెండు లక్షల రూపాయల కార్యలాభ మగును."

ఈ మాటలు రాజపుత్రస్థానములో నొక పర్వతప్రదేశములో బూంది యను గ్రామమున నొకచిన్నయింటిలో నెనుబది యేండ్లముసలి వాని రోగజీర్ణముఖమునుండి మెల్లమెల్లగాఁ జాలకష్టముమీఁద బయలు వెడలు చుండెను. ఆవృద్ధుఁడు రోగశయ్యపైఁ బరుండి యుండెను. ఆయన యొడ లతిరయా చిక్కి శల్యమువలె నుండెను. ఆయన మృత్యుముఖమునఁ బడుటకు సిద్ధముగా నుండెను. ప్రక్కను బదియాఱేండ్ల వయసు, అపూర్వలావణ్యవతి యొకకన్య కూర్చుండి యుండెను. ఆమెయొక్క వేషభూషణములు సామాన్యముగా నుండెను. కానియామె యుపరూప రూపకాంతులు గృహముయొక్క నలుదిక్కులను కాంతివంతముఁ జేయుచుండెను. ఆమె తనకోమలహస్తములతో మృత్యుముఖస్థుఁడైన వృద్ధుని శరీరముపై మెల్లగా రాయుచుండెను. ఆసుందరి యొక్క కుసుమ సుకుమారాంగసౌష్ఠవమును, బరమరమణీయ లావణ్యమునుఁ జూచినచో నెవ్వరో దేవకన్యవచ్చి వృద్ధునిసేవ చేయుచున్నదని తోఁచును. ఆ వదనకమలమున సాహసమును సౌకుమార్యమును నొక్కచోఁ గాపుర మున్నట్లు గాన్పించును.

ఆకన్యసుందరి యిట్లు ప్రశ్నించెను. ' నాయనా రామమల్ల సాహేబెవరు ? '

వృద్ధుఁడు:—రామమల్లసాహేబును నే నెప్పుడును నా కంటితో

జూడలేదు. లోకులు చెప్పుకొనఁగా నాయనపేరు నేను విని యుంటిని. ఆయనదయ, సాహసము, సూక్ష్మదృష్టి, సద్వివేచన, చాలప్రసిద్ధి కెక్కినవి. ఆయనతండ్రితో నాకుఁజాల పరిచయ మున్నది. పరిచయమే కాదు—చాలస్నేహ మున్నది. ఆయనకుమారుఁ డగునాయకుఁ డిప్పుడు సర్కారువారి యొద్ద గొప్ప యుద్యోగమునం దున్నాఁ డని వింటిని. అందుచే నాయన నందఱును రాయమల్లసాహేబని పిలుచు చున్నారు. ఆయనకు గోవిందుఁ డని పేరుకూడ నున్నది. అంతయాశ్చర్యకృత్యమాస్వాంతుఁ డాయనకా? యీ చుట్టుప్రక్కల నింకొకరు లేరు.

వసుందరి:— ఆయనకే నొక యుత్తరము వ్రాసిన నుంచిది కాదా?

వృద్ధుఁ డీమాటలవిని యాయువతిచేతిని దన రెండు చేతులతోఁ బ్రేమావేశమునఁ దగ్గఱకుఁ దీసికొని దీర్ఘముగా నిట్టూర్పువిడిచెను. 'అమ్మా! తారా! నే నీ నాభయంకర రహస్యవృత్తాంతమును నీకుఁ దెలుపకుండ దాచలేను. నాజీవితకాలము ముగియ వచ్చినది. నాజీవితయాత్ర నీక నాలస్యము చేసి రక్షింపఁ జాలను. నాతల్లీ! తారా! తారా! నేను నీ కేమియును జేయఁజాలను. అయ్యో! నాచిట్టచివరఘడియలు దగ్గఱకు వచ్చినవి.'

ఆతరుణిపేరు తారాబాయి. వృద్ధుని దీనాలాపములను విని తారాబాయి యేడువఁ జొచ్చెను. కాని యామె ముఖమునందలి ప్రకాశ మణుమాత్రమును దగ్గలేదు. ఆమె తనధైర్యమును గుదికూర్చుకొని "తండ్రీ! జడియవలదు. మీరు లేనియెడల నీయభాగ్యురాలికి దిక్కెవరు? ఎవరు రక్షింపఁగల రని మీరు చింత పడవలదు. సకలలోకరక్షకుఁ డగు నాదేవదేవుఁడు నాయెడల నంతనిర్దయుఁడై యుండఁడని మీరు దుఃఖింపవలదు" అని పల్కెను.

వృద్ధు:—నిన్నుఁ దీ సౌందర్యపుమాటలచే సంతసగించు టన్యాయము. నిన్ను వంచనచేయుటకు నధర్మమా! నా ప్రాణవాయువులు కంఠగతమైయున్నవి. ఇప్పుడైన నొక్కసారి రాయసపల్లసాహేబును జూడఁ గల్గితినేని నిన్నుఁ జేయఁగల యుపకారము చేయఁగలను. ఆయన చేతులలో నీరక్షణభారము పెట్టితినేని నీ కేకష్టమును నుండదని నామనస్సులో ధైర్యముండఁగలదు. కాని అయ్యో! నాజీవితాశ యేమాత్రము మనస్సునకు స్ఫురించైన సేవా ప్రయత్నము చేయునట్టే. ఇప్పుడు దుఃఖించి ఫలమేమి? నీకొఱకు నేనెన్నియో పనులు చేసి యీ కొంచెమునైనఁ జేయలేక పోయితినే! ఇఁకను కొన్నాళ్ళు బ్రతికిన యెడల నీకొఱకై ప్రారంభించినకార్య మంతయు సిద్ధి పొందెడిదే.

చెప్పుచున్నమాటలను బూర్తిగ వినకయే మాట కడ్డమువచ్చి తార, 'నాయనా! నాకొఱకుఁ జేయఁ దలఁచిన కార్య మెట్టిది?' అనెను.

వృద్ధుఁడు వేడినిట్టూర్పు విడిచి యిట్లు విలపించెను, 'అయ్యో! తల్లీ! నీకొఱకుఁ జేయఁ దలఁచిన కార్యమా! ఇదిగో యిప్పుడు నా ప్రాణములు పోవుచున్నవి. ఇఁక బ్రతుకుట కాశ లేదు. నీకు సమస్త కథను సత్యముతప్పక చెప్పదలంచితిని. ఎన్నియో కష్టములఁబడినను బెంచి పెద్దదానినిగాఁ జేసితిని. ఎంతో యాశ పడితిని. నీకు నీ యథార్థమగునట్టి యాస్తుల సంపత్తినిఁ బొందఁ జేసి దాని కధికారిణినిఁ జేయఁ గలనని యనుకొంటిని కాని విధాత దాని కంగీకరింపఁడయ్యె. ఒడ్డునకు దాదాపువచ్చి నాయాశానావ మునిఁగి పోయెను గదా!'

తార:—నా కాస్తుల సంపదధికారమా! యిది యేమి వింత నాయనా?

వృద్ధుఁడు:—అమ్మాయీ! నీకు నా యాశ్రమమువల్ల నేమైన యాస్తి సంపదలు సంక్రమించునా! నా కెక్కడివి? కాని నీ యఖండైశ్వర్యము నింత నొకరు సంపాదించి నీకిచ్చి యున్నారు. అయ్యో! దురదృష్టముచేత నీవు నాసంరక్షణలోనికి వచ్చి

తవి. లేకున్న నీ కున్న భాగ్యమువలన ప్రయోజనము లేదు పెక్కు మోసగాండ్రు కూడి నీసంపద నపహరించిరి. ఇప్పటికిని యా సంపదను దిరిగి సంపాదించుటకు మార్గము లున్నవి. కాని చాలఁ బ్రయత్నము చేయవలసి యున్నది. నాయెడలియం దేమాత్రము నింపాదిగా నున్న నా రాయమల్లసాహేబును నీరక్షణార్థము నియోగింతును. నీయైశ్వర్యమును నీకు సంపాదించుటకుఁ దగిన ప్రమాణములను గుదిర్చి నిన్నుద్ధరించుటకు సమర్థుఁ డైన వాఁ డాతఁడొక్కఁడే. ఇంకెవరును లేరు నిన్ను వంచించిన దుర్మార్గుల నెదిరించి గెలువఁబడగల వీఁ డాతఁడొక్కఁడే. కావున విచక్షణ జ్ఞానమును సాహసమునుగల మహానుభావుఁడగు గోవిందునియొక్క సహాయమిప్పట్టున నావశ్యకమని నాకుఁ దోఁచుచున్నది. వకీళ్లును, ముక్త్యారులును, తరువాతి పనిచేయఁగలరు.

శౌర:—అటులైన నా రాయమల్లసాహేబుకు నేవిధముగ నైన నిచ్చటకు రప్పించుటకు వీలుకలుగదా ! ఉత్తరమువ్రాసిన నతఁడు రాఁడా ?

వృద్ధు:—కాదు. ఉత్తరమువల్ల పని కాదు. అంతవ్యవధి లేదు. ఒకటి రెండు ఘంటలలో నాయన నాకు దర్శన మిచ్చిన నాయనకు సమస్తవ్యవహారమును దెలియఁ బఱచి యేదైన నుపాయ మును నిర్ధారణ చేయఁగలను.

శౌర:—ఆయన యిక్కడ కెంతదూరమున నుందురు?

వృద్ధు:—అబ్బో ! చాలదూరమున—కాని ఇప్పుడాయన లాలపహాడుకు వచ్చి యున్నారని వింటిని ఏదో విశేషమైన పనిమీఁద వచ్చినారట. అందుచేతఁ గొన్నిదినము లచ్చటుందురట.

శౌర:—లాలపహా డిక్కడికి తొమ్మిది క్రోసులకంటె నెక్కువ దూర ముండదు.

వృద్ధు:—ఔను నాకుం దెలియును.

తార:—అయినచో నింకేమి? నేను గుఱ్ఱముమీఁద వెళ్ళి యాయనను వెంటనే తీసుకొని రాఁగలను. ఆయన రామలాల్జీగా రింటి దగ్గఱ కాదా యుండునది?

వృద్ధు:—రామలాల్జీగా రింటిదగ్గఱనో యెక్కడనో యుండును. కాని యెందుకులే; లాభ మేమి; రాత్రి యయిపోయినది నీ వొక్కతెవు. ఎవరును సహాయము లేరు బాలికవు. నేను సాహసము చేసి నిన్నొంటరిగఁ బంపించఁ గలనా! అదే కాక పర్వత ప్రదేశము ఎక్కడజూచినను దొంగలు. ఎందఱో దుర్మార్గులు కొండగుహాలలో దాగి యుందురు. త్రోవను బోవు వారిని డబ్బుంటే దోచుకొందురు; లేకపోయినచోఁ జంపి పారవేయుదురు. నారి సంగతేమి దాటి యానదిరేయి నీవు పోఁగలవా? నిన్నుఁ బంపించుటకు నాకు సాహసము చాలదు.

తార:—నాయనగారూ! అట్లు అనలేదు. నాకొఱకు మీ రేమియు బెంగ పెట్టుకో నవసరములేదు. నేను నాకొఱకు వెళ్ళుటలేదు. మామనస్సులో నేదో కోరికచే నాందోళన పడుచున్నారు. దానికిఁ గొంతశాంతి యేర్పడవలె నని నేను వెళ్ళుచున్నాను. నన్ను వెళ్ళనిండు.

వృద్ధు:—వద్దమ్మా! వద్దు. నేను నీ కంతఁ గష్ట మియ్యఁజాలను. నిన్ను సాహసించి పంపించఁ జాలను.

తార చిన్నపిల్ల — కాని రాజపుత్రకుమారి రాజపుత్రకుల మహిళలయొక్క సాహసము నిప్పటికిని భారతేతిహాసవేత్తలు గౌర వించుచున్నారు. రాజస్థానేతిహాసమునఁ బ్రతిప్రకరణమునందును రాజపుత్ర నారీమణులయొక్క గౌరవము జాజ్వల్యమానమై యొప్పు చున్నది. రాజపుత్రరమణులు చిరకాలమునుండియు యుద్ధవ్యవసాయము

స్వతంత్రగతులరై యున్నారు. ఆ వీరభర్తలకుఁ దగిన వీర పత్నులు - అస్త్రశస్త్రాది సంచాలనము, అశ్వారోహణము, దేశ దేశాంతర భ్రమణము, అవశ్యకమైనప్పుడు హస్తమునఁ గృపాణమును ధరించి శత్రుసంహారణము వారలకు నుగ్గుపాలతోఁ బెట్టిన విద్యలే. ఈ సమస్త సమరనైపుణ్యమును నొక్కఁడు దక్కువైనను వారలు ప్రాణభీతిగాని నారీసహజలజ్జాస్వభావమునఁగాని యుద్ధమునఁ పరాఙ్ముఖులయ్యెడువారు గారు. మన తారాబాయియందు రాజపుత్రరక్తము పూర్ణముగాఁ బ్రవహించుచుండెను. అందుచేతఁ జిన్నతనమునందు తన పెంపుడుతండ్రియొద్ద గుఱ్ఱము నెక్కుట లెస్సగా సవారీజేయుట తుపాకి, పిస్తోలు మొదలైన యాయుధముల నుపయోగించుట బాగుగా నేర్చుకొనెను. ఇట్లు చిన్నతనమునందే నేర్చిన విద్య యౌవన సమాగమమున మఱింత ప్రకాశవంత మాయెనుగదా! ఆమె లావణ్యము తామరాకులోని నీటిబొట్టు చందమునఁ దళదళ మెఱయుచుండెను. యౌవనసమాగమమున నా మెఱుపు మఱింత వృద్ధియయ్యెను.

ఆ చుట్టుప్రక్కలఁ బదిక్రోసులదూరమువఱకుఁ దారకుఁ దెలియని ప్రదేశము లేదు. అందుచేత గుఱ్ఱము నెక్కియే యెనిమిది క్రోసుల దూరములో నున్న లాలసాహుకు వెళ్ళుట కామె యుంతో యుత్సాహ ముదయించెను. ఇం దాశ్చర్య మేమున్నది? ఆమె కాప్రదేశ మంతయు నొక క్రీడారంగము. అందుచే నామె గంభీరముగా నిట్లనియె.

'నాయనా! మీమాట కెప్పుడును నే నెదురాడి నడువలేదు. కాని నేఁడు మీ మనస్సంతోషముకొఱకు నేను మీరు నిషేధించినను లాలసాహుకు వెడలఁ బూనుకొంటిని. నే నెడలినకార్యమును నతిశీఘ్రముగ సాధించుకొని యే యాపదయును లేకుండ వచ్చెదను. మీ మనస్సునఁ దలంపుఁడు.'

మృత్యుముఖమున నున్న యీ వృద్ధుఁ డొక్కక్షణ మూరకుండి యిట్లు పల్కెను. 'తల్లీ! నీ వతిసాహసకార్యంబునుఁ జేయ సమకట్టితివి. కాని వెళ్ళకుండ వే ఉపాయములేక — వెళ్ళవలెను. ఇదిగో చూడు, నా మనస్సులో నొక గొప్పభయ మున్నది.'

తార:—బాబా! మీరు నిశ్చింతతో నుండుఁడు. మీకుఁ దెలియును గదా; నేను చిన్నప్పటి నుండియు గుఱ్ఱము నెక్కి యరావళీ పర్వతములపైఁ దిరుగ నేర్చినదానను. ఎక్కడైన నేయాపద యైనఁ గల్గినా? కొండలమీఁద పదికోసుల దూరము వఱకు త్రోవ లన్నియు నాకు బాగుగాఁ దెలియును త్రోవతప్పెద నన్న భయముకూడ లేదు. ఇఁక మీకు దేనిని గూర్చి భయము?

వృద్ధు:—మంచిదే గాని, తల్లీ! త్రోవలో రఘునాధునికంటఁ బడుదు వేమో!

ఈ మాట వినఁబడగానే తారయొక్క వదనకమల మొకింత యెఱ్ఱఁబారెను. కన్ను లుజ్జ్వలతరంబులై కాన్పించెను. ఆమె నిర్భయ స్వరమున నిట్లు ప్రత్యుత్తర మిచ్చెను. "రఘునాధుఁడంటే భయమెవరికి నాయనా! ఈ సమయమున వానికిఁ గనఁబడకుండుట మంచిదే కాని వానిని నేను లక్ష్యముచేయను నాకు భయ మెందుకు? భయములేదు."

ఈ మాట లా రాజపుత్ర కుమారి ముఖము నెంతో శోభిల్లఁ జేసెను.

వృద్ధుఁడు పేర్కొనిన రఘునాధుని నిజనామము రఘునాధ సింహుఁడు. ఈతఁడును రాజపుత్రవంశజనితుఁడే. బాల్యకాలమునుండియు రఘునాధుఁడు తారాబాయి నెఱుంగును. తారయొక్క పెంపుడుతండ్రి యింటి యొద్దనే రఘునాధునితండ్రి యిల్లు నుండెను. తారయు

రఘునాథుఁడును నొక్కచోటనే యున్నవి దాఁచుకొను చుండెడివారు. అట్లాడుకొనుచుండి సాయంకాల మైనంతనె నెవరియింటికి వారు వెడలుచుండెడువారు. తార పెరిగి యౌవనవతి యగుచున్నకొలఁదిని రఘునాథుఁడు పాపప్రవృత్తుఁడు గాఁజొచ్చెను. అతని మనస్సునందుఁ బ్రబలమైన యాలోచన పుట్టెను. తార నెట్టులైన తనపత్నిగాఁ గైకొన వలెనని యతనికి నారాట ముదయించెను. కాని తారకుమాత్ర మాతనిని భర్తగా స్వీకరించుటకు మనస్సులో నెన్నఁడును తలంపుకలుగ లేదు. ఈ సంగతినిఁ గనిపెట్టి రఘునాథుఁడు విఫలమనోరథుఁడై మనస్సున నీర్ష్యచే బాధ పడుచుండెను. తార తన నవమానపఱచినట్లుగా నతఁడెంచుకొనెను. ఆ యవమానమునకుఁ బగతీర్చుకొనవలెనని వాని యూహ. ఆమెయెడలఁ దాను చూపించిన యకృత్రిమప్రేమ కవమానమా ప్రతిఫలము? ఇట్టి యవమానమునకుఁ బ్రతిహింస చేసి తీరవలెనని వాఁడు యోచించెను. హింసావృత్తియం దున్నవానికి మంచి చెడ్డల జ్ఞానమెక్కడిది? వాని ప్రతిజ్ఞ వానికిఁ జెల్లవలెను. అది యెట్టి ప్రతిజ్ఞ యైనఁగానిమ్ము! రఘునాథుఁడు భయంకరకపటాచారి; హితాహితజ్ఞానశూన్యుఁడు; దయారహితుఁడు. గోహంతకుని వంటివాఁడు. పరులధనము నపహరించుట, త్రోవలు గొట్టుట, ఖూనీలు చేయుట మొదలైన యేపాపకార్యములకైన వాఁడు వెనుకంజ వేయఁడు. ఈ భీషణపాపాచరణములం దెంతదూర మాతఁ డవధి యేర్పఱచికొన్నాఁడో యెవ్వరికినిఁ బూర్తిగాఁ దెలియదు. కాని రఘునాథసింహుఁ డొక్కఁ డున్నాఁడు; అంతదుర్దాంత, పాషండ, నరహంతకుఁ డింకొకఁడు లేఁడన్న మాత్ర మా చుట్టుప్రక్కల నందఱకును దెలియును. కాని యా రఘునాథుఁ డెవ్వరో యెవ్వరికినిం దెలియదు. అనేకు లాతఁడు వాఁడనియు వీఁడనియుఁ జెప్పుకొందురు గాని నిశ్చయ మెవ్వరికినిఁ దెలియదు.

తారయొక్క పినతండ్రికి నరబ్బీదేశపు మంచిగుఱ్ఱమొకటి యున్నది. వృద్ధుఁడు తనతక్కిన యాస్తికంటె నీ గుఱ్ఱము నెక్కువ విలువగాఁ జూచుకొను చుండువాఁడు. ఆ కాలములో గుఱ్ఱముల నెత్తుకొనిపోవు దొంగలు కూడఁ జాల్పపడి యున్నారు. వృద్ధుఁడు చాలఁ బ్రయత్నముమీఁద నీ గుఱ్ఱము దొంగలకుఁ జిక్కకుండ జాగ్రతగ రక్షించుకొను చున్నాఁడు.

వృద్ధుఁడు తా సంతోషముగాను బ్రతుకనని తారకుఁ జెప్పి యున్నాఁడు. కాని యామె యాతని మాటలు నమ్మలేదు. ఎవని శరీరము యొక్క రోగస్థితి వారికి యథార్థము తెలియునని యామె తలంచెను. ఆమె ప్రియమైన పాలకజనకుని మృత్యుకాలము సమీపించెనని యొక్క క్షణమును దలంచలేదు. అట్లైన నామె లాలవహామున కీరాత్రి యేల వెతలుచున్నది? ఇది కేవల మా వృద్ధుని సంతోష పెట్టుటకే. ఆతని యెన్నియో క్లేశములకు లోనై యీమెను బెంచి పెద్దదానిని జేసెనుగదా? యీమెనకీ లోకములో నింక నామె యేమి యానందము ననుభవింపఁ గలదు? యా కర్తవ్యము నెఱింగి యా రమణీమణి తన హృదయమునందు నీ కృతజ్ఞతకు స్థానమొసంగెను. ఆ కృతజ్ఞతను జూపుటకు లాలవహామునకుఁ బ్రయాణము చేయుటకు నడుముగట్టెను. ఆమెకు విపులసంపత్తి రాఁగలదని పైన వ్రాసి యున్నాము. ఆమాట లామె నమ్మి దానికొఱకామె బయలుదేరినదా? లేదు. ఆమాట లామె నమ్మలేదు అవి రోగగ్రస్తుఁడైన ముసలివాని యొక్క వికారప్రలాపము లని యామె యనుకొనెను. దరిద్రదుఃఖ పీడితయుఁ బరాన్నప్రతిపాలితకన్యయు నైన తన కట్టి విషయసంపత్తి యొక్కడిదని యామె తలంచెను ఈమాట లన్నియు రోగప్రభావము వలనఁ గల్గిన చిత్తవికారపు ప్రలాపములని యామె యూహించెను.

పాలకజనకునియొద్ద కొంచెముసేపు కూర్చుండి ప్రయాణమున

కాయత్త మగుచుండెను. గుఱ్ఱపుశాలయొద్ద కరిగి 'కుమార' ను వారి గుఱ్ఱమునకు జీను వేసి సిద్ధము చేసెను. తరువాత శయనాగారమునకు వచ్చి ప్రయాణార్హమగు వస్త్రములు ధరించెను. తనవెంట రెండుపిస్తోళ్లను గూడఁ దీసికొనెను. తండ్రియొద్దకువచ్చి నమస్కరించెను. వృద్ధుఁడు బిడ్డయొక్క మూర్ధమాఘ్రాణము చేసి యాశీర్వాద మొసంగెను. పిమ్మటఁ దార గుఱ్ఱము నెక్కి పర్వతపథాభిముఖురాలై వెడలెను. త్రోవలో నట్టి విభీషకరాక్షసులు తమ వదనగహ్వరముల నామె కొఱకుఁ దెరచికొని యుండిరో సరళహృదయ యగు తార యేమి యెఱుంగును ?

౨

పార్వత్యపథము

బూంది గ్రామమునుండి లాలపహాడునందు రామలాల్జీగారింటి యొద్దకు వెళ్లుటకు మంచి రహదారి యున్నది. కాని యది చాల చుట్టని తార యరణ్యమార్గము నెక్కెను. వెడలునప్పుడు వృద్ధజనకుఁ డామార్గమునఁ బోవద్దని యనేకసారులు నిషేధించి పలికెను. గాని యానిషేధిత మార్గమే దగ్గఱిమార్గ మని తార వనపథము నవలంబించెను.

శుక్లపక్షచంద్రుఁడు వెలుఁగుచుండెను. నక్షత్రములు తమ నాథునితో గగనమండలమునఁ గూడుకొని ధరాతలంబునకుఁ దమప్రకాశమును ధారఁబోయుచుండెను. ఇట్టి సమయమున నా యపూర్వ లావణ్యవతి—పూర్ణమావళి—యశ్వము నారోహించి యరణ్యము నతిక్రమించి భయము నెంచికగాక శరవేగమున నరుగుచుండెను. అచంపకవర్ణ కలోత్తమ సమానమైన తారాబాయియొక్క యపూర్వాశ్వచాలనా కౌశలమును జూచినయెడల రాజపుత్రరమణీమణులు వీరపత్నులను

వీరమాతలు నేలఁ గాకుందురని తోఁచక మానదు.

తార యరుగుచున్నది. గుఱ్ఱము మెఱుపుతీగవలెఁ బరువెత్తుచున్నది. పర్వతోపరిభాగమున నా గుఱ్ఱముయొక్క కాళ్ళచప్పుడు విని వారి కెవ్వఁడో వీరపురుషుఁడు శత్రుసంహారార్థమై యుద్ధమునకువలెఁ బరువెత్తుకొని పోవుచున్నాఁడేమో యని తోఁచును.

లాలపహాడునకు యొక్కక్రోసెడు దూరమున పడమట నిరుకు మొరకును మిట్టపల్లమును నగు మార్గమునఁ బోవలెను. అటుపిదప వాని లాలపహాడుయొక్క సమతలోపత్యక భూమి కాన్పించును. దానిని దాటివెళ్ళిన తరువాత బాగుగా సమతలమైన సుక్షేత్రము దొరకును. మన తారాబాయి యింతవఱకు దాటివచ్చెను. ఇచ్చటనే దొంగలయొక్క భయంకరాత్యాచారములు జరుగుచుండు నని జన ప్రతీతి కలదు. అయినచోఁ దారయొక్క సమ్మతి యేమి? ఇంగ్లీషువారి శాసనభయమున దొంగ లందఱును భారతక్షేత్రము వదలిపెట్టి పారిపోయినారని యుండెను.

తార నిర్భయముగా సవారి చేయుచుండెను. ఆ సమయమున హఠాత్తుగా గుఱ్ఱము నిశ్చలముగా నిలిచిపోయెను. తార చేతికొరడాతో నెంతఁ గొట్టినను పెట్టిచూపు చూపుచుండెను గాని కదలదు. క్రమక్రమముగాఁ బిచ్చిసకిలింపు సకిలింప నారంభించెను. దగ్గఱ నేదైన వన్యజంతు వున్నచో దానిని జూచి భయపడుచున్న దని యామె తలంచెను. అప్పు డామె గుఱ్ఱముపీపు చఱచి బుజ్జి దానిని శాంతి పఱచుట కామె ప్రయత్నించెను. చాలప్రయత్నము మీఁద 'కుమార్' శాంతమును బొందెను. కాని యచ్చటినుండి యొక్క యడుగైన నది ముందుకుఁ బెట్ట లేదు.

తార విస్మిత యయ్యెను; చకిత యయ్యెను. హఠాత్తుగా గుఱ్ఱము తలదగ్గఱ సరిగా నెదుట నెవ్వఁడో పర్వతగర్భమును బ్రద్దలుచేసి

కొని పైకి వచ్చిన ట్లొక భయంకరయాకృతి ప్రత్యక్ష మయ్యెను. వెంటనే గుఱ్ఱముయొక్క భయమునకుఁ గారణము తెలియవచ్చెను.

వెన్నెలలో సౌందర్యము పెచ్చుపెరిగిన తారయొక్క లావణ్యమును జూచి యాభీషణపురుషుఁ డిట్లు కేక వేసెను. 'ఎవరో భాగ్యరాశి! యింత రాత్రివేళ బయలుదేరినావు! ఎక్కడికి!'

స్థిరశాంతిశక్తిస్వరముతోఁ దార ప్రత్యుత్తర మిచ్చెను. 'నీవెవ్వఁడవో నా చేయి దారి తొలఁగి నిలు. సమయాలసము నా గుఱ్ఱము బెదరిపోయినది. త్రోవనిమ్ము. నే నొక్క చోటకుఁ దొందరగా వెళ్ళవలసి యున్నది.'

ఆమాటలు విని యా భీషణాకృతిపురుషుఁడు భీకరాట్టహాసము చేసి భీషణాస్యమున నిర్లక్ష్యభావముతో 'ఇఁకను మాటలాడెదవే! ఇంతరాత్రి నెక్కడికోయి వెళ్ళేది!' అనెను.

ఆమాటలు విని తిరుగుజవాబు నపేక్షింపకుండఁగనే వాఁ డొక్క జేబులో నుండి వెండి పోఁగు యీలఁ దీసి గట్టిగా నీలఁ గొట్టెను. వెంటనే సమీపమునుండి దీనికి ప్రత్యుత్తరముగా మఱియొక యీల వినఁబడెను. మఱికొంతసేపటి కట్టి భీషణాకృతిగల మఱికొందఱచ్చటికి వచ్చిరి. అందు నొకఁడు ముందునకు వచ్చి గుఱ్ఱముకళ్ళెము పట్టుకొనెను. గుఱ్ఱమింకను గంతులువేసి యెగురుట కారంభించెను.

తార యార్తకంఠముతోఁ గేకవేసి 'దూరముగా నిలువుము. నీమొగముచూచి నాగుఱ్ఱ మెగిరి గంతులేయఁగలదు. ఇంకను గొంచె మైతే నన్ని కొండ మీఁద నుండి పడవేయఁగలద' ని కేకలు పెట్ట దొడంగెను.

మఱు నిముసము తారయొక్క హృదయములో భయము తాండవమాడ జొచ్చెను. ఆ వచ్చిన దొంగలలో నొక్కని కంఠ స్వరము విన్నతోడనే తారయొక్క యాశా సాహసము లన్నియు నెగిరి

పోయెను. భయముచేత వానియొక్క రక్తనాళ నీరుగా బోయెను. వాఁడు వికటహాసము చేసి యొక్కసారిగ గట్టిగ కేకలువెట్టెను. 'సూర్యుడో చంద్రుడు గతితప్పినను తప్పవచ్చును గాని నా మాట కాకపోదు. నామాట నిజము. ఒకే ఇది తారకంఠస్వరమా!'

వెంటనే రంగకోశుడు 'అట్లయితే తార మునగిపోయి గుఱ్ఱము మీఁద నెక్కి వచ్చినదిరో—భలే, భలే, మన యదృష్టము. గుఱ్ఱము చాల ఖరీదు చేయును. ఎన్నాళ్ళనుండియో నా కీగుఱ్ఱముమీఁద కన్ను న్నది.' అని ప్రత్యుత్తర మిచ్చెను.

ఎట్టిత్రోవలోఁ జిక్కుకొన్నదో వెంటనే తార కర్థమాయెను. 'తండ్రి మాట నవహేళనఁ జేసి యీదుష్టమార్గమున నెందుకు వచ్చితిని? మంచిమార్గమున వచ్చిన నీ విపత్తుఘటింపదు కదా!' యని యామె తలపోయ దొడంగెను.

తార యీనిష్ఠుర భయానకదస్యుదళ మధ్యమునఁ జిక్కుకొన్నది. స్త్రీ యని చెప్పియవమానము చేయుటకీదుర్మార్గు లణుమాత్ర మైన శంకింతురా? శంకింపరు. 'నేను రఘునాథుని లెక్కచేయు లేదు. వానిని జూచిన నాకు భయ మేమి?' యని వృద్ధుని యొద్ద ప్రగల్భములుకొట్టి వచ్చినదే! కాని యారఘునాథుని కంఠస్వరమును వినగా నిప్పుడెంతో భయమయ్యెడినే! ఒడలంతయు వడకుచున్నదే! ఇంకొకసమయమున రఘునాథుఁ డామెకుఁ గనఁబడిన నామె భయ పడునా? రవ్వంతయు భయపడదు. కాని దస్యుదళమధ్యమున నున్న రఘునాథునిఁ జూచిన నామెప్రాణమెగిరి పోవుచున్నది. ఆమె తన ప్రాణము కొరకు భయపడుచున్నదా? లేదు. తా ననేకసారులు నిర్లక్ష్యముగాఁ ద్రోసివుచ్చిన రఘునాథుని చేతిలో—అనేకసారులు తనను భార్యగా సంపాదించుటకుఁ బ్రాణమునైనఁ బోగొట్టుకొనుటకు సిద్ధమైన రఘునాథునిచేతిలో నిటువంటినిస్సహాయావస్థయందుఁ జిక్కిన

మొదలఁ దళతంత్రి కోట్టైసముఖమున కల్గునో యని యామె మనస్సులో భీషణాందోళన సూచించెను.

ఒక్కక్షణమాత్ర మనేకాలోచన లామె యాలోచించెను. విస్మృతు బాలనాగముఁ జక్కఁ జెలఁగవఁ దొడఁగెను. ప్రాణములుపోయినఁ బోవుఁగాక వానిపాదములంద నాత్మసమర్పణ చేయుటవట్టిది. ఒక్కసారి గుఱ్ఱమునకావేశము తెప్పించి పరుగెత్తింపఁ గలిగిన నామెను బట్టుకొనఁగలవా రెవ్వరని యామె తలంచెను.

అటులైన సన్నందేహముగా నామె సకలాపదలనుండి తప్పించుకొని పాఱిపోఁగలదు — కాని యామె గుఱ్ఱము కదలుటకుఁ బెద్దయంత రాయి యొకటియున్నది - ఇద్దఱు మనుష్యులు చెరియొక వైపునను కళ్ళెమును బట్టుకొనియున్నారు. అంతట తార కొంతగాంభీర్యమును తెచ్చుకొని 'దూరముగా నిలుఁడు. నన్ను వెళ్ళనిండు నాకుఁ జాలపని యున్నది-నన్నుఁ బోనిండు—'

దొంగలలో నొకఁడు వికవునవ్వు నవ్వి గుఱ్ఱపు కళ్ళెమును మఱింత బిగువుగాఁ బట్టుకొనెను; ఇట్లు కేకలు వేసెను - "ఎవ్వతెవీవు, గుఱ్ఱముమీఁద? ఒకమాటు గుఱ్ఱముమీఁదనుండిదిగు - నీముఖము కొంచెము చూచెదను. తరువాత వెళ్ళవచ్చునులే. నీ దేహముఁజూచినఁ గోమలవు, వాహనము చూచిన మోటు. ఈగుఱ్ఱమునకు బదులు నెమ్మదిగా వెళ్లేగుఱ్ఱము నిచ్చెదము."

విపత్తులోఁ జిక్కుకొనియుఁ దార యధైర్యము పొందలేదు. అప్పటికింకను బలాయనమార్గము నన్వేషించుచున్నది. గుఱ్ఱపుకళ్ళెము పట్టుకున్నవారలు మాటలసందడిని బరధ్యానముగా నుండఁ జూచి యొక్కమాఱు పరుగెత్తుట కవకాశమును బొందుట కీమాటల నాడెను. " నాగుఱ్ఱ మేదీ చూపించండి. ఈగుఱ్ఱముకంటె మంచిగుఱ్ఱమైనచో మార్చుకొందును."

కళ్ళెముపట్టుకొన్న వాళ్ళలో నొకఁడు నవ్వి "వాః! బీబీజాన్! నీవు చూచిన మహాబహద్దర్‌గాఁ డిన్నా వే! యింక నీ పాచ్చీ మాట సాగదు."

దొంగలను మాయ చేయుట సాధ్యముగా కాదని యామె పలువిధముల యోచించెను. వారి నేవిధముగాఁ దప్పించుకొనుటకు నామె కుపాయము తోఁచలేదు. విషమ సందిగ్ధావస్థలో నుండఁ బడి యామె యొకసారి పూర్తిగ నిరాశయై యిట్లు చింతించెను. 'అరెరే! యీదొంగలకు స్నేహమును లేదు, జాలియు లేదు. నిర్దయులు, దుష్టులు. ఈ దొంగలచేతులలోఁ బ్రాణములు గోలుపోవుటకంటె వేఱుపాయము లేదు. అయినను నాశక్తి కొలఁది ప్రయత్నము చేయవలెను, అట్టి ప్రయత్నమునఁ బ్రాణము పోయినను మేలే.' కావున నింకొక యుపాయము లేనిమీదట నామహాదుర్వ్యవసాయకు లగు దస్కరులనుండి తప్పించుకొనుట కామె యెటువంటి యసమానసాహస కృత్యమైనఁ జేయుటకు సంసిద్ధమై యున్నది.

హఠాత్తుగ నారాజపుత్రి కుమారనామాశ్వము యొక్క పృష్ఠభాగమునఁ గొరడాతో తీవ్రముగ నొక్క దెబ్బ కొట్టెను. ఈస్వల్పకాలములో గుఱ్ఱమున్న కొంచెము శాంతిఁ బొందెను. అనికూడ గమ్మున యావనను గ్రహించెను. ఆరోహకురాలు దెబ్బకొట్టి యుత్సాహము చేసినతోడనే యశ్వ మొక్కసారిగ మెఱుపు తటిల్లతవలెఁ బర్వతమార్గమునఁ బరువెత్తెను. కళ్ళెమును బట్టుకొనిన యిద్దఱు నాహఠాత్తుగ వచ్చిన వేగమును నాఁగజాలక నేల మీఁద నడ్డముగాఁ బడి దొర్ల నారంభించిరి.

అశ్వము నధికతర ప్రోత్సాహము చేయుటకు రెండు మూఁడు సారులు చబుకుతోఁ గొట్టి 'చల్ - చల్ - కుమారా ఘాణ వేగముతో, చల్ - చల్,' అనచుండెను. విషమవిపత్తు నర్థముచేసికొనినట్లుగానే

యశ్వము శరవేగముతోఁ బరువెత్తెను. కొల్లకాలము నుండియుఁ దార గుఱ్ఱము నెక్కి సంచరించుచున్నను వేగముగాఁ బరుగెత్తింపఁ దలచు కొన్నప్పుడీ కుమారాశ్వము నీ విధముగా సద్దీపనంబు చేయుచుండెనది. ఆ చిరపరిచిత సంభాషణము నశ్వము విన్నదై గ్రహించుకొని విద్యుత్ప్రమాణంబుగాఁ బరుగెత్త నారంభించెను. చుట్టుపక్కల నున్న దొంగలందఱును స్తంభితులై నివ్వెఱపాటునఁ జూచుచుండిరి. 'చల్-చల్ కుమార్' అని తార ముహూర్తకాలములో బహుదూరము బోయెను.

రాత్రి నిశ్శబ్దమును భంగపఱచి పిస్తోళ్ళయొక్క గుండ్లు మ్రోగెను. తారయొక్క చెవుదగ్గఱనుండి రివ్వురివ్వున నవి మొగిరి పోయెను. దొంగలు వెనుక తరుముకొనివచ్చి గుఱ్ఱమునకు గురి పెట్టి కొట్టుచున్నా రని తార తలంచెను. అవి తనకుఁగూడ తగులు నను భయముచేత నామె గుఱ్ఱముమీఁద వంగి దానిమెడ గట్టిగఁ బట్టు కొని దానిని మఱింత యుత్తేజితునిఁ జేయ నారంభించెను. ఈప్రకా రముగా నింకను బది పండ్రెండు నిముసములు పరుగెత్తిన యెడలఁ దార నిర్విఘ్నముగా దొంగలగుంపునుండి తప్పించుకొని పారిపోయిన లాభము కనఁబడెనదే. కాని విధాత విరోధి యయ్యె! పరిత్రాణ మెక్కడ!

3

దస్యుహస్తములలో

పర్వతమార్గము లన్నియు మనతారాబాయికి పూర్తిగఁ దెలి యును. కాని విపత్తులలోఁబడి దిగ్జ్ఞానశూన్య యయ్యెను. సమస్తము నామెకుఁ గ్రొత్తగాఁ గనఁబడెను. అన్నియును దెలియనట్టుగా నే కన్పించెను. ఇంక నొకసమయమున నైన లాలపహాడునుండి వెడలిపోవు

మార్గమును స్పష్టముగా నామె కనుఁగొనఁగలిగి యుండెనేదే. కాని సుకుమారమనస్కయగు నామె భీషణదస్యుహస్తములనుండి తప్పించుకొనుటకుఁ బ్రాణాపాయకరంబగుచుంటేఁ బ్రయత్నమున నున్నది. గుఱ్ఱముమీఁద సవారీచేయుచున్న నామె దేహము గడగడ వడఁకి పోవుచున్నది. మనస్సుయొక్క యుద్వేగ మేమాత్రమును దగ్గలేదు. బుద్ధీంద్రియములు సరిగా నడిపించుశక్తి యింకను రాలేదు. అక్కడ నిలిచి యేమార్గము సరియైన దని విచారించుటకుఁ దగినయవకాశము లేదు. వెనుకనుండి మదోన్మత్తులగు దొంగలు తఱుముకొని వచ్చుచున్నారు. ఇట్టిసమయములో నబలయొక్క శోకముకూడ యుక్తాయుక్త విచారణ చేయుట కెక్కడ నవకాశము కలదు! ఆమెకుఁదోఁచినట్లు గుఱ్ఱము యొక్క కళ్లెము నెడమవైపునకు లాగెను. గుఱ్ఱమును బాణమువలెనే వేగముగా నెడమవైపునకుఁ దారి యాత్ర పట్టుకొని పరుగెత్తెను. త్రోవకనుగొనుటలో నామె పొరపాటు పడెను. కొంచెము దూరమిట్లు వెళ్ళఁగవిస్మయముతో నామె తప్పుత్రోవను వచ్చినట్లు తెలిసికొనెను. ఇఁక ముందు నడుచుటకు దారిలేదు. ఆదారి యక్కడ నాగిపోయెను. ఎదుట నొక్కపెద్ద యగాధమైన కందర యుండెను. గుఱ్ఱము దానిమీఁదకు దూకినదా, నాలుగైదడుగులు ముందుకు వెళ్ళినచో వేయిపురుషులలోతున గుఱ్ఱమును సవారును తలక్రిందులుగాఁ బడిపోయెదరు; నుగ్గు నుగ్గై పోయెదరు. వెనుక పదధ్వని విని మృగమును వెంబడించి పెద్దపులివచ్చునట్లు దొంగలుతఱుముకొని వచ్చుచున్నారేమోయని యామెకు సంకోచము. ముందుచూడఁబోయిన భయానకకందరము. ఆమెకు నెట్లు బోవుటకును దోఁచలేదు. ఈవిషమ సమస్యయందుఁ గర్తవ్య మేమో యామె స్థిరపఱచుకొన లేక పోయెను. కొంతసేపటికి వచ్చిన త్రోవనే వెనుకకు మరలుట యుక్తమని స్థిరపరచుకొనెను. ఘోరామావాస్యాంధకారమున నొకింత

మెఱుపుతీగవలె నామె మనోకాశమున నొక్క యాశాజ్యోతి కాన్పించెను. దొంగలు వచ్చి తనను గలిసికొనుటకుఁ బూర్వమే వెనుకకు మరలి సరియైన మార్గమును కనిపెట్టి పోఁగలనని యామె తలఁచెను. ఆనిర్భీకరసపుత్రనారీమణి యాశాన్వితచిత్తయై వెనుకకు మరలి పోవ నారంభించెను. కాని యామెయాశ యెండమావుల చంద మాయెను. పదిబారలు వచ్చునప్పటికి ఆదొంగల పిశాచావతారము లన్నియుఁ బ్రోవకడ్డము వచ్చి నిలువఁబడెను.

రఘునాథుఁ డొక్క యుఱుపఱచి “తారా! ఇఁకనైన గుట్టుమనాపెదవా!” యనెను. రఘునాథుని కంఠస్వరమును విని తెలిసికొని మంత్రముగ్ధయైన తెరంగునఁ దారతనగుట్టు వేగమును నిలుపు చేసెను. పారిపోవుటకు యామెవదాశయు నిర్మూల మయ్యెను. రఘునాథునిఁ జూచినంతనే తారగుండె జల్లుమనియెను; తటతట కొట్టుకొనెను. భయముచే సర్వాంగములను వశము దప్పిపోయెను. క్షణకాలములో నశస్త్రులై దస్యులందఱు నామెను జుట్టు ముట్టడించిరి. తాను వేటాడిన మృగ మొకసారి తప్పించుకొనిపోయి మరల దొరికినప్పుడు వేటకాడు సంతసించునట్లు కుత్సితముఖంబులతో నారం డఱు నానందింపఁ దొడంగిరి. ఒకసారి ఆడుదానిచేతిలోఁ బరాజితులై నందున నాదొంగలీసారి మొదటినుండియు జాగ్రత్తగా నుండిరి. తారను జడిపించుటకుఁ గాను వారలు తమ పిస్తోళ్ళనామె వక్షస్థలమునకు బారుపెట్టి పట్టుకొని యుండిరి. అసహాయబాలిక యీప్రకారము భయ పెట్టుచు మీఁదకు వచ్చుచున్న దుర్మార్గులను జూచి భయభీతాన్విత యాయెనా? లేదు.

రఘునాథుఁడు పిశాచపునవ్వు నవ్వి కర్కశకంఠముతో “నటే నామైనాగోరింక! బాగుఁబాఱిపోయినదే? యీమాటు పాఱిపోకుండఁగాఁ బట్టుకొనియెదలే? తారాసుందరీ! ఇఁక నొక్కసారి దయ

యుంచి గుఱ్ఱము డిగి మమ్మును జూడుము!" మనెను. రఘునాథుని యాపికట హాస్యమును నాదృథసంభాషణమును విన్నంత దార యడలి పోయెను. అంతట దొంగలనాయకుని యాజ్ఞప్రకార మిద్దఱు దొంగలు విశేష వాదానువాదములు చేయుచు గుఱ్ఱము యొక్క ముఖముమీఁద జాలును పట్టుకొనిరి. పాపము దిక్కులేని యాతార యిఁక గుఱ్ఱమును పగెత్తించు నాశవట్టిదే యని నిర్ధారణ చేసికొనెను. దస్యు లనిమిషనేత్రములతో నామె యంగసంచాలనమును జూచుచుండిరి. ఆమెయొక్క జీవనము యీనరహంతకులగు మహాపాపుల యధీనమైనది. కాని యామె ప్రాణము పోవునని భయపడలేదు. ఆమె కొక్కటియే చింత. రఘునాథుడు ఈయువసరమునఁ తన పాపప్రవృత్తియందు చరితార్థుఁడు కావలెనని ప్రయత్నము చేయునేమో, ఆమెచే నెంతో ప్రయత్నముమీఁద రక్షింపఁబడిన కౌమార్యరత్న మీపాపాచారుఁడైన దురాత్మునిచే జిక్కి కళంకితమగు నేమో యను భీతి యామెమనస్సునఁ దోఁచినతోడనే యామె చేయి పిస్తోలుమీఁద కరిగెను. 'తత్క్షణము రఘునాథుఁజంపివేసెదను. దొంగలు నేత్రవిహీనులయ్యెదరు. అంత వారెంత నిర్దయులైనను నన్ను బట్టలేరు. మఱియే యత్యాచారము చేయుటకును సాహసింపలేరు.' అని యామె తలపోసెను.

తారాబాయి వీరరసపుత్రసంజాతమే గాని యామె హృదయము కోమలపదార్థరచితమై యున్నది. అందుచేత నామె హృదయమున నరహత్యవలని పాపభయము తబ్బిబ్బులాడెను. రక్తపాతమను మాటయేమివినుకొని యొడలి సులికించెను. ఏమీ! యామె నరఘాతిని యగుటయా? శృంగార కుసుమమునందుఁ జీడపురుగు ప్రవేశించుటయా? సూర్యునియందుఁ గళంకముచేరుటయా? యిట్టిపాపకార్యమున కామె యొడి గట్టఁగలదా? ఈవిధముగా నామె

విశ్వసించెను. ఆ రమణీమణి యొక్క కోమల హృదయము మఱింత కోమల మయ్యెను. తన యెదుటనున్నవాఁడు పిశాచము వంటివాఁడు. వాఁడున్మత్తుఁడై నృత్యము చేయుచున్నాఁడు. వాని మనస్సునందిం కొకరిని హానిచేయుట యనఁగా నేమాత్రమును చింతలేదు. అట్టి వానిని నరకజ్వాలల నొక్కమాఱుగాఁ ద్రోయుటెట్లు? వాఁడే పాపము నకును దొరకొనకమునుపే పాపపుణ్యములకు ప్రతిఫలం బొసంగు యమహాపురుడగు విధాత దర్శనం బొసఁగి రక్షించునట్లు చేయు టెట్లు? అదియాలోచన యామె కోమల హృదయమున నుదయించ లేదు. రఘునాథుఁడు తనను సర్వనాశము చేయుట కొక వళినుత్పుఁ డైనను రఘునాథునియొక్క పాపజీవనమును పరిసమాప్తి నొందించు శక్తి యామెచేతిలం దున్నను, అప్పటికైనను రాజపుత్రికవారి సరిఘాతిని యగుటకు సాహసింపలేదు. 'నాయక దేవుఁడే శిక్షించును గాక! జీవహత్య స్త్రీయొక్క కార్యము కాదని' యోచించి యేకర్తవ్యము నెఱుఁగక కట్టబొమ్మవలె గుఱ్ఱముపై నామె కూర్చుండియుండెను.

రఘునాథుఁడు "రా తారా! నేను నిన్నుఁ జేయి పట్టుకొని గుఱ్ఱముమీఁదనుండి దింపనా" అని తారయొక్క చేయి పట్టుకొనుటకుఁ దన చేయి చాచెను.

కొంచె మదరిపడి తార మరల ధైర్యము తెచ్చుకొని యిట్లు జవాబు చెప్పెను. 'రఘునా! నీవు నాపై నింత యత్యాచార మిందుకు చేసెదవు? చిన్నతనమునాటి కథ జ్ఞాపకము చేసికొని నాపై దయ యుంచుము. నేఁడు నన్ను వదలిపెట్టుము. నేను చాల యాపదలో నున్నాను. ఒకచోటకు వెళ్ళవలసి యున్నాను."

రఘు:—తారా ఏమి! తెలివితక్కువదానివలె మాటలాడు చున్నావు? నేను నీమాట మరువలేదు. ఇప్పుడు చెప్పుచున్నాను విను. బుద్ధిమంతురాలవలెఁ జెప్పినపని చేయుము. నా మాట

వినిన నీకే యనిష్టమును సంభవించదు. ఎవ్వరును నీ సిగపువ్వైన ముట్టరు.

తార కే యుపాయమును తోఁచలేదు. "రఘునాథా! నీవు నన్నీ స్త్రీవస్త్రములతో నేలఁ దొంగగ పెట్టితివి! నీకు నాగుట్టు కావలసి యున్న నాతోడ రమ్ము. నా తండ్రి చావునకు సిద్ధముగా నున్నాఁడు. ఆలస్యమైన నీ నాయనను బ్రతికియుండగాఁ జూడలేను." అని యామె పలికెను.

ఈ మాట విని రఘునాథుడు మిక్కిలి సంతోషించెను. అతఁడు స్వచ్ఛందముగా "నేఁడు! దేవుని! మీ నాయన చచ్చిపోవుచున్నాఁడా! చచ్చి......"

మాటకడ్డమువచ్చి తార. 'కాదు, ఆయన చావునకు సిద్ధముగా నున్నాఁడు చావునకు. దుర్మార్గులైన నీ మొగము జూడగోరుచున్నాఁడు. అందుచేత నీ నాగునను మెల్లగా విచ్చుటకై దొంగగ తొందరగా వెళ్ళుచున్నాను. మధ్యాహ్నమునకు నీవును నభటులును నన్నడ్డగించు చున్నారు నా గుట్టును నీకిచ్చుటయే మా యభిప్రాయమైన మొదల గుట్టమును దీసికొని నన్ను వదలిపెట్టుము. నా తండ్రికి యంత్యకాలములో నన్నుఁ జూడనిండు' అనెను.

రఘు——తారా, నీ కీత తెలియదేమి! కేవలము నీ గుట్టముతో నాకు సంతుష్టి యగునా! నీ గుట్టుమాత్రమునా నాకుఁ గావలసినది! నీవుకూడ గావలెను.

తార——మంచిది. అట్లైతే నేఁటికి నన్ను వదలిపెట్టుఁడు. రేపు మీ యిష్టమేదో యా ప్రకారము చేయుఁడు.

రఘునాథుఁడు పకపక నవ్వి, 'ఈ రోజు నిన్ను వదలి పెట్టిన నీవు మగల నాకు దొరకుదువా! ఇఁక డంబంపుమాటలు వదలిపెట్టి గుట్టమువిూఁదనుండి పెద్దమనిషిలాగున క్రిందకు దిగుము. నిన్నింకను

నమ్ముదునా నేను!'

తారయొక్క మాట మొగలంటఁ దెగిపోయెను. రఘునాథుఁడు మాటలతోఁ బడువాఁడుగాఁడు. భయపెట్టి వానిని వశపఱచుకొనుట కవలే వీలు లేదు. వాఁడు పరువు మర్యాదలు విచారించువాఁడు గాఁడు. శిష్టాచారమును గౌరవించువాఁడు గాఁడు. రాజనియమములకు లోఁబడువాఁడును గాఁడు. ఆరావలి పర్వతములమీఁద వాని రాజధాని. అచ్చటవాఁడు రాజు. అక్కడ పోలీసువారి యధికారము సాగుటలేదు. అనేక దినములనుండి కంపెనీవారి దొంగల నందఱినిఁ బట్టుకొని శిక్షింపవలెనని ప్రయత్నము చేయుచున్నారు. గాని సాధ్యము కాలేదు. వార లెక్కడుండెదరో, ఏమి చేయుదురో, ఎట్లు జీవనము చేయుదురో, ఎవ్వరికినిఁ దెలియదు. కాని వీర లందఱు కొండలమీఁద నివాస ముండువారనియు భయంకరమైన పనులు చేయుదు రనియు లోకు లనుకొనుచు చెప్పుకొందురు. అందుచేత సాధ్యమైనంతవఱకు నా మార్గమున నెవ్వరును బోరు. పర్వతమునకు రెండువైపులను పెద్దపెద్ద గ్రామము లున్నవి. వ్యవసాయ వాణిజ్యములకొఱకు ననేకులు పెద్ద గుంపులుగాఁ గూడి యీ పర్వతమార్గమున వచ్చెదరు. ఇంకొక మార్గమున వెడలినవారికిఁ జాల వ్యయమగును. లాభ ముండదు. ఎవ్వరైన వర్తకులు రావలసివచ్చిన నిరువదిమందివఱకు సంగరక్షకులను గాని పోలీసుభటులనుగాని తీసికొని తగిన రక్షణసాధన సామగ్రులతో వచ్చెదరు. అప్పుడుగూడ సాధ్యమైనంతవఱకుఁ బగలే ప్రయాణము చేయుదురు. ఇట్టివారినిఁగూడ నీదానవ సమానులగు దొంగలు చావఁగొట్టి పర్వతకందరములలోఁ బారవేసినట్లుగాఁ బ్రజలు చెప్పుకొందురు. కాని యీ హత్యల నెవ్వరు చేసిరో చేసినవా రెచ్చట నుండురో యెక్కడినుండి వచ్చి ముట్టడింతురో యెన్ని విధములఁ

ప్రయత్నము చేసిన నెవ్వరును దెలిసికొనలేక పోయిరి. వారి నోడింపలేకపోయిరి. ఈ దొంగలను బట్టుకొనుటకు నిపుణులగు పోలీసు ఉద్యోగస్థు లెన్నిసారులో బయలుదేరిరి. అందఱును గార్యవిఫలత నొందిరి. కొంతమంది ప్రాణములే గోలుపోయిరి. తిరిగి రాలేదు.

రఘునాథుఁడు గుఱ్ఱముమీఁదనుండి తాను దిగుటకుఁ జేయి చాచెను. గుఱ్ఱము బెదిరి గంతులు వేయ నారంభించెను. అంతట నల్లురైదుగురు కలసి గుఱ్ఱము కదలకుండ నుండుటకుఁ గళ్ళెమును లగాములను బట్టుకొనిరి. రఘునాథుఁడు తారను గుఱ్ఱముమీఁదనుండి దింపెను. దొంగలు గుఱ్ఱమును బట్టుకొని నడిపించుకొనుచు వెడలి పోయిరి. గుఱ్ఱమును శాంతిపఱచుటకు నియుక్తులైన నల్లురైదుగురు దొంగలలో నొకఁడు తార గుఱ్ఱమునుండి దిగక పూర్వమే యామె దగ్గఱ కెందుకో వచ్చినట్లు వచ్చి యామెకు నెమ్మఁదిగా, 'నీ కేమియు భయములేదు. నేను నిన్ను రక్షించెదను. నీవు నిర్భయముగా నుండుము'ని యితరులకు వినబడకుండఁ జెప్పెను.

ఒక్క క్షణములో నీ మాటచెప్పి వాఁడు కొంచెము తొలఁగి దూరముగా నిలిచియుండెను. ఈ మాట లామెకు విశ్వసింపఁ దగిన మాటలుగా లేవు. కాని యీ మాటలు వినగా నామె మనస్సులో నొక్క యపూర్వమగు నాశ యుదయించెను. దొంగలలో నొక్కఁడు 'భయములేదు—నేను రక్షణ చేసెదను, నీవు నిర్భయముగా నుండుము'ని పల్కినే, యట్టివాఁడు సామాన్యుఁడుగా నుండనోపఁ డని తార మనస్సున దృఢముగా నమ్మెను. వాని వేషభాషలు చూచినఁ దక్కిన దొంగలవలెనే యుండెను కాని చెవి దగ్గఱకు వచ్చి చెప్పిన మాటలు మాత్రము దొంగల మాటలవలె లేవు. ఆ కంఠస్వరము చాల మాధుర్యముతో నిండి యుండెను. అందుచేత వాఁ డెవ్వఁడో పరోపకార ప్రకృతిగలవాఁడని యామె తలంచెను. అందుచేతనే యామె

హృదయములో నాకు తిరిగి సంచారము చేయ ప్రారంభించెను. ఈ మహానసి యెవ్వరో దొంగలలోని వాఁడు గాఁడు. మాఱువేసమున నెవ్వఁడో మహాపురుషుఁడు స్వకార్యనిర్వహణార్థము దొంగలలోఁ గలిసి యున్నాఁడని యామె గ్రహించెను. తన నాశ్వాసించుట కా దొంగ యుపయోగించిన స్వర మా మానిసియొక్క సహజస్వర మనియు దొంగలలోఁ గలిసి పనిచేయునప్పు డుపయోగించిన స్వరము వారి సందేహము బాపఁ దోలుట కుపయోగించిన మాఱుస్వర మనియు నామె భావించెను. అప్పుడు తార తనను రక్షించుట కెవ్వరో యొకరు దొంగలలోనే యున్నాఁడనియు సమయము వచ్చినప్పుడు తనను రక్షింపఁగల డనియు నామె మనస్సులో స్థిరము చేసికొనెను.

౪

ఇతఁ డెవరు? అతఁ డేమో!

ఇచ్చట తారయొక్క జాలికరమగు మాటలు విని రఘునాథుఁడు కొంచెము మనస్సుమెత్తఁబడి 'మీ నాయన చావునకు సిద్ధముగా నున్న నీవు పోయి యచ్చటేమి చేయఁగలవు?' అని పలికెను.

తార మనస్సున నెంతయో వ్యథ నొంది 'ఓ—రఘునాథా! నీ హృదయమెంతకఠినము. నీవు మానిసివా పిశాచమవా! నన్నిఁగోజుకు వదలిపెట్టుమని నిన్ను దీనముగా వేఁడుకొనుచున్నాను. నీకు నమ్మకము లేకమొదల నాతో రమ్ము. మా నాయన చనిపోవు నంతవఱకు నన్ను నిర్బంధింపకుండ నుంచువేని నీవేమిచెప్పిన నది చేయుటకు నేను ప్రతిజ్ఞ పట్టుచున్నాను.'

రఘు—తారా! నేను నిన్ను నమ్మఁజాలను. నిన్నుఁ జిన్ననాటి నుండియుఁ జూచుచున్నాను. నిన్ను నే నెఱుఁగనా? మీ నాయన నిన్ను

నాకిచ్చి పెండ్లి చేసినయెడల నేను దొంగలగుంపులోఁ జేరుదునా ? మన మిద్దఱమును సుఖముగా స్వచ్ఛందముగా గృహస్థులమై యుండెడి వారము గామా ? నీవు నన్నుఁ జేపట్టక పోవుటచేతనే నాకీ దుర్దశ. నీవు నాకు పత్నివైయుండినయెడల నేనీ పాపప్రవృత్తియందుఁ బ్రవేశింతునా ? నీ మూలముననే నాకీ సర్వనాశము సంభవించినది. అది నీ కెందుకుఁ దెలియదు. తారా ? పూర్వము నే నేపాపమెఱుఁగనప్పుడే నీవు నన్నుఁ దిరస్కరించినావు. ఈ పాపావస్థలో నన్ను నీవు పూజించి వరింతువా? నాకు నమ్మకము లేదు.

జాలికరమైనయవస్థలో నున్నతార కరుణామయ మగుకంఠముతో నిట్లు లనియె. 'ఈరోజున నన్నట్లులైన నమ్మి విడిచిపెట్టుము.'

పైమాట లింకను జెప్పుచుండఁగనే యడ్డమువచ్చి రఘునాథుఁడు విరక్తభావముతో 'నీ వాదుదానవు! ఆడుదానిమాట లెవరు నమ్మగలరు!' అని ప్రత్యుత్తర మిచ్చెను.

తార కప్పుడు తన భయానకావస్థ యేమో యనుభవములోనికి వచ్చెను. ఆమె ధైర్య మంతర్హిత మయ్యెను; సాహసము పలాయన మయ్యెను. అనేకవిధముల నామె బ్రతిమాలుకొనెను, విన్నవించుకొనెను. వాని పాషాణహృదయము కరుఁగలేదు. రఘునాథుఁడు చివర కిట్లు చెప్పెను. 'తారా! నిన్ను విడిచి పెట్టుట యసంభవము. ఎంత మాత్రమును వీలులేదు. నా కింక ననేకకార్యము లున్నవి. నీతో నేను విశేషముగా మాటలాడుట కిప్పుడు కాలము చాలదు. నే నిప్పు డేమి చెప్పిన నద్దాని వినుము. పిమ్మట నీవిషయమై యేమి చేసిన మంచిదో యది చేయఁగలను.'

వే ఉపాయము లేక తార రఘునాథుని వెంటనరిగెను. కొంత దూర మరుగు నప్పటికి నక్కడ కొంతమంది దొంగలొకమంట వేసికొని చుట్టును గూర్చుండి నవ్వులు కేరింతలు కొట్టుకొను చుండిరి. అప్పటికి

రఘునాథుఁడు తారను దీసికొని వెళ్ళెను. తారతో 'భయములేదు. నేను రక్షించెద' నని చెప్పిన మనుష్యుని నామె కనిపెట్టిచూచు చుండెను. వాఁ డెవరో బాగుగా గ్రహించుటకుఁ దారకుఁ దగినంత సావకాశము లేకపోయెను. కాని వాడు తలకు నెఱ్ఱని పాగా జుట్టుకొని యున్నాఁడు. తక్కినదొంగలలో నెవ్వరును నట్టిపాగాను చుట్టుకొని యుండలేదు. ఇతనికినిఁ దక్కినదొంగ లందఱివలెనే బుగ్గమీసములును భయంకరమైనయాకార ముండెను. కన్నులయం దపూర్వమైన ప్రకాశ ముండెను. ఈప్రకాశ మాతని సాహసమును విచక్షణ శక్తినిఁ దెలియఁ జేయు చుండెను. తార యాతనిఁ జూచి 'ఇతఁడు నిశ్చయముగా మాఱువేసముతో నున్నాఁడు. నా యనుమానము నిజము కావచ్చు'నని భావించెను.

సరిగా నదేసమయమున దూరమున నెవ్వరో గట్టిగా నీలఁ గొట్టిరి. రఘునాథుఁ డులికిపడి యాదిక్కు జూచి 'అక్క డెవ్వర' ని కేక వేసెను.

దొంగ లందఱు నాదిక్కుకై చూచిరి. ఒకఁడు 'ఈరాత్రి యెవరును వచ్చెద రని మన మనుకొనలేదే' అనెను.

రఘు—: ఎవ్వరైనా దాగుకొని యున్నారేమో యొకరు వెళ్ళి చూడుడు. సంగతి సందర్భము బాగుగ నున్నట్లు తోఁచదు.

తక్షణమే యొకఁడు చీఁకటిలో బారు పెట్టి యొకగుఁడు వదలి యాధ్వని వైన దిక్కు బయలు దేరి వెళ్ళెను. దొంగ లందఱును బిస్తోళ్ళా వైపు బారుపెట్టియుండిరి. చూచుటకు వెడలిన మానిసి కొంచెము సేపటికి మఱియొక మనుష్యుని వెంటఁ బెట్టుకొని తిరిగి వచ్చెను. దొంగ లందఱును వారినిఁ జూచి పిస్తోళ్ళను దింపివేసిరి.

రఘు;— అరే ఎవరు? నీవేనా? ఎక్కడకు వెళ్ళివచ్చితివి?

ఆగంతుకుఁడు— (మంటదగ్గఱకు వచ్చి కూర్చుండి) యామాట తరు

వార్త చెప్పెదను. ముందొక గొప్పవార్త యున్నది వింటిరా!

రఘు:—ఏమిటీ? త్రోవలో నెవరినైనాఁ జూచితివా? నీవు చీకటిలో నాకుకనబడితే ఘాబరా పడుదువు. చెప్పు, చెప్పు. ఇక్కడెవరైన వచ్చుచుంటే చూచా ననుకొంటాను.

ఆగం:—లేదు. మీరెవరినైన జూచిరా?

రఘు:—లేదు.

ఆగం:—ఈరోజు చాల గొప్పవార్తఁ దీసికొని వచ్చినాను. చాలఁ గష్టముమీఁద గనుగొన్నాను.

రఘు:—బూందీగ్రామవాసులు నన్నుఁ బట్టుకొని యిచ్చుటకుఁ జాలఁ గష్టపడు చున్నారు. ఇదేనా మాట?

ఆగం:—కాదు కాదు. అంతకంటె గొప్ప వృత్తాంతము.

రఘు:—మంచిదా వార్త చెడ్డదా?

ఆగం:—మంచిదీ కావచ్చును—చెడ్డదీ కావచ్చును. కాని స్థితిగతులు బాగుగ నుండలేదు.

రఘు:—ఏమిటో చెప్పరాదా. ఇంత యుపోద్ఘాత మెందుకు?

ఆగం:—ఈసారి గోవిందరాయమల్లుఁడు మనవెంట నంటి వచ్చుచున్నాఁడు. సర్కారువారు మనలను బట్టుకొనుటకు నియోగించి చివరప్రయత్నము చేయుచున్నారు. వాఁడు మనుజుల టక్కరిముండాకొడుకని యంటారు.

ఆగంతకుని మాట వినుటకు దొంగలందఱును దగ్గఱ దగ్గఱగాఁ జేరుకొనిరి. వాఁడెంత సేపటికిని సంగతి బయటఁబెట్టక యాలస్యము చేసినందున నోపిక పట్టలేక వారలాగ్రహమును జూపించుచుండిరి. కాని ప్రసిద్ధి వహించిన గోవిందరాయమల్లుని పేరు వినఁగానే వారి ముఖములు వెలవెలఁ బోయెను. భయముచేత వారి ప్రాణములు చెదరి పోయెను. అందఱిగుండెలును దటతటఁ గొట్టుకొన సాగెను.

ఈ సమయమునఁ దన నాశ్వాసించిన యెఱ్ఱతలపాగా మనుష్యునిఁ దారాబాయి పరీక్షగాఁ జూచెను. ఆతని ముఖమునందలి భావము హఠాత్తుగా మారిపోయెను. అంతలు నీ విధముగా భయము నొందుటఁజూచి రఘునాథుఁడు తన కటిప్రదేశమునుండి బాకు నొక్క దానిని దీసి గట్టిగ భూమిలోని కొక్కపోటు పొడిచెను.

పిమ్మట మహాదంభముతో వాఁడు భుజాస్ఫాలనముచేసి యిట్లు కేకలు వేసెను. 'ఒరే చూడఁడిరా! రాయమల్ల సాహేబే నన్ను బట్ట వచ్చినట్లయితే వానిగుండెలో నీ విధముగా బొడిచెదను. నలుగురు పోలీసువాండ్ర నొక్కదెబ్బలోఁగొట్టి కొండక్రింద గోతులలోనికిఁ బాఱవేసితిని. ఏమి! గోవిందరాయమల్లునకి నన్నుఁ బట్టడము తేలి కనుకున్నాఁడా యేమి! రాయమల్లునికిఁ జావుదగ్గఱకు వచ్చుచున్న దేమో నన్నుఁ బట్టడమునకు వచ్చుచున్నాఁడు.' తార స్వాఁతను దన దృష్టిని యెఱ్ఱతలపాగావానిపైననే స్థిరముగా నుంచెను. ఈమాటలు రఘునాథుఁడు పల్కుచున్నపుడు వానికండ్ల యందొక్క యపూర్వ జ్యోతి ప్రకాశించుచుండెను. ముఖమునందును నొక్క యపూర్వ భావము సమావేశ మయ్యెను.

తారయొక్క మనస్సున నప్పు డొకనూతన యాలోచన యుదయించెను. 'ఈతఁ డెవరు! అసుప్రసిద్ధరాయమల్లుఁ డీతఁడు కాదు గదా! రఘునాథుఁడు చంపి పాఱవేసెదనని ప్రగల్భములు గొట్టుచున్న నితఁ డెవరు! ఆతఁ డేమో!'

౫

ఇదేమి ? యాకాశవాణియా ?

తారకుఁ గొంచెము మనస్సు స్వస్థపడెను. ఆమెతో 'నీకేమియు భయము లేదు. నేను నిన్ను రక్షించెద' నని చెప్పిన మాట లామె

హృదయయంత్రమునఁ బ్రతిలీనమందును మారుమ్రోగుచుండెను. సమయము వచ్చినప్పుడు రాయమల్లునిచే తనను విడిపింపఁ గలఁ డని యామె యనుకొనెను. తనను విడిపించుటలోఁ బాటు దొంగలగుంపు నంతను నాతఁడు నిర్మూలము చేయఁగలఁడు. ఈమూఁచిన సంగతులకు నన్నిఁటికి నామె కాశ్చర్యము కలుగుచుండెను. చావునకు సిద్ధముగా నున్నతండ్రిని వదలిపెట్టి పితృపితజ్ఞానశూన్యులై కొండలమీఁద నెవ్వరి కొఱకు వెదకుచుఁ బోవుచున్నదో యతఁ డీవేషములో దొంగల గుంపు మధ్యఁ గనఁబడి యున్నాఁడే! యిట్టిది జరుగు నని యామె కల నైనఁ జింతింపలేదు. ఏదో ఘటనాచక్రము దిరుగుటవలన రఘునాథుని చేతిలో నీమె పడక పోయినయెడల రాయమల్లసాహేబు నీమె నెంత వెదకినను గనఁబడక పోయెడి వాఁడే. ఎంతవిచిత్రము! దుర దృష్ట మనుకొనుచుండఁగా నందులోనుండి యదృష్ట ముద్భవించినది. ఈవిధముగాఁ దార మనస్సులో నెప్పుడు నాశపెట్టుకొనలేదు. భగ వంతునిచేతి కాలచక్రంబులో నీ యభాగ్యురాలి యదృష్ట మిట్లుతిరిగి వచ్చునని యామె యెన్నఁడును దలంచలేదు.

తార యిట్లాత్మచింతయందు వ్యాకులలై యుండఁగా దొంగలు తమకుఁ దటస్థించిన విపత్తునందు మనస్సు స్థిమితము తప్పి కొట్టుకొను చుండిరి. ఎవ్వనిపేరు విన్నంతమాత్రమున దురాత్ములందఱు నాపాద మస్తకమును భయకంపితులగు చుందురో, ఎవ్వాని భయముచేత రాజపుత్రస్థానములోని దొంగలలోఁ జాలమంది దేశము విడిచి పాఱి పోయిరో యట్టివాని పేరు విన్నంత రఘునాథుని దొంగలు మాత్ర మెందుకు భయపడరు? యిం దసంభవ మే మున్నది? యీ దొంగలు వారిలో వారిమాటలు జాగ్రత్తగ వినవలె నని తార మనస్సు స్థిరము చేసికొనెను.

అగం—రఘునాథసింహా! నీ వింత యాస్ఫాలనము చేసి యున్నావు.

వానిని [illegible] రాయమల్లసాహేబు [illegible] మొదల [illegible] చెట్టు [illegible] నాకు [illegible]

రఘు:—[illegible] పోయి యున్నాను. [illegible] చోరుని [illegible] యాలోచన [illegible] యున్నాను, రాయమల్లసాహేబు [illegible] చేయవలెను."

గుంపులో [illegible] నొకడు [illegible] "ఏమయినా చెప్పుటకు వీలు లేదు. వాని తెలివితేటలు చెప్పుటకు వీలులేదు. దయ్యమువలె నీచుట్టుప్రక్కలనే యెక్కడో యుండును. ఎవ్వరికిని గనబడడు. కాని యన్నియు వినుచు నుండును. వానిపేరు తల్చితే నాగుండె గుభుక్కు మనియంటుంది."

రఘు:—ఎందుకురా? నిన్నొకసారి జయిలుకుం బంపించినాడనిన్నూ నాకుం దెలియును. వానిమాట తలంచుకుంటే నీగుండె యదురుతుంది. నీవంటి పిరికిపంద లెంకరల్లురు నాదళము నందుండిన నీ యరావలీపర్వతము వదలి యడవులకుం బారి పోవలసినదే.

ఆగం:— సర్దార్—అయితే మీవంటివా రటువంటిమాట యన వలసినది కాదు. మీరు చెట్టుమీదకు గుండు వసలుతారు, భూమిమీద కత్తి పుచ్చుకొని పోరాడెదరు గాలిలో [illegible] తారు. మీగుప్పులో గూర్చుని అనేకమందిని చరిచెదరు. కాని రాయమల్లసాహేబు మీవంటివారికి యముడు. ఆకథ మీకు జ్ఞప్తి యున్నదో లేదో. ఒకసారి వానిచేతిలోం బడి చావు తప్పి కన్నులొట్టవోయి బయటబడితిరి. జ్ఞాపకము వచ్చినదా?

రఘు:—[illegible] జేసినాను. ఆశేక నాశర్మనకు నా[illegible] తీ గితీ [illegible] అందుచేత నేను [illegible] చేసి [illegible] ఇప్పుడు నాగర్గము నెల్ల [illegible] త్రి [illegible] నిస్తున్నాను. [illegible] లోకనాధ నా మొనటం [illegible] గో. [illegible]—

[illegible] "రఘుపతీ మీ యొనటం [illegible] సిద్ధము [illegible]" [illegible] విన్నవించెను.

రఘునాథుడు [illegible] లేచి 'ఎవరురా యామాటన్న వాడు! ఎవరురా మాటన్నవాడు!' అనెను.

ఎవ్వరును [illegible] చెప్పలేదు. మాట చాలకుండక జల్లారి పోయినది. అందుచేత [illegible] స్పష్టముగాఁ గనబడుటలేదు. రఘునాథుడు [illegible] నాలుగు దిక్కులు చూచెను. ఎవ్వరును బదులు మాట చెప్పలేదు.

[illegible] రఘునాథుడు "అటులైన నాపక్షమున నెవ్వడో [illegible] లేక పోతే రామమల్లుని పక్షపాతి [illegible] డో [illegible] మన్నాడు"

ఆగ:—చాల తెలివి [illegible] పెట్టితివి. [illegible] నీతో [illegible] నీకుఁ [illegible] తెప్పించుట [illegible] నెప్పు [illegible] నొప్పి [illegible] మేము! ఊరకే [illegible] తెప్పు [illegible] లాభ మేమున్నది? నిదానముగా విచారించి పని చేసుకొనుట మంచిది కాదా? రామమల్లసాహేబును గూర్చి చేసే లంకితముకు మనకు సూత్రం లేదు.

తార [illegible] పరీక్ష [illegible] చున్నదో [illegible] యితరుల నెవ్వరిని విశేషకాలము చూచుటలేదు. ఆమె మనస్సులో

నాష్యక్రియే రాయమల్లసాహే [illegible] గ్రథనము చేసినాను. 'శీఘ్రమే తెమ్మంటూ [illegible] [illegible] సాహేబు [illegible] [illegible] నటే [illegible]లో [illegible] తార్కా[illegible]కునును. [illegible]దుపట నామె స్పష్టముగాఁ జూడలేక కాని యీమాట యొక నెపము [illegible]నలేదని యీమెకు స్పష్టమైన విశ్వాసము.

ఈ రాయమల్ల సాహేబు[illegible] ద[illegible] [illegible] వచ్చి[illegible]చున్నాఁ డనియు [illegible] [illegible] వచ్చి [illegible]సారి ద[illegible] మిం[illegible] [illegible] నాయకుఁ డెప్పటి [illegible] తా[illegible]చుకుండెను. [illegible] యీమెకు [illegible] సాహే[illegible]ను [illegible] జూ[illegible] చెప్పి నా య[illegible] యీమె [illegible]లో [illegible] నుండెను దీ[illegible] యము [illegible] పెట్టెలో నా[illegible]కు [illegible] మన్నా[illegible] [illegible] నామె నవ్వారి "రఘునాథు? [illegible] [illegible] "రఘునాథా! [illegible] [illegible] చున్నావు ?"

రఘునాథుఁడు [illegible] [illegible] [illegible]కుఁ [illegible] ప్రశ్న చేసెను. "కాను, నీవు [illegible] నేమి [illegible]గుచున్నావు ?"

[illegible]:—నేను [illegible]ను వెదకుకొనుచు బోవు[illegible]. నీవు త్రోవలో [illegible] గొట్టితివి.

తార [illegible]టలు [illegible] నా[illegible] ముఖ [illegible] [illegible]చే [illegible]. [illegible]గా రాయమల్లు డగునో కాడో యీసారి తెలిసికొనఁగల [illegible]

నిరీక్షించుచుండెను. తార రామమల్లు నాయొచ్చా[illegible] చేసినంత సు[illegible]త నా[illegible] [illegible]తుండై తారయొక్క ముఖము వైపు పరీక్షగాఁ జూచుచుండెను. ఆ నక్షత్రసుందరి యొక్క యపూర్వ దీప్తి ప్రకాశించుచుండెను.

తార పొరపాటు పడలేదు. ఆమనుజుఁడు గోలకొండసర్దార్ రాము మల్లసాహేబు. భక్తవేషమున నున్నాఁడు.

దొంగలలో భోజసింహుఁడు తారయొక్క [illegible] "నీవు రాము మల్లసాహేబు యొద్దకు వెళ్ళుచున్నావా?"

తార:—ఔను

దొంగల [illegible] తారయొక్క ముఖము వైపు చూచుచుండెను.

నారాయణరావు తనముఖము తారవైపు ముఖము త్రిప్పి 'వ్యవహారము తెలిసినదా? [illegible] మనలను బట్టుకొని పోలీసువారికి ఒప్పగించుటకు రామమల్లసాహేబుగారు ప్రయత్నించు చున్నారు. ఈ బాలికతో నేమో రాయబారము నంపుచున్నారు' అనెను.

రఘు:—ఇదేమిటి? తారా! నీవు రామమల్లసాహేబుయొద్ద కేలకు వెళ్ళుచున్నావు?

సమయోచితాలోచన గలతార తత్క్షణము 'నేను రామమల్లసాహేబు కొఱకు వార్తఁ దీసుకొని వెళ్ళుచున్నా' ననెను.

భోజసింహుఁడొక్క మునుకు ముందుకి లేచి యొక్కసారిగా బాలిక సమ్ముఖమునకు వచ్చి, 'ఏమిటీ? నీవు వార్తఁ దీసుకొని వెళ్ళు చున్నావా? ఆ వృత్తాంత మేమిటో చెప్పుము. లేకపోతే నీ నోరు చీరి యా సంగతేమిటో బయటకుఁ దీసెదను.'

భోజసింహుఁడు భీషణాకృతిని దాల్చి బాలిక యొద్ద కెప్పుడు[illegible]

వచ్చునో యప్పుడే రాయమల్లసాహేబు [illegible] మొల్ల [illegible] నెలుగొట్లు వచ్చి వాని గనుక కలుగ [illegible] భోజ [illegible] నేమి దౌర్జన్యము చేయునో యని [illegible] వెనుక వచ్చి నిలచి [illegible] యుండెను. యోగా భావించెను.

తార ధైర్య [illegible] బోధించి [illegible] యుగా [illegible] యట్లు జవాబు చెప్పెను. '[illegible] భయపడ్డావే! నా [illegible] నేనే స [illegible] చెప్పెదను [illegible] ముందు [illegible] రాయమల్లసాహేబు [illegible] స్నేహము. ఒక [illegible] చేయుచున్నాము. [illegible] రాయమల్లసాహేబు [illegible] నాయ [illegible] లకు ఉపకారము చేయగల [illegible] నాయన [illegible] సమ్మతము'.

భోజ:—ఉపకారము చేయునో [illegible] మాణిక్యాల [illegible] దేమ [illegible] చెప్పుము.

తార యొక్క [illegible] భయపడి, '[illegible] బ్రాహ్మణుల [illegible] నున్నాడు. [illegible] రాయమల్లసాహేబు [illegible] నేమియో రహస్య వృత్తాంతము చెప్పదలచు కొన్నాడట. రాయమల్లసాహేబిప్పుడు లాలాపేటకు యొద్దకు వచ్చి యున్నాడట. అందుచేత నన్నీ సంగతి యాయనకుఁ జెప్పవలసినదని పంపించినాడు "ఒక్కసారి బాందిగ్రామము వచ్చి చూచి పోవలసినది. చాలపనియున్నది.' యని నన్నుఁ జెప్పుమని పంపించినాడు. నే నందుకే వెళ్ళుచున్నాను.'

మంచి తీక్ష్ణబుద్ధిగల తార యీ విధముగా బహుకౌశలముగా దన వ్యవహారమంతయు రాయమల్ల సాహేబునకు సంక్షేపముగ విన్నవించి నిశ్చింతతో నుండెను. తార చేసిన యాలోచన దొంగలెవ్వరికిని దెలియలేదు. బహుసమాజముగా [illegible] కార్యసిద్ధియైనది

భోజ:—ఆహా! యెంత చమత్కారమైన కథ చెప్పినది. దీనితో మన
కేమి లాభమున్నది?

రఘు:—చమత్కారము! నా కేమి తోచుచున్నదనఁగాఁ దానను
వదలి పెట్టి రాయమల్లుఁ జూడసత్తమా?

యింకొక దొంగ 'దానివల్ల మాకేమి లాభమున్నది?' అని ప్రశ్నించెను.

రఘునాథుఁడొక్క రాక్షసునివలెఁ బెద్దపెట్టున నవ్వి కఠోర స్వరముతో 'నావలన లాభ మేమున్నది? రాయమల్లసాహెబొక్కఁడును దాని యొక్క తండ్రి జూచుటకు వెళ్ళును. అప్పుడతఁ డసహాయుఁడై యుండును. మన మందఱమును గలసి యాతనిపైఁబడి కొట్టవచ్చును.'

సరిగా నిదే సమయమునందొక యద్భుతధ్వని విన బడెను. ఎవరో యెక్కడనుండియో "యీరాత్రి రాయమల్లసాహెబు తార తండ్రియున్న కేబును ఎందరికైన, జేశనైతే యక్కడకు వెళ్ళండి" అ.రి. ఆకాశవాణి!

౬

రక్షాకర్త

హఠాత్తుగఁ బిడుగుపడి యక్కడ నొక మనుష్యుఁడు చచ్చినను వారంత భయపడెదరో లేదో సందేహము; ఆ యాకాశవాణి విన్నంత దొంగ లందఱు నులికిపడిరి. కాని యెవ్వరనిరో ఎక్కడనుండి యీ మాటలు వచ్చెనో తెలిసికొనలేక వారు మఱింత గందరగోళము పడఁజొచ్చిరి.

దొంగలు చాల భయపడుచుండిరి. కాని వారికి మాత్రము

వంతోష మినుమడించు [illegible] ఏ[illegible] న[illegible]ముగా నామెకు కార్యసిద్ధి యగుచున్నదో [illegible] యామె [illegible]

రఘునాథుఁ డప్పుడు [illegible] దగ్గఱకుఁ [illegible]ముగా ముఖము ముందరకు వెళ్ళి 'నీవే యీ మాట [illegible]వు, [illegible]మాట లన్నావని [illegible] చెప్పెను. ఎవ్వరును [illegible] దా నన్నానని యొప్పుకొనలేదు. [illegible] బ్రతాపుని దగ్గఱ కేఁగి, 'ప్రతాపా! నాకుఁ గోపము వచ్చుటకు నీవే యీ మాట లన్నావా?' [illegible]గెను.

పాఠకమహాశయులారా! రాయమల్లసాహేబు ప్ర[illegible]హుఁ డని దొంగలచేఁ జేసిన [illegible] [illegible]కొనుఁడు.

ప్రతాపవేషము [illegible] నవ్వుచు 'నే నన్నానని బ్రమాణము చెయ్యి.'

రఘునాథుఁ:—ప్రమాణము చేయుటకు నాకుఁ బనిలేదు. నీవే యన్నావని నా [illegible] నీవే యన్నావు! ఇదిగో చూడుము. నీకుఁ [illegible] [illegible]చున్నాను [illegible] నీకు మేలు కావలసినట్లయిన [illegible] ని విషయము [illegible] నాకు గోపము తెప్పించవద్దు. ఇంక నొకసారి యీ [illegible]ముగాఁ జేసినట్లయిన నీకును నాకును రోజులు దగ్గఱకు వచ్చిన వన్నమాట.

ప్రతాపుఁ డేమియుఁ బ్రత్యుత్తర మియ్యలేదు. అతని[illegible] యతని కార్యసాధన [illegible] [illegible]లకు నివ్వెఱ నందదు. [illegible]ముగాఁ బనిచేసిన [illegible] ధర్మవేసమున నెట్టులు [illegible] కొంద అను కొనవచ్చును. కాని రాయమల్లసాహే బే విషయము నెచ్చటఁ [illegible]సిద్ధి కాలేదో [illegible]. ఇతరులకు మాత్ర [illegible] విపరీత[illegible]గాఁ గానుపించును.

రాయమల్లసాహేబు తిరిగి మంట యొద్దకు వెళ్ళి కూర్చొనెను.

భోజసింహుడు [illegible] ప్రతాప [illegible]! ఎక్కడి నుంచి వచ్చె[illegible] అనెను

రఘు:— [illegible] వచ్చినారు.

[illegible] సు:— ఎక్కడ [illegible] డి [illegible]?

దొంగలల్లో [illegible]:— మొట్టమొదట [illegible] మిళి వాళ్ళ [illegible]లో వచ్చి చేరారు. [illegible]ట రాయమల్లసాహేబు [illegible]మ్మయొక్క గుంపు [illegible] వచ్చి [illegible] ప్రతాప[illegible] [illegible] రఘునాథుని [illegible]లో కలిసె. కాని రఘునాథుడు ప్రతాపునికి నౌకరిని జూచి [illegible]. ఎప్పుడో [illegible] దొరకి నౌకరు పొందుకొని వచ్చెను.

రఘునాథుడు తార యొద్దకు వచ్చి 'తారా! నీ పినతండ్రి [illegible] చిన్న [illegible]లో [illegible] చెప్పి వచ్చి నీతో మాటలాడెదను. నేనొక్క [illegible] వెళ్ళ [illegible] యున్నది. నీకేమియు భయము లేదు. [illegible]' అనెను.

తార [illegible] జాగ్రత్తకుగాను రఘునాథుడు [illegible] గావలి పెట్టెను. [illegible] లేక తార [illegible]. ఈ సమయ[illegible] రాయమల్లసాహే[illegible] వచ్చి [illegible]. తార [illegible] యొద్దకు వెళ్ళెను.

ప్రతాపసింహుడు:— [illegible] బియ్యా[illegible] చెప్పినది [illegible] టాడక [illegible]. [illegible] నీ కీర్తికి కలిసి యున్నను.

తార [illegible] యూచెను.

రాయమల్లు:— తెలిసియుంటే [illegible] సమ్మకముంచి నీవు

వంతోష మినుమడించుచుండెను. ఎట్టి నమ్మకముగా నామెకు కార్యసిద్ధి యగుచున్నదో చూచి యామె సిగ్గుపడుచుండెను.

రఘునాథుడు డిప్టీ డాక్టరుగారి దగ్గఱకు ప్రత్యేకముగా ముఖముఖముందరకు వెళ్ళి 'నీవే యీ మాటలన్నావు, నీవే యీమాట లన్నావ'ని యనుచు గోలపెట్టెను. ఎవ్వరును దానన్నానని యొప్పకొనలేదు. కడపట నతడు ప్రతాపుని దగ్గఱ కేగి, 'ప్రతాపా! నాకు గోపము వచ్చుటకు నీవే యీ మాట లన్నావా?' అని యడిగెను.

పాఠకమహాశయులారా! రాయమల్లసాహేబు ప్రతాపుడనగా నెవరో, యిదివఱకే మీకు తెలిసియుండును.

ప్రతాపవేషియగు రాయమల్లుడు నవ్వుచు 'నే నన్నానని ప్రమాణము చెయ్యి.'

రఘునాథుడు:—ప్రమాణము చేయుటకు నాకు బనిలేదు. నీవే యన్నావని నా నిశ్చయము. నీవే యన్నావు! ఇదిగో చూడుము. నీకు నన్నిటికి క్షమించుచున్నాను కనుక. నీకు మేలు కావలసినట్టయిన నిక నీ విధముగా నెప్పుడును నాకు గోపము తెప్పించవద్దు. ఇంక నొకసారి యీవిధముగా చేసినట్లయిన నీకును నాకును రోజులు దగ్గఱకు వచ్చిన వన్నమాట.

ప్రతాపుడేమియు బ్రత్యుత్తర మియ్యలేదు. అతనియుక్తియు నతని కార్యసాధన పద్ధతియు నితరులకు నెవ్వరికి నందదు. తత్ఫలముగా బనిచేసిన నతడు భస్మము వేసినను నెట్టులు గనుగొనలేడు. కొంత యనుకొనవచ్చును. కాని రాయమల్లసాహేబే విధముగా నెప్పుడు కార్యసిద్ధి కాగలదో యెఱుగును. ఇతరులకు మాత్ర మది విపరీతముగా గాన్పించును.

రాయమల్లసాహేబు తిరిగి మంట యొద్దకు వెళ్ళి కూర్చొనెను.

భోజనింపబడు రఘునాథునితో [illegible] ప్రతా[illegible] నెవరు ? ఎక్కడి నుండి వచ్చె[illegible] ననెను

రఘు:— [illegible] వచి నాను.

దొంగల [illegible] ను:— ఎక్కడ [illegible] డి వచ్చి[illegible]?

దొంగలలో నొకరియొ [illegible]:— మొట్టమొదట రాజా [illegible] మపి [illegible] [illegible] ల్లో వచ్చి చే[illegible]. కన్నట రా[illegible] పాహేబు రాజా[illegible] మ్మయొక్క గుఱ్ఱ [illegible] సంతను వచ్చి [illegible] కూడదట ప్రతాపునకు [illegible] రఘునాథుని [illegible] కలిసి[illegible]. కాని రఘునాథునికి ప్రతాపునికి నొకరిని జూచి [illegible] కి బడ[illegible]. ఎన్నడో [illegible] యొక్క [illegible] నొకరు పొందుచుకొని చచ్చెదరు.

రఘునాథుడు తారయొద్దకు వచ్చి 'తారా! నీ పెరాత్రి [illegible] చిన్న [illegible] చెప్ప వచ్చి నీతో మాటలాడెదను. నేనొక్క గొప్ప [illegible] చెప్ప[illegible] యున్నది. నీకేమియు భయము లేదు. [illegible] నీ[illegible] డెదను' అనెను.

తార యెవ్వనిని [illegible] సిన [illegible] కుంగాను రఘునాథుడు [illegible] గావలిసిరెను. [illegible] యాంతరము లేక తార యాచి[illegible] ప్రతాపునితో [illegible]. ఈ సమయ[illegible] రాయమల్లు[illegible] సన్నచేసి [illegible] పిలిచెను. తార యాతని యొద్దకు వెళ్ళెను.

ప్రతాపసింహుడు:— నా [illegible] బియ్యమొద్దు. నీ చెప్పినది [illegible] కూడదు [illegible]. నీ సనతో నీ కీపాటికి వలిసి యుండును.

తార తెలిసి[illegible] యాచెను.

రాయమల్లు:— తెలిసియుంటే [illegible] సమ్మకముంచి నీవు

నిశ్చయముగా జేగాలోకి వెళ్ళి వచ్చినను. హాయిగా నిద్ర పొమ్ము. ఎవ్వరును నీపైఁ జేయి వేయరు. ఇక్కడ నిన్ను రక్షించుటకు [illegible] సిద్ధముగా నున్నాను. నీకేమియు భయము లేదు. నేను [illegible] జూడఁ బోయెదను. రఘునాథుఁడు ఇక్కడనే యున్నాఁడు. నాకు తెలిసినది.

రాయసమ్ము [illegible] వెడలిపోయెను. తార [illegible] వశుఁడున్నంతకాలము [illegible] దృష్టి [illegible]

౭

ఆగంతుకుఁడు

తార తండ్రి అజయసింహుడు. ఇతని [illegible] తెలియపరచలేము. [illegible]

పైన చెప్పిన కథ ముగిసిన పిదప [illegible] గంటలకు అజయసింహుని యింటి వీధి [illegible] [illegible] రోగి [illegible] 'ఎవరో తలుపు కొట్టుచున్నారు' అని కేక వేసెను.

ఒక వృద్ధుడు అజయసింహుని ప్రక్కనున్న [illegible] నాతని యొడలు మెల్లగా నొత్తుచు నుండెను. అజయసింహుని ప్రశ్నకా వృద్ధుడు "ఎవఁడో దొంగో [illegible] గాని [illegible] రాత్రివేళ ఇక్కడకువచ్చి తలుపు కొట్టునాఁ డెవఁడు!" అని బదులు చెప్పెను.

అజయసింహుఁడు శ్రీఘ్రస్వరముతో 'కాదు. నాతో నీ రాత్రి యొక పెద్దమనుష్యుడు వచ్చి మాటలాడవలసి యున్నది. కొంచెము చూడుము.'

ఆ వృద్ధుఁడు మూఁడు నాలుగేండ్లక్రమముగా సింగ గుమ్మము దగ్గఱకు వెళ్లెను. ఆ వృద్ధుఁడు [illegible] యజయసింహునకు సంపన్నావస్థలో వీఁడు సేవకుఁడుగా నుండెను. [illegible] నాడీపరీక్ష బాగుగాఁ దెలియును. కొన్ని యౌషధములు కూడఁ దెలియును. అనేక చెట్ల యొక్క మూలికలు ఆకులు మొదలైనవాని గుణాగుణములు తెలియును. ఈ మంగళుఁడు చాలదినము లజయసింహుని యింటిలో నుండెను. నాలుగు సంవత్సరముల క్రిందటనుండి యెక్కడికో వెళ్ళియుండెను. ఎవరికిని దెలియదు. ఈ యాపత్సమయములోఁ దిరిగి యెక్కడనుండియో వచ్చెను. స్వామి భక్తుఁడైన యితఁడు తన పూర్వయజమానుని యవస్థను జూచి యేడువ నారంభించెను. పిమ్మట తా నెక్కడెక్కడ తిరిగి వచ్చినసంగతి యంతయును నజయసింహునితోఁ జెప్పి యాయన శుశ్రూషఁ జేయ నారంభించెను. తార రాయమల్లసాహేబు కొఱకు లాలాపహాడుకు వెళ్లుటకుఁ గొంచెము పూర్వమే మంగళుఁడు వచ్చి పనిలోఁ జేరెను.

అజయసింహుని యాజ్ఞాప్రకారము మంగళుఁడు వీధివాకిలి తలుపు తెరచెను. ఒక బలిష్ఠుఁడైన యువకుఁడు లోపలికివచ్చెను.

ఆగంతుకుఁడైన యువకుఁడు లోపలిచావడిలోనికి వచ్చి 'యిదియేనా అజయసింహుని యిల్లు!' అని అడిగెను.

మంగళుఁడు:—ఔను.

ఆగం:—ఆ జబ్బులోఁ బండుకొన్న యాయనయేనా యజయసింహుఁడు?

బలహీనమైన కంఠముతో నజయసింహుఁడు 'ఔను. నేనే యజయసింహుఁడను. తమ రెవరు?'

ఆగం:—నా పేరు రాయమల్లుఁ డందురు. నేను సర్కారులోఁ బోలీ సుద్యోగము చేయుచున్నాను. అనేకపర్యాయములు నేను దొరవేషము వేసుకొని పనిచేయుచుండుటనుబట్టి నన్ను

"రాయమల్లసాహేబు" అంటారు.

'ఇదంతయు నబద్ధము' అని యెవ్వరో యేవైపునుండియో నిర్లక్ష్యముగా గంభీరపూర్ణస్వరముతోఁ బలికిరి.

ఆమాట విని, వచ్చిన యాగంతుకుఁడు విస్మితుఁడై కండ్లు నిటు నటుఁ ద్రిప్పి నాలుగుదిక్కులఁ బారఁ జూచి యేవైపున నెవ్వరును గనుపించకపోయినంత మంగళుని దిక్కుచూచి "ఆమాట యెవ రన్నారు? నీ వన్నావా? దొంగముసలిముండాకొడకా! నాతో హాస్యమటరా!"

మం:గ:—నే నెందుకంటానయ్యా, నే నేమియు ననలేదు.

అజయ:—తమ రిచ్చట కెందుకు వచ్చినారు?

అగం:—ఎందుకా? తమరే నన్ను రమ్మని వార్తనంపినారు, నాయంతట నేను రాలేదు.

అజయ:—నేను మీకు వార్త పంపించినానని మీతో నెవరు చెప్పినారు?

అగం:—మీకుమార్తె తార యీవృత్తాంతము నాకుఁ జెప్పినది.

అజయ:—తమకు మాతార కనఁబడినదా?

అగం:—చిత్రము కనఁబడినది.

అజయ:—తమదర్శన మిమ్మని యామె మీకుఁ జెప్పినదా?

అగం:—తమ రేదో నాతో రహస్యవృత్తాంతము చెప్పవలెనని యనుకుంటున్నారని నాతోఁ జెప్పినది.

ఆగంతుఁ డజయసింహు డడిగిన ప్రశ్నలన్నిటికి సరియైన జవాబిచ్చెను. అందుచేత సందేహించవలసిన విశేషకారణమేమియును గాన్పించలేదు. అజయసింహుఁడును వాని ననుమానించలేదు. రాయమల్లసాహేబుతో నాయన చెప్పఁదలఁచుకొన్న వృత్తాంతమంతయును జెప్పుట కుద్యుక్తుఁ డయ్యెను. ఈసమయమున నాయింట్లో నేమూల నుండియో యెవ్వరో కనఁబడకుండ గంభీరభావముతో, 'నమ్మవద్దు

వాఁడు దొంగ' అనిరి.

ఆగంతుకుఁడు రోషకషాయితనేత్రుఁడై, మంగళుని దిక్కుచూచి, 'మరలనా? పాజీముసలిముండాకొడకా, పిచ్చెత్తిందా యేమిరా?'

మంగళుఁ డీసారి యేమియును మాటలాడక యూరకుండెను.

౮

ఆయనే స్వయముగా

ఈసమయమున నొక్క మానిసి దంభముగా నడుగులను వేసికొనుచు నాగృహములోఁ బ్రవేశించెను. ఆయన వేషము రసపుత్రులలో భద్రవంశమువానివలె నుండెను. ఆయన యాకారప్రకారములు చూడ నుత్తమవంశసంభూతుఁడుగా నుండెను. అనూతనముగావచ్చిన మనుష్యుఁడు లోపలకు వచ్చి కూర్చుని యదివఱకు వచ్చినవాని 'మీ రెవరండోయి' అని యడిగెను.

ఆగంతుకుఁడు కర్కశస్వరముతో 'నీ వెవరవు?' అని ప్రశ్నించెను.

ఇద్దరు నీవిధముగా వాగ్వితండమునకు దొరకొనిరి. అంతట నజయసింహుఁడు కొంచెము భయమునొందినవాఁడై నూతనముగా వచ్చిన వారిని సంబోధించి యిట్లనియె, 'నేను మిమ్ము గుర్తించితిని. మీముఖము చూచిన మిమ్ము గుర్తింపవచ్చును. మీముఖము సరిగ మీతండ్రిగారి ముఖమువలె నున్నది. తార మీయొద్దకు వచ్చి నామాటఁ జెప్పినదో లేదో గాని భగవంతుని దయవల్ల మీరు నాయొద్దకు దయచేసినారు. మీరు రాయమల్లసాహేబు కాక మఱి యెవ్వరుగా నుండ నోపరు. నిశ్చయముగా మీరే వారు.'

రాయమల్లసాహేబు కొంచెము మందహాసము చేసి యిట్లను

సింహానికి ప్రణామము చేసెను. అటుతరువాత 'ఈయనయెవరు' అని యాగంతుకుని దిక్కు చూపించి యడిగెను.

విజయః—ఎవరయిన నేమి. ఆయన జమిటో యున్నది. ఎవరో మోసగాడు! ఏమి యాశ్చర్యము! మీ పేరు పెట్టుకొని నా కొంపలు ముంచుకొన్నాడు.

రాయమల్లుడు కొంచెము క్రోధముగా నభినయించుచు, 'ఏమని చెప్పినావు! నా పేరు పెట్టుకొని తెలుపుకొన్నాడా! అటులైన నతఁడెవరో కనుగొనవలసినదే' అని చెప్పి హఠాత్తుగ నాగంతుక యువకుని గడ్డము మీసము పట్టుకొని యాకస్మికముగ నొక్కలాగు లాగెను. పైన పెట్టుకొని యున్న గడ్డ మూడి క్రిందఁ బడెను. రఘునాధుని ముఖము బయటఁబడెను.

అజమసింహుఁడు విస్మితుండై యతని ముఖమువైపు చూచి 'యిదేమి రఘునాధుఁడా! నీవా యీపని! ఛీ! ఓరి విశ్వాసఘాతకుఁడా.'

రాయమల్లుని పేరు విన్నప్పుడే రఘునాధునికి సగము ప్రాణము తెగిపోయినది. నాఁడేమి సందు చూచుకొని పాఱిపోవలె నని యోచించుచున్నాఁడు. రాయమల్లసాహేబు వాఁడి గడ్డమును మీసమును నూడఁబెరికి దెబ్బకొట్టబోవు నప్పుడు చేతినుండి తప్పించుకొని పాఱిపోయెను. రాయమల్లుఁడు నిజముగాఁ గట్టిగాఁ బట్టుకొన్న యెడల వాఁడు తప్పించుకొనలేక పోయెడు వాఁడే గాని రాయమల్లుఁ డట్టి గజదొంగను వదలి పెట్టుటకుఁ గారణమున్నది. వానిని బట్టుకొనుటకు నిది సరియైన సమయము కాలేదు.

రఘునాధుఁడు రాయమల్లుని నెఱుఁగడు. అతఁ డంతవఱకుఁ బ్రతాపుఁడుగా మారువేసముతోనే మనుష్యునకుఁ గనబడి యుండెను. కేవలము వేషమును మాత్రమే గాదు అసలు కంఠము కూడ మార్పు చేసెను.

రఘునాథుఁడు పాఱిపోయినపిమ్మట రాయమల్లసాహేబు స్థిరధీర గంభీరభావముతో నజయసింహుని శయ్యాపార్శ్వమునఁ గూర్చుండెను. 'నాతో తమరు మాటలాడఁ గోరిన దేమి?' అనెను.

అజయ — మీతో నెవరు చెప్పిరి?

రాయ — ఆమాట మీ రిప్పుడు విన్నారుగా.

అజయ:— తార మీకుఁ గనఁబడినదా?

రాయ:— కనఁబడినది.

అజయ:— ఎక్కడ?

రా.మ: - తార యిప్పుడు దొంగ రఘునాథుని యధీనములో బందీయయి యున్నది.

అజయ:— సంగతీ! ఏతద్భయానక వృత్తాంతము! ఇట్టులైన మీకే యుపాయమునఁ గాన్పించినది?

సంగ్రహముగా రాయమల్లుఁడు సమస్త వృత్తాంతమును దెలియఁ బర్చెను.

ఆమాటలు విని యజయసింహుఁడు వ్యాకులుఁడై యేడ్చుచు, 'అహా! అమ్మా! నాకొఱకు నీ యమూల్య జీవరత్నమును బోఁగొట్టుకొంటివా? అయ్యో నేనేమి చేయగలను. నే నెంత దుర్భాగ్యుఁడను! నిన్ను నడిత్రేయు పోనిచ్చితి నే!'

రాయమల్లుసాహేబు అజయసింహుని శాంతిపఱచుటకు బ్రయత్నము చేసెను. కాని యావృద్ధుఁడు వెక్కిపెట్టున రోదనము చేయుచు 'దొంగరఘునాథు డెవ్వడు' అని యడిగెను.

రాయమల్లు:— ఇప్పుడే చూచితిరి కదా.

అజయ:— రఘునాథుఁ డిప్పుడు దొంగలగుంపులలోఁ గలిసి నాఁడా?

రాయ:— కలియుట యేమిటి! యాకొండలమీఁద దొంగల కాతఁడు ప్రభువు. వారిగుంపునంతను పట్టుకొనుటకు నన్ను సర్కారు

వారు నియోగించివారా.

అజయు:—మా తార యేమగు నిప్పుడు! వారిచేతిలోఁ జావ వలసిన దేనా! అయ్యో !

భ్రాంతచిత్తముతో రాయమల్లుఁడు 'తారకోటలో మీరు చెప్పినంత యిక్కటు లేదు. వారామె సిగపువ్వుఁ ద్రుంపలేరు. తారకే యమకళకు సంప్రాప్తము కాసియున్నను నా ప్రాణము లడ్డు వేసెదను. తార దగ్గఱనుండియే మీసంగతి యంతయు నేను విన్నాను' — అని నుడివెను.

రాయమల్లుని మాట పూర్తి కాకముందే యజయుని హృదయ మడిగెను. 'మీరు జానిని ఘోరవిపత్తునుండి వదలి వచ్చితిరే. వెంట దీసుకొని రాలేక పోయినారేమి! అయ్యో! మా యభాగ్యురాలే కడగండ్లపాలగుచుండెనో గదా!'

రాయమల్లసాహేబు కొంచెము నవ్వి, 'నామీఁద మీ కేమైన నమ్మక మున్నయెడల నిశ్చింతతో నుండుఁడు. తారకే యాపదయుఁ గలుగలేదు. కలుగదు. ఆమెకు నాపద సంభవించుటకు వీలు లేదు. మీరు నాతో సెల విచ్చిన దేమో సెలవిండు. నే నింక చాలసేపు యిక్కడ నుండఁ జాలను."

అజయు:—ఇంత తొందర యేల ?

రాయ:—మీ తార యిప్పుడు దొంగల చేతులలో బందీయై యున్నది. రఘునాథుఁడు నిప్పు డవమానితుఁడై తిరిగి వెళ్ళి యున్నాఁడు. నే నిప్పు డక్కడకు వెళ్ళి యుండు టావశ్యకము. తార కేమి విపత్తు రాగలదో యేమి తెలియఁగలదు!

అజయు:—ఆమాట నిజము. మీతోఁ జాల మాటలాడవలసి యున్నది. చాలసేపు పట్టఁగలదు. మీరు తప్ప తల్లిదండ్రులు లేని యీపిల్ల యాస్తిని సంపాదించుట కింకొకరు సమర్థులు లేరు.

రాయమల్లు:—తల్లిదండ్రులు లేని పిల్ల యని మీ రెవ్వరిని యనేది?

అజయ:—నాచేతఁ బెంచఁబడిన పిల్లకాదా? తారను గూర్చిరా?

రాయమల్లు:—మీ కే యుపకారము కావలసినను నాప్రాణమైన నిచ్చి చేసెదను. మీరు వెనుక మాతండ్రి నొక్కసారి రక్షించి నారు. నేను మరచి పోను. నాచేతనైన సంతోషముకు నాపితృ ఋణమును దీర్చుకొందును.

అజయ:—మీరే చేయఁగలరు గాని యన్యులకు సాధ్యము కాదు. తార కెంతో సంపదయున్నది. కాని తారయొక్క హక్కును గూర్చిన ప్రమాణపుదస్తావేజు లన్నియుఁ బోయినవి.

రాయమల్లు:—ఆకాగితముల నన్నిటిని యిప్పుడు తారయొక్క సంపద ననుభవించేవారు నాశనము చేసినా రేమో! చేయ నట్లు మీ కెట్లు తెలియును?

అజయ:—లేదు లేదు వారు నాశనము చేయరు. ఆకాగితములను నాశనము చేసిన మొదల వారలకుఁ గూడ నా యాస్తిమీఁద నధికారము నిలువదు.

రాయమల్లు:—అటు లయితే మీ యింతకాల మీవిషయమై యేల ప్రయత్నము చేయలేదు?

అజయ:—ఇన్ని దినములును బని చేయక పోలేదు. చేసినాను కాని ఫలము కనఁబడ లేదు. ఇప్పుడు దొరకిన వీ లిదివఱకు దొరక లేదు. ఒకటి రెండు కాగితములు దొరకినవి. మీవంటివారీ పనిని జేపట్టిన మొదల నామందభాగ్యురాలు తన యాస్తిని దిరిగి పొందఁ గల దని నాకుఁ జాలఁ నాశయున్నది.

రాయమల్లసాహేబీక నెక్కువకాల ముండఁ జాలక వెడలు టకుఁ దొందరపడి లేచి నిలువఁ బడెను. 'నే నింక నెక్కువసే పుండు టకు వీలు లేదు' అని నుడివెను. అజయసింహుఁడు మంగిళ్ళని దగ్గఱకుఁ

విని 'మంగళా నేనింక నెంతకాలము బ్రతికెదను ?' అని యడిగెను.

మంగళ:—మీరింక చాలకాలము నూఱేండ్లు బ్రతికెదరు

అజయ:—నాకు ధైర్యము చెప్పుటకు చెప్పుచుంటివా లేక, నిజము చెప్పు.

మంగళ:—నిజమే చెప్పుచున్నాను. కొండమూరి చెన్నయామాత్యుల వద్దను లోనే గుణ మున్నట్టుండితే వాత్స్యాయనసూత్రములో నాయక నాడీ పరీక్షాజ్ఞానమే సాక్షాత్కారమై యున్నట్టుగుండితే, నా మాటయందు సత్యము తప్పదు. మీరింక చాలకాలము బ్రతికెదవు. నేను నిశ్చయముగా చెప్పుచున్నాను నిజము.

అజయసింహుఁడు స్వస్థుఁడై, 'అటులైన రాయమల్లా, పొమ్ము, మీ కార్యమును మీరు చేయుఁడు. తారను దొంగలబారినుండి రక్షింపు నాయనా ! మీ కార్యమును నెరవేర్చుకొని నా యొద్దకుఁ దిరిగిరండు, రహస్యమంతాఁ జెప్పెదను.'

రాయమల్ల సాహెబీ మాటల కన్నిటికిని జవాబు చెప్పక తొందరపడి వెడలి పోయెను. ఆయన రఘునాథుని వెనుక వెనుకే వెడల వలసి వచ్చునని యనుకొనెను. కాని యాయన యనుకొన్నట్లు జరుగ లేదు.

మార్గములో రఘునాథుఁ డేదియో పనియుండి కొంచెము కాలస్యము చేసెను. ఆ యాలస్యమునకుఁ గారణము రాయమల్లుఁ డెఱుఁగును. అందుచేత నజయసింహునితో రెండుమూఁడు మాటలు పలుకుటకు నవకాశము చేసికొనినను గొంద్రోవ నాయన గుఱ్ఱమునెక్కి యత్యంత వేగముతో బోగల వాఁడాయెను. కాఁబట్టి యాయనకుఁ గొంచె మాలస్యమైనను రఘునాథునికంటెఁ బూర్వమే దొంగల శిబిరము చేరెను.

తారను బంధనఁ జేసిన స్థానమునకుఁ గొంచెము దూరములో నొక చిట్టడవి యున్నది. దాని సమీపమునకు వచ్చి యచ్చట

గుఱ్ఱము నాపెను. తత్క్షణమే యొక ప్రేతముని వేషము వేసికొనిన వాఁడు బయటకు వచ్చెను. 'రఘునాథుఁడు తిరిగి వచ్చెనా' యని యశోదుఁడు వాని నడిగెను.

'ఇంకను రాలేదు' అని వాఁడు ప్రత్యుత్తర మిచ్చెను.

రాయమల్లు:—దూరమున గుఱ్ఱపు సకిలింపు వినఁబడు చున్నది. రఘునాథుఁడు వచ్చు చున్నాఁడని తోఁచుచున్నది. త్వరగా నా భద్ర వేషమును నాకిమ్ము. గుఱ్ఱమును దీసికొని వెళ్ళుము.

ఆ మనుష్యుఁ డాటనిని జేసెను. రెండు మూఁడు నిమిషములలో రాయమల్లుఁడు వేషము మార్చి వేసెను. ఆ మనుష్యుఁ డాతఁడు విడిచిన బట్టలను గుఱ్ఱమును దీసికొని వనములోనికి వెళ్ళిపోయెను. క్రొత్తపుసి వేషము వేసికొని కొండరు తొందరగా రాయమల్లుఁడు శిబిరములోఁ ప్రవేశించి తన్ను గొంగళిలోఁ జుట్టి యొకమూల పండుకొనెను.

ఈవిధముగాఁ గొంత కాలములో నాశ్చర్యవ్యాపారము చేయుటకు గోపించునంత శక్తి గలవాఁడని. గుఱ్ఱము మీఁదనెక్కి కొండ ప్రోవను ద్రొక్కి ప్రొద్దుపోక మాఱువేషము వేసి విమతుల సైన్యములోనికి పోయి వారలఁ బట్టి జయించుచున్న రాగలవాఁడు రాయమల్లుఁడు గాక మఱియెవఁ డున్నాఁడు! చాల విచారణచేసి సర్కారు వారతనికి బహద్దరను బిరుదు నిచ్చుటయే కాక గొప్ప యుద్యోగమును గూడ నిచ్చిరి.

౯

గుప్తపరామర్శ

రఘునాథుఁడు తిరిగి వచ్చి, మొట్టమొదట ప్రతాపుని వెదకి చూచెను. అతఁడొకమూల పడి గుఱ్ఱు పెట్టి గాఢనిద్ర పోవుచుండెను.

రఘునాథుఁ డేమియుఁ దోచక చాలసేపు చింతించెను. తాను తిరిగి వచ్చునప్పటికిఁ బ్రతాపుఁ డెక్కడ నుండెనో యతని భావము ప్రతాపునిమీఁద నతని కీవఱకే సందేహము. ప్రతాపుఁడు రాయమల్లుని చారుఁ డని యాతఁ డొక్కమాఱు యోచించును. ఒకవేళ నతఁడే రాయమల్లుఁ డేమో యని యొక్కసారి యోచించును. ఈ సందేహ మతని కీదినముఁ దీఱినది. ప్రతాపుఁడు రాయమల్లుఁడు కాదని యారోజున స్థిరము చేసికొనెను. ఇతఁడే రాయమల్లుఁ డైన యెడల నజయసింహుని యింట్లో తన కెట్లు ప్రత్యక్షము కాఁగలఁ డని యాతని యోచన. ప్రతాపుఁడు రాయమల్లునియొక్క గూఢచారి కావచ్చు నని యతఁడు సిద్ధాంతముఁ జేసికొనెను.

నిద్రఁ బోవుచున్న దొంగలలో నొక్కని జేతితోఁ గొట్టి రఘునాథుఁడు లేపించెను. నిద్రాభంగ మగుటచే వాఁడు కనుఁగవలు మూసికొనుచు రఘునాథునిఁ జూచి విస్మయ పడిని శ్రద్ధగా వానివైపు చూచెను. "భోజసింహా! యొక్కసారి నాతో బయటకు వచ్చి చూడు. చాలఁ జిక్కైనవని వచ్చినది," అని రఘునాథుఁ డనెను.

భోజసింహుఁడు రఘునాథుని యాజ్ఞానుసారముగా శిబిరము బయటకు వచ్చెను. తారను ఖైదుచేసిన శిబిరము వెనుకకు వెళ్ళి యిద్దఱు నిట్లు మాటలాడఁ దొడంగిరి.

రఘు:—ఇదిగో వినుము. ఈరాత్రి నాకు రాయమల్లసాహెబు కనఁబడినాఁడు.

భోజ:—ఇన్నాళ్ళకా నీవు కళ్ళు తెఱచినది.

రఘు:—ఎందుచేత ?

భోజ:—నాలుగు ఘంటలక్రింద నీవు నన్నీసంగతి నడిగితే రాయమల్లుసాహెబు మనలోఁ గలిసి యున్నాఁ డని చెప్పెడివాఁడను.

రఘు:—నిజముగా మన దళములోఁ గలిసి యున్నాఁ డనియెదవా!

భోజ:—తప్పకుండ.

రఘు:—నీ వనుకున్న సంగతి పొరపాటు. వాఁడు గూఢచారుఁడుమనలో కలిసినాఁడు గాని వాఁడు లేఁడని నేను నిశ్చయముగాఁ జెప్ప గలను.

భోజ:—ఎవఁ డాగూఢచారుఁడు ?

రఘు:—ప్రతాపుఁడు, ఇంక నెవ రున్నారు ?

భోజ:—నీవు స్పష్టముగాఁ జెప్పగలవా ? ప్రతాపుఁడు రాయమల్లుఁడు కాఁడని.

రఘు:—ఆ నేను నిశ్చయముగాఁ జెప్పగలను. ఎందుకో తెలియునా ? ఈరాత్రి యాజయసింహుని యింట్లో రాయమల్ల గోవిందుఁడు నాకుఁ గనఁబడినాఁడు.

భోజ:—అటుతరువాత నే మయినది ?

రఘునాథుఁడు సంగ్రహముగా జరిగిన సమస్తవృత్తాంతమును జెప్పెను. కాని తా నేవిధముగ నాపదలో బడి తప్పించుకొనెనో మాత్రము చెప్పలేదు.

భోజ:—వాఁడు సర్వాంతర్యామిగా నున్నాఁడే. వాఁ డేస్థలములోఁ జూచిన నాస్థలములో నే దగ్గున మిచ్చు చున్నాఁడే. సర్పాగము వలె మనుష్యుల చుట్టుపట్ల సంచరించుచు నుండు నే కాని యెవ్వరికిని వాఁడు చిక్కఁడు.

రఘు:—ఈసారి నాకంటఁ బడు నెడల, చంపి పారవేసెదను.

భోజ:—మాటలు కాదు చంపడము ! రాయమల్ల గోవిందుని నెత్తి మీఁద నున్న యొక్క వెండ్రుక నంటుకోవడ మంటే సామాన్యము కాదు. ఏరాత్రియో వాసిని రెండో వానికిఁ దెలియకుండఁ జంపి వేయవలెను.

రఘు:—నాకుఁ గూడ నట్లనే తోఁచు చున్నది. రాయమల్లుఁడు మహా

వెనుక వచ్చుచుండిన వానిని వెనుక వెనుకనే మనవా రెవ్వరైన వచ్చి దెబ్బ కొట్టినచో బాగుగా నుండును.

భోజ:—వాఁడు మంచివాఁడు కాఁడు.

రఘు:—మనము ముందుగా నొక పని చేయవలసి యున్నది. అదృష్ట ప్రతాపుని మనము దుర్గముఁ జేర్పవలెను. వీఁడు విశ్వాసఘాతకుఁడు, రాయమల్లుని గూఢచారుఁడు.

భోజ:—నాయనవచ్చులోపల నీ వాలోచన చేసి యుంచుము. నాకు నీ కింత పలుకుఁ జెప్పలేదు. కూనీ చేయక పోయినఁ గొండమీఁద నుండి క్రిందకు గోతిలోనికి ద్రోసి వేయుదము. కూనీ చేయడము కష్టము. మన శిబిరములో, జాలమంది యతని నిష్టపడఁగలరు.

రఘు:—నే నొక యాలోచనఁ గనిపెట్టితిని. మన శిబిరములోని కిప్పుడు ముగ్గురు క్రొత్తవాండ్రు వచ్చి కలిసి యున్నారు. వాండ్రీ దేశము వాండ్రు కారు. వాండ్రకీ దేశమువాండ్రమీఁద దయా దాక్షిణ్యములు లేవు. వాండ్రచేత రాయమల్లుని ప్రతాపుని జంపింప వచ్చును. నీవు వెళ్ళి వాండ్రను బిలుచుకొని రమ్ము. పిమ్మట నే నాలోచన యంతయుఁ జెప్పెదను.

ఇద్దఱు నీవిధముగా మాటలాడుచు వెడలి పోయిరి. అక్కడ చిన్న శిబిరములోఁ జెఱపెట్టఁబడి యున్న తార వీరి సంభాషణ నంతయును వినెను. ప్రతాపవేషముననున్న రాయమల్లుఁడు తన నీయాపదనుండి యుద్ధరించునని యామె నమ్మి యుండెను. కాని యీ సంభాషణ విను నప్పటికి నామె యొడ లెల్లఁ గంపింపఁ జొచ్చెను. ప్రతాపుని నంత మొందించుటకు భోజసింహుఁడును, రఘునాథుఁడును, గలిసి వెడలిపోయిరి. ఆమె శిబిరముచుట్టు గావలి యున్నవారు నిద్రఁ బోవుచుండిరి. తార యిఁక నిలువలేక పోయెను. చప్పుడు గాకుండ బయటకు వచ్చి దొంగల శిబిరములోనికిఁ బ్రవేశించెను. దొంగ లందఱును

తార — రఘునాధుడు

తారజట్టు పట్టుకొని లాగినవాఁడు రఘునాధుఁడు. వాని వెనుక భోజసింహుఁడు నిలిచియున్నాఁడు.

రఘు:—తారా! నీ వావైపున కెందుకు వెళ్ళుచున్నావు?

తార:—ప్రతాపునిఁ గొంచెము జాగ్రత్తగ నుండుమని చెప్పుటకు.

రఘు:—ఎవని గూర్చి జాగ్రత్తగ నుండుటకు?

తార:—మీ రతనిని జంపవలెనని ప్రయత్నము చేయుచున్నారుగా, అందుకు.

రఘు:—(ఆశ్చర్యపడి) నీ కెట్లు తెలియును?

తార:—మీరు మాటలాడుకొను నాలోచన విన్నాను.

రఘు:—మేము మాటలాడుకొను మాటలు వినుటకు నీ కేమి పని యున్నది? నీయాపదేదియో నీవు చూచుకో. నీకట్టుబాట్లలో నీవుండకపోతే మియాహాదినిన్ను చేతులు కాళ్ళు కట్టి పడవేసెదను.

తార:—(వెక్కుచు) నీచేతిలోఁ బడ్డాను. నీ యిష్టము వచ్చినట్టు చేయుము. రఘునాధా! చూడుము. పైనుండి చూచువాఁడున్నాఁడు. వాఁడు నీపాపము లన్నియుఁ జూచుచున్నాఁడు. ఎప్పటికో యొకప్పటికి నీపాపఫల మనుభవింపక పోవు,

బాలిక యొక్క తీక్ష్ణమగు నీమాటలు విని రఘునాధునికిఁ చాలఁ గోపము వచ్చెను. అందుమీఁద తారమెడమీఁద చేయి వేసి గెల్లింతాలు కొట్టుకుంటూ శిబిరము నుండువటకుఁ ద్రోసికొనివచ్చెను. అటుపిమ్మట 'పో, నీ వెక్కడ నుంటివో యక్కడకుపో. అదృష్టము! సమయమునకు వచ్చినాను. లేకపోతే నీవు ప్రతాపునితో మామాటలు చెప్పినచో మాకొంప మునిఁగి పోయేది. మాయాలోచన నంతయుఁ బాడై

పోయెదవు! చెప్పలేదు. ఇంకను నయము" అని రఘునాథుఁడు పలికెను.

ఆదొంగవాని చేతిత్రోపులు వశి తారయొక్క కోమల దేహము కంది వాడి పోయెను. ఆ దుర్భాగ్యురాలు లేచి యేడ్చుచు శిబిరము లోనికి నరిగెను. తార మొట్టమొదట ప్రతాపునితో మాటలాడుట రఘునాథుఁడు చూడలేదు. తార రెండవసారి ప్రతాపుని యొద్దకు వెళ్లుచున్నప్పుడు రఘునాథుఁడామెను జూచెను. అందుచేతఁ దార ప్రతాపుని కేమాటను జెప్పలేదని రఘునాథుఁ డనుకొనెను.

రఘునాథుని యాదేశప్రకారము భోజసింహులు ఒక్కొక్క దొంగనే ప్రత్యేకముగా మేలుకొల్పిరి. ఒక్క ప్రతాపునిమాత్ర మెవ్వరును లేప లేదు. ఏమియు జప్పుడు కాకుండ దొంగ లందఱును వెడలి పోయిరి. కేవలము రఘునాథుఁడును భోజసింహులును నిక ముగ్గురు విదేశమనుష్యులును ప్రతాపునిహత్య సేయుటకు వెనుక నిలిచిరి. రఘునాథుని యాజ్ఞాప్రకారము కొంతమంది దస్యులు తారను వెంటఁబెట్టుకొని వెడలిపోయిరి. అంతటనా యభాగ్యురాలు, తార యొక్క యాశాధైర్యము లొక్కసారిగా సమ్మీలిత మయ్యెను.

ఏవిధముగా హత్య చేయవలెనో యాతని శవము నేపర్వత కందరములోఁ బాఱవేయవలెనో యదియంతయు నాక్రొత్త మనుష్యులకు విశేషముగా రఘునాథుఁడును భోజసింహులును బోధించి చెప్పిరి. అటుతరువాత వారిని నియోగించి రఘు భోజసింహులు వెడలిపోయిరి.

అందఱును వెడలిపోయిన తరువాత ప్రతాపుఁడు నవ్వుకొనుచుఁ గన్నులు తెఱచెను. అతఁడు ఆముగ్గురు విదేశీయ దస్యులవంకఁ దిరిగిచూచి, "బాగుగ బని చేసినారు. బాగుగ టోపి వేసినారు. మీరు సంతుష్టిగాఁ బనిచేసినారు. మీరు నా యనుచరు లని వాఁడు తెలిసికొనలేక పోయెను. ఇది యాశ్చర్యమే. మీరు రఘునాథుని బాగుగ నమ్మించినారు. అందుచేతనే మీ కింత గొప్పకార్యభార మప్ప

గించినాఁడు. ఇది మీ కార్యకృతజ్ఞతకు మంచి ప్రమాణము."

పాఠకులకు సీతాదేవి సంగతి సంకర్షణము లర్థమై యుండ వచ్చును. ఈమాధ్యాయ [illegible] స్మృతిని తాయామల్లు యొక్క చెరలో నాయకమల్లుని చెరలో [illegible] నా [illegible] లక్షకమాయానాటకము చెప్పి రఘునాథుని దేశములోఁ గలిసి రఘునాథుఁ డొకఁడే యని తాను నమ్మలేఁడు. [illegible] పుని రాయమల్లుఁడు [illegible] యనుమానించెను గాని యజయసింహాలుని యింట రాయమల్లునిఁ జూచి నప్పటినుండియు నతని కాయామనము [illegible] పోయినది.

రఘునాథుఁడు ప్రతాపుఁడు రాయమల్లుని ప్రధాన మనోహరుఁడని నిశ్చయము చేసికొనెను. ప్రతాపుఁడు ప్రతిదిన [illegible] తన రహస్యము లతఁడు [illegible] రాయమల్లునికి [illegible] గలవు గనుక నతని వధింపవలె నని యతనికి దృఢనిశ్చయము గలిగెను.

ప్రతాపుఁడు తన యానచరులలో నొక్కని సంబోధించి, "పెండ్లికొడుకయ్యెదఁ గొంతవు రక్తము తెచ్చి కత్తికి [illegible] ప్రతాపుని జరిపితి మని రఘునాథునికి [illegible] లంచము నిచ్చెను. రాజేశ్వరియావత్ప్రేమకు వెళ్ళి యుండెను. మీరు కూడ నక్కడకుఁ బొండు. లాలాసహాయ దగ్గర వనములోనుండి రాజేశ్వరి యువత్యాశ్రమునకు వెళ్ళవచ్చును. దట్టము [illegible] వెళ్ళిన త్రోవ చాలఁ జుట్టు. అచ్చోటికి వెళ్ళుటకుఁ జాలఁ గాలము పట్టును. నేనీలోగా నొక యవసరమైన పని మీఁదఁ లాలాసహాయ యొక్క వనములోనుండి యువత్యాశ్రమునకుఁ జేరెదను. అందఱికంటె ముందు నేనే చేరెదను. నే నెల్లప్పుడు నాప్రతినిధి [illegible] కార్యము జేయుచుంటిని. [illegible] మయినా వ్యతిక్రమము చేయవలసియుండ బట్టు [illegible] అని చెప్పెను.

౧౧

పూర్వకథ

పైకథ జరిగిన కొంచెము సేపటికి రాయమల్లుఁ డిదివఱకు నజయసింహుని యింటి యొద్దనుండి వచ్చి సన్యాసి వేషము వేసికొన్న స్థానమునకు వెళ్ళెను. అక్కడకు వెళ్ళిన తోడనే పూర్వపు వ్యక్తిత్వము తిరిగి వచ్చి మాసిన వసనభూషణాదులిచ్చెను. భస్మవేషము పరిత్యజించి తాను యథావిధిగ రాయమల్లుని వేషము గ్రహించెను.

తిమిరకాలచిహ్నము లింక నాకాశముపై నలుదిక్కుల బాగుగాఁ గాన్పించలేదు. కొంచెము కొంచెము వెలుతురు, కొంచెము కొంచెము చీకటియు నున్నది. రాయమల్లసాహెబు గుఱ్ఱముపై నెక్కి శరవేగముగ వెళ్ళుచుండెను. అరుణుడు తన పూర్ణజ్యోతి నాకాశముపైఁ బ్రకాశింప జేయకపూర్వమే యాయన యజయసింహుని యిల్లు చేరెను. ముంగలుండు వచ్చి వీధిద్వారము తెరచెను. నిశ్శబ్దముగా వెళ్ళి యాయన రోగియొక్క మంచము ప్రక్కను గూర్చుండెను. అజయసింహుఁ డనేక ప్రశ్నలు వేసెను. ఆయన వాటి కన్నిటికిని జవాబు చెప్పి తారయొక్క చరిత్ర నాద్యంతముగ జెప్పవలసిన దని యడిగెను. అజయసింహుఁడు చెప్పుట కారంభించెను. "తార యొక్క తండ్రి చాల యాస్తి సంపాదించి పెట్టి పరలోకగతుఁ డాయెను. ఆయనకుఁ దార యొక్కతియే కూఁతురు. ఆమె తప్ప నింకొక యుత్తరాధికారిగాని యుత్తరాధికారిణి గాని లేరు. తార యొక్క తండ్రి మృత్యుకాలమున నొక మరణశాసనము వ్రాసెను. అందులోఁ దార యొక్క పెండ్లియగునంతవఱకు విమాత సంరక్షకురాలుగా నుండునట్లును వివాహమైన తరువాత తార యాస్తి కంతకు నల్లుఁ డధికారి యగునట్లును వ్రాసియుండెను. అప్పుడు సవతితల్లికి [illegible] వందల రూపాయలు నెలకు భత్యముగా వచ్చునట్లేర్పాటు చేసెను. ఒకవేళ దురదృష్టముచేతఁ దార ముందే చనిపోవు నెడల విమాత

రొక్క కొడుకును దత్తతచేసికొనునట్లు నాయాస్తికి నా దత్తతపుత్రుఁ డధికారి యగునట్లు నప్పుడు నా మొకు నెలకు నయిదువందల రూపాయలు యావజ్జీవము ముట్టునట్లు నేర్పాటులు చేసెను.

"తారకు నయిదు సంవత్సరముల వయస్సున్నప్పుడు విమాత తారను కనపినతల్లికూఁతు రింటికిఁ బంపి యక్కడనుండి మాయచేసి యెక్కడికో పంపించి వేసినది. అక్కడి లోకులు పిల్లను జెరువులోఁ బడవేసి చంపి వేసినదని యన్నారు.

"తారతండ్రి నా పినతండ్రికొడుకు. మేమిద్దఱ మన్నదమ్ము లము. మొదట నిద్దఱము నయిష్టముగా నుండెడువారము. మా తండ్రులు భాగములు పంచుకొనలేదు. కాని తార తండ్రిమీఁద నేను వ్యాజ్యము వేసి నా భాగమును నేను పంపకము చేయించుకొన్నాను.

"తారతండ్రి వ్యవసాయమును, వాణిజ్యము చేసెడివాఁడు. నేను నా వృత్తులనే జేసెడువాఁడను. మూఁడు పురుషాంతములనుండి మే మావని చేయుచున్నాము. మా తాతల దగ్గఱనుండియు నొకరియొద్ద సేవకావృత్తి చేయుట మా కాచారము లేదు. అదృష్టముచేతఁ దార తండ్రి వ్యవసాయముచేతఁ జాల భాగ్యవంతుఁ డైనాఁడు. నా దురదృష్టముచేత నా సర్వస్వమును బోఁగొట్టుకొన్నాను. ఆయన చచ్చిపోవుటకుఁ గొంచెము ముందు మే మిద్దఱము మరల నిష్టుల మైనాము.

"తార చెఱువులోఁ బడి చచ్చిపోయిన దను వార్త విన్న తోడనే మృతదేహముఁ జూచుటకు నేను వెళ్ళినాను."

రాజ్యమ్మల్లు:—తారమృతదేహమా! మీ రేమి చెప్పుచున్నారు. తార బ్రతికియే యున్నదిగా!

అజయసింహస్వామి:—(నవ్వి) అవును; ఇది యుత్తమమాట కల్పించినారు! తరువాతఁ దెలిసినది. తార చావలేదు. తారవంటి పిల్ల యింక నొకతె చనిపోవ నది తారమృతదేహమే యని

విమాత యేడ్చినది. అంతటను తార చచ్చిపోయిన దనుకొనిరి. నేను తార నాట్టే చూడలేను. మృతదేహము చూచిన నేను సరిగా నానవాలు పట్టలేక పోతిని.

౧౨

పూర్వకథ

రాయమల్లు:—అటుతరువాత బాలికను మీ రెక్కడ కనుగొని నారు? ఆబాలిక తారయే యని మీ రెట్లు తెలిసికొనినారు?

అజయసింహుడు వృద్ధుడగు మంగళుని దిక్కు చూపించి 'తారపుట్టినప్పు డీమంగళుడు మా యన్నగారి యింట సేవకుడు' మా యన్నగారు జీవించి యున్నంత కాలము మంగళుడు తారను పెంచుచుండెడువాడు. మా యన్నగారు చనిపోయిన పిమ్మట వాని యిల్లు వదలిపెట్టి నాదగ్గఱ జేరినాడు. తార బుగ్గమీద చిన్నప్పు డొకటి రెండు పుట్టుమచ్చ లున్నవి. ఆ యానవాళ్లు మంగళునికి బాగుగ దెలియును. ఆ మచ్చలు చూచియే మంగళుడు తార నాన వాలు పట్టినాడు.

రాయమల్లు:—తార సవతితల్లి తార నేకారణముచే జంపి వేయుటకు ప్రయత్నము చేసినది?

అజయ:—అటుల జంపివేసిన యెడల నాయాస్తి యంతయు నామెయే యనుభవింప వచ్చు నని పేరున కెవ్వరినో దత్తపుత్రుని దీసి కొని యావజ్జీవము సుఖముగా స్వచ్ఛందముగా దిరుగ వచ్చును గదా!

రాయమల్లు:—ఎందుకు? నెలకు నయిదు వందల రూపాయలు భరణము వచ్చును గదా! దానితో సుఖముగా జీవనము చేయవచ్చునే!

అజయ:—అంతటితో నేమగును? లోభిత్వము చాలా పెద్దది.

అదిగాక యింటిలో నింక నొక వ్యక్తి యున్నాఁడు. వాని మూలమున నీచిక్కు లన్నియు వచ్చినవి. వారి సవతితల్లి చరిత్ర మంచిది కాదు. జగత్సింహుఁ డను నొక పురుషునితో నామెకు సంబంధము కలదు. వాని యాలోచన మూలమున నిది యంతయు జరిగినది. వాఁడిప్పు డొక రాజావలె నున్నాఁడు. ఆస్తియంతయు వాని దైనట్లిప్పుడై పోయినది. వాఁడు తార సవతితల్లినిఁ బెట్టుకొని సుఖముగాఁ గాలము గడపుచున్నాఁడు. ఆసంగతి యెవరికిని దెలియదు. వాఁడే యిప్పు డాస్తికి పార్త, కర్త విధాతయై యున్నాఁడు.

రాయమల్లు:—మీ కీసంగతి యంతయు నెట్లు తెలియ వచ్చెను ?

అజయు:—ఒక్క టొకటే చెప్పెదను. అంతయు వినినఁ దెలియఁ గలదు తొందర పడవలదు.

రాయమల్లు:—మంచిది, చెప్పుఁడు

అజయు:—మాయన్నగారు చనిపోయిన పిమ్మటఁ గొన్ని దినములకు దారను జంపి వేసినా రని యీవఱలోఁ జెప్పితిని గదా. తార చావలేదు. ఎక్కడకో యెవ్వరో యెత్తుకొని పోయినారని విన్నాము. మంగళుఁ డొకసారి సెలవు తీసికొని వాని యింటికి వెళ్ళినాఁడు. వాని దేశమునకు వెళ్ళుచుండగా నొకయూరిలో నొకచోట వాఁడు తార నానవాలు పట్టినాడు. వర్ధమానపురమున నొక గృహస్థుని యింట రాత్రి బసచేసినాఁడు. అక్కడ దారను మొట్ట మొదటఁ జూచి కొంచె మనుమానము పడినాఁడు. అందుమీఁద గృహయజమానుని మంగళుఁ డడిగెను. గృహ యజమానుఁడు వంగదేశీయుఁడు. అతని పేరు జనార్దన దత్తు. కాయస్థకులమునకుఁ జెందినగౌరవనీయుఁడు. ఆయన యిట్లు చెప్పెను.

"అనేకదినములక్రిందట మా యింటికి యొక పశ్చిమదేశస్థుఁ డొక రాజపుత్రుఁడీ బాలికను తీసికొని వచ్చి యొకరాత్రి మా యింట వసచేయుటకుఁ గోరినాఁడు. ఆ పెద్దమనుష్యున కిబ్బంది కలుగ దని నేను వస యిచ్చినాను. ఆపిల్ల నాసని చూచి నప్పుడు నా కెంతో ముచ్చటైనది. రాత్రి బయట పనుకొనుటకు మంచిస్థలము లేనందునఁ బిల్లకుఁ గష్టమని చెప్పి నేను బయట నున్న యొక గది తెఱచి వారల కిచ్చినాను. భోజనము చేసిన పిమ్మట నా రాజపుత్రుఁడు పిల్లను దీసికొని వెళ్ళి గదిలోఁ బండుకొన్నాఁడు. నేను ప్రతిదినము లోపలఁ బండుకొను నట్లే యారోజుకూడఁ బండు కొంటిని. మరునాఁ డుదయమున నేను నా సేవకులు నన్ను నిద్ర లేపి 'బాబూ పిల్ల యొక్కతె బయట గదిలో నేడ్చుచున్నది. వెంటఁ దీసికొని వచ్చిన వాఁడు పిల్లను వదలిపెట్టి యెక్కడకో వెళ్ళి పోయినాఁ డని చెప్పిరి. నేను తొందరపడి బయటకువచ్చి చూచినాను. నిజముగా రాజపుత్ర జాతీయుఁడు పిల్లను వదలిపెట్టి పాఱిపోయినాఁడు. తరువాత చాల వెదకించినాను కాని యాపురుషుఁడు కనఁబడలేదు. మంగళుఁడుఁ మాపిల్ల గృహయజమానుని మాటలన్నియు విని యాపిల్లయని యెఱిఁగించి నాఁడు. చాల దినములనుండియు నాయన పెంచినందువలన నాయనకుఁ బిల్లమీఁదఁ బ్రేమ యెక్కువ యయ్యెను. అందుచేత నాయన పిల్ల నిచ్చుటకు నొప్పుకొన లేదు. దానిమీఁద మంగళుఁ డుత్తరము వ్రాయఁగా నేఁబోయి వారిని బ్రతిమాలుకొని సంగతులను విశద పఱచి చెప్పి పిల్లను దీసికొని వచ్చినాను.

రాయమల్లు:—కారను దీసికొని వచ్చి మీరు కోర్టులో నీమె మా యన్నగారి కూఁతురని యెందుకు ఋజువు చేయలేదు?

అజయు:—కోర్టులో దావా వేసినాను. చాల కాలము వ్యాజ్యము కొఱకుఁ దిరిగి చివరకు నోడి పోయినాను.

రాయమల్లు:—ఎందుచేత ? ఋజావుచేయ లేకపోయినారా ?

అజయ:—చేయలేక పోయినాను. తార సవతితల్లి యాపిల్ల నెప్పుడు ను జూడ లేదని చెప్పినది. ఆమె పినతల్లికూతురిం రింటఁబ్రతికె ప్పిన రీతిఁ బిల్లను దేశాంతరములో దిగఁబెట్టుటకుఁ జేసిన యా యజరిగినది. ఆమెకూడవచ్చి యీపిల్ల నిదివఱకెన్నఁడు జూచిన జ్ఞాపకము లే దని సాక్ష్యము చెప్పినది. చెరువులోనుండి మృతదేహము వల వేసి తీసినమనుష్యులు లంచము దీసికొని యబద్ధము చెప్పినారు. చుట్టుప్రక్కలవారు కూడ లంచముగొని దొంగసాక్ష్యమిచ్చినారు. ఈకారణముల చేత నేను తార బ్రతి కియే యున్నదని గాని యీమె యధికారిణియనిగాని దృష్టాం తము గనుపఱచ లేకపోయితిని. వ్యాజ్యము మూడి పోయునందువల్ల నా కున్నకొంచెమాస్తికూడ విక్రయించి కర్చులకుఁ బెట్టి నాను. ఇన్నిరోజులును జాలఁ గష్టముమీఁద పిల్లను బెంచి పెద్దదానిని జేసితిని. భగవంతుఁనిదయయుండి కొన్నిదినములు బ్రతికినఁ దార సుఖపడ వచ్చును. నే నంతవఱకు బ్రతికిననా జన్మ సార్థక మగును.

౧౩
ఆశాసంచారము

రాయమల్లసాహేబు:—ఇప్పుడు మీ కేమి ప్రమాణమున్నదని తార యొక్క స్వత్వమును తిరిగి, ఋజావు చేయవలెనని యాలోచన;

అజయ:—కాకితములు దస్తావేజులు కాక యిప్పుడు మఱియు విష యము లున్నవి. వాని వలనఁ దారయొక్క యాస్తిని దిరిగి సంపాదించుట కంత కష్టము లేదని తోఁచు చున్నది.

రాయమల్లు:—చెప్పుఁడు.

అజయ:—నా మొదటి సాక్ష్యము మంగళసూత్ర. చిన్నప్ప దతఁను దానిని త్రెంచినాఁడు. ఇందుచేత నతని సాక్ష్యము కోర్టువా రంగీకరింప వచ్చును.

రాయమల్లు:—కోర్టువా రొప్పుకొన వచ్చును. లేక నొక వేళ నొప్పుకొనక పోవచ్చును. మంగళసూత్రము చిన్నప్పడు త్రెంచినాఁడని యిప్పటికిఁ గూడ నానవాలు పట్టగలఁడని చెప్పవాడము ఏ..ఉ చుట కిష్టము.

అజయ:— నా రెండవ దృష్టాంతము—మీరు చూచి చెప్పవచ్చును. ఈ చిత్ర మెవ్వరిది?

అని యడుగుచు నేనుఁగుదంతపు పెట్టెలో నుంచిన గ్రొక్కురా తనవు బొమ్మను దీసి రాయమల్లుని చేతిలోఁ బెట్టి ' ఈలోపమున్నారిని చెప్పుచు చూతి' మనెను. రాయమల్లుఁడా రూప పటమును జూచినంత మాత్రమునఁ దెలిసికొనఁ గల్గెను.

రాయమల్లు:— ఎందుకు? ఇది తార రూపపటము.

అజయ:— తిన్నఁగాఁ జూడుఁడు.

రాయమల్లు:— నేను తిన్నఁగానే చూచితిని. ఇది నిశ్చయముగాఁ దార రూపమే.

అజయ:— తార యీరూపపట మెన్నఁడును జూడలేదు.

రాయమల్లు:— ఏమందురు? ఇది తార పటముగాకపోయిన నెవ్వరి పటము?

అజయ:— మీరునన్ను దార నెట్లుకనుఁగొంటివని యడిగితిరి. కాని యిది తార; మాయన్నకుమార్తె యైనట్లొకనొక ప్రమాణము; రూపపటము మాయన్నగారి పెద్దభార్యది. తారయొక్క తల్లి రూపపటము. ఈపటమునుజూచి తార పటమని భ్రమ కలుగు చున్నది. ఇది చూచినఁ దార నానవాలుపట్టు టెంత?

రాయమల్లు:— కోర్టులో నీకేర్పడు మొత్తము గెలుచునో చెప్పఁజాలను.

అజయ:— మంచిది, ఈప్రమాణముకూడఁ గోర్టులోఁ బనికిరాక పోయిన మొదల మన ప్రయత్నము గెలుచుటకు సింక నొక కారణమున్నది. తారను దూరదేశము తీసికొని వెళ్ళిన జనార్దన శత్రుని యింట పనిచేసియున్నవాఁ డిప్పుడు దొరకినాఁడు. మంగళుఁడు చాల దూరము వెదకి యీతనిఁ గనుఁగొని వచ్చినాఁడు.

రాయమల్లు:— అతఁ డిప్పుడేమి చేసెద ననుచున్నాఁడు.

అజయ:— ఏమియుఁ జేసెద ననఁడు. డబ్బుకొఱకై పాపకృత్యము నకు సహాయము చేసినాఁడు. వాని కేమియు జగత్సింహుని యొద్దనుండి దొరకలేదు. చేసిన పాపమువలనఁ జాల కష్టములు సంభవించినవి. అందుమూలమునఁ గొంచెము ధర్మచింత కలిగి కోర్టులో నాకు సహాయము చేసెద ననుచున్నాఁడు.

రాయమల్లు:— ఆసాక్ష్యముచేతఁ గోర్టులో మన కేమియు విశేష లాభము లేదు. కాని వాని ద్వారమునఁ గార్య మారంభించుటకు వీలు కావచ్చు.

అజయ:— వాఁడు స్వయముగాఁ గోర్టుకు వచ్చి తన్నా కార్యమునకు నియోగించిన వారెవ్వరో చెప్పిన మొదల మనకుఁ గార్యము పొసఁగదా ?

రాయమల్లు:— పొసఁగదు దానితోను మనకార్యము కాదు. ఎందు కనఁగా, తార యిప్పుడు పెద్దదైనది. వాఁడు ప్రమాణముచేసి యీ బాలికనే వర్ధమానపురములో విడిచి వచ్చితి నని చెప్పఁ గలఁడా ?

అజయసింహుని యుత్సాహ మంతట శూన్యమయ్యెను. ఆయన ముఖము మీఁదఁ దేజస్సు నష్టమై పోయెను. అతఁడు హతాశుఁడై పడిపోయెను. అతిశయ విషాదస్వరముతో, అటులైనఁ దారయొక్క-

యాస్తిని దొంగిలి సంపాదించుటకు వీలు లేదా ? అనంగభాగ్యగారి యొక్క యాస్తికి నీవు [illegible] వ్రాసిన దేనా ?

రాయమల్లు:—అంత [illegible] పొందుట [illegible] లేదు. తారకాంత్ యొక్క దాస్తిని దొంగిలి సంపాదించవచ్చును.

అజయ:—నీవు చెప్పిన ప్రమాణములు [illegible] గదా, ఇక నెట్లా యాస్తి సంపాదింప వచ్చును ?

రాయమల్లు:—మీరు సంపాదించిన ప్రమాణముల వలన [illegible] నిగ్గులు [illegible] కాని నేనా [illegible] జేసి పెట్టెదను. ఆమాట మీరే గోడమీద వ్రాసికొనుడు. నా బొందిలో ప్రాణముండిన నీకు తారకయాస్తి నంతను నిశ్చయముగా సంపాదించి పెట్టెదను.

అజయ:—ఏ విధముగాఁ జేసెదరు ?

రాయమల్లు:—[illegible] మీకు నే [illegible] చెప్పను. [illegible] రోపాయము ఉన్నది. ఆ యుపాయము నే నెవ్వరికి ముందుగాఁ జెప్పను.

అజయ:—[illegible] మీరు [illegible] మీకును [illegible] పడెదరు. ఈ జగత్తులో [illegible] పొందని వారు లేరు. [illegible] యుద్దేశ [illegible] నంతో [illegible] పొంగి పొరలు చున్నది.

రాయమల్లు:—[illegible] గోవిందు [illegible] విఫల మనోరథుండను కాను. ఇంతవరకు [illegible] చేపట్టినది విడిపోలేదు.

అజయ:—మీరీ కార్యమును నిర్వహించెదరు ?

రాయమల్లు:—[illegible] తరువాత నీ కార్యమును జేపట్టెదను.

అజయ:—రఘునాథుని వ్యవహార మెప్పుడంత మొందును!

రాయమల్లు:—ఇంకపదినాళ్లు ౧౦ లలో.

అజయ:—రఘునాథుడు చాల భయంకరమైనవాడు. వీరాకేసరి రూపమున తలపెట్టించునో! వానిని సంపూర్ణముగ నశింపజేయ బ్రతుక నీగలవారి వారలు కూనీలు చేయువారుడు. మిమ్ములను కూనీ చేయగలవారు.

రాయమల్లు:—రఘునాథు చేతిలో జావా! బ్రహ్మ నాయకుడును నంత హీనస్థితి చావు వ్రాయలేదు. నేను చెప్పిన నా తుచ్ఛ రఘునాథుని చేతిలో జావ నన్ను జంపుట కంతకంటె సాహసము కావలెను.

ఇంతవఱకు సంభాషణ పూర్తిచేసి రాయమల్లు గోపాలుడును సెలవు దీసికొని గుఱ్ఱమునెక్కి పర్వత మార్గమున బ్రోక్కెను. రఘునాథుని దొంగలను వాని దళములో నాశనము చేయుటకని కావలసిన ప్రయత్నము లన్నియు నప్పటికే రెండుమాసముల నుండి యాయన యేర్పాటు చేయుచుండెను. అన్నియు నేటికి ఫలించి నట్లు నగుచుండెను. నాలుగవైపులను జుట్టుపట్టి దొంగలను పట్టుటకు పని చేయుచుండిరి. కొందరు మారువేషములతో నన్ని స్థలములందు తిరుగుచుండిరి. కొందరు వేషములతో రక్షకభటులు తిరుగుచుండిరి. కొంతమంది సాధువేషములలో దొంగలలో కలిసి యుండిరి. ఇంక నీ కార్యమును పూర్తి చేయుటయే యాయన పని.

౧౪

సాహససంచారము

రాయమల్లుగోపాలుని భయముచే రఘునాథుడు పర్వత ప్రదేశమున లోలోపల సమ్మతమై యున్న యుపత్యకమునను ఆశ్రయ

మేర్పఱచుకొనెను. దీనిపేరు రాజేశ్వరి యుపత్యకయని యీవఱకే చెప్పియున్నాను. దీనిలో దయ్యములు భూతములుండు నని యందరకును భయము! సాధారణ జనులు మొదలుకొని కొండవారలలో నీచజాతులవారి నుండి నెవ్వరు నిందులోనికి వెళ్ళరు. విశేషముగా నా ప్రదేశము దట్టమైన యడవితో నిండియుండును. కట్టెలు కొట్టుకొనే వాండ్రకుండను నింక నెవరైనను నక్కడకు వెళ్ళుట కావశ్యకము లేదు. రాజేశ్వరి యుపత్యకయందున నొక్కటేదారి. లోపలకు వెళ్ళను బయటకు వచ్చిన నాదారినే పోవలయును. దొంగలకు నా సంగతి తెలియును. సర్వత్రజనులలో నొక వృద్ధుండు యెనుబది యేండ్ల వయసుముసలి వాండ్రకు చిన్నతనములోనికి రాకపోకలకు నీజాడ యొకటి దాగియున్న దని తెలియును. కాని కాలక్రమేణ కష్టముగా నడవి పెరిగి కప్పుకొని పోయి చిహ్నములు యావత్తును మాసి గనబడుట లేదు. రామమల్లుం డీవృద్ధుని యొద్దనుండి యీమార్గమును తెలిసికొని దానిని బయటకుఁ దీయించవలెనని చాలకాలము వెదకినాఁడు, చాల దినములు తంటాలు పడిన తరువాత, దానిని గనుగొని మనుష్యులనుపెట్టి త్రోవ తీయించినాఁడు.

రాజేశ్వరి యుపత్యకయందును ప్రేతల యుపద్రవము కలదని యా ప్రదేశములోని బాల, వృద్ధ, వనితా, జనముల కందఱకు నభిప్రాయము. ఆ ప్రేతభీతి దొంగలకు లేదని సరిపెట్టి కొమ్మఅను వారని రామమల్లు గోవిందునకు తెలియును. దొంగలును ప్రేత లని పేరు పొందుట వలన నిర్భయముగా నందు వాసము చేయుచున్నారు. వారియొక్క యత్యాచారము వలన నచ్చటి ప్రదేశములోని నివాసులు చాల మనోవ్యాకులత నొందియుండిరి. అందుచేత సందఱును రాజేశ్వరి యుపత్యకయందు చాల దయ్యము లున్నవని చెప్పుకొనుచుందురు.

రఘునాథుఁడు చేయని పాపకార్యము లేదు. తలఁచని పాపకార్యము లంతకంటె లేవు. రాజేశ్వరి యుపత్యకలోఁ జేరిన తరువాత నంతకంటె నెక్కువగాఁ బాపాచారము నడిపించుచుండెను. రఘునాథుఁడు చెప్పిన కార్యములను నిర్వహించుటకై యతని యనుచరు లెవ్వరును వెనుకంజ వేయరు. హత్యలు, దొంగతనములు, దారులు గొట్టుట మొదలైన పాపకార్యములందు వారు సుశిక్షితులు.

పైఁ జెప్పిన యుపత్యకమును జేరిన రెండవనాఁడు శిబిరములను నిర్మించిరి. ఆశిబిరములందు వారు స్థావరముగ నివసించిన తరువాత రఘునాథుఁ డొకనాఁడు సూర్యుఁడు నాలుగు బారలు తారయొక్క శిబిరమునకు వచ్చియుండెను. కొండల మీఁద శిబిరమును వదలిపెట్టిన తరువాత నింతవఱకును రఘునాథుఁడు తారతో నొక్కసారియు మాటలాడలేదు.

తారకెవ్వరును దిక్కు లేరు. మందభాగ్యురాలై దొంగలచేఁ జిక్కినది. సరళబాలిక యేదారి యేమియు నెఱుఁగదు. తప్పించుకొను నాశ నిరాశయై యుండుచున్నది. రఘునాథుఁ డాశిబిరమును బ్రవేశించినంతమాత్రముననే హృదయము విపరీతభయముతో సంచరింపఁ దొడంగెను. ఆమెహృదయమునందు నాశ కొక్కఁడును నందు లేదు. మాయగాండ్రు; దయాశూన్యులు; రాక్షసపిశాచలక్షణములు గలవారు; అట్టిదుర్జనులచేతఁ బడినది. అట్టివారినుండి రక్షింపఁగల పరిత్రాణసింహుఁ డొక్కఁడును గూడ సంకీర్తితుఁ డైనాఁడు. వానిని గూర్చి యేవార్తయును రాలేదయ్యె. ఎంతకాల మాతనికొఱకు నిరీక్షింపఁదగును. మహాశూరుఁడైన రాజమల్లుఁడు రఘునాథుని మోసములోఁ బడి యీలోకమును బరిత్యజించి పోయెనా! అని నానావిధముగఁ దారయొక్క యాలోచన పరిపరివిధములఁ బోయెను.

రఘునాథుని యసహ్యమైన చేష్టలున్నవి! ముఖమునందు

నవ్వో నవ్వుటయే లేదు. స్వరము కఠోరమయ్యెను. మాటకర్కశమాయెను. దృష్టి భీషణ మాయెను. ఇఁక నాతనివంకకు నేమియు నష్టము లేదని యాతని నమ్మకము. విఘ్న మగునని చింత లేదు. భయము లేదు. అట్టి భావముతో రఘునాథుఁడు 'తారా! యొక గ్రోవిలోనికి వచ్చుటకుఁ జాల కష్టముగా నున్నదా?' అని యడిగెను. క్రోధకషాయితలోచనయై దేహము కంపింపఁ గనుబొమలు ముడిచి తార— 'ఓరీ పాతకీ! నరహంతకా! నీవు మఱల నాయింటికి వచ్చితివిరా?' అని యఱచెను.

రఘు:— నేను నరహంతకుఁడనా?

తార:— కాక యేమి?

రఘు:— నే నెవరి నైనఁ జంపుచుండఁగ నీవు చూచితివా?

తార:— ప్రతాపునిఁ జంపలేదా?

రఘు:— అందుకు నాదోష మేమున్నది? వానితో నాదళములోని వారికిఁ జాలమందికిఁ బడదు. ప్రతివారితోను వాఁడు విరోధము పెట్టుకొన్నాఁడు. ఎవరితోనో జగడము పెట్టుకొన్నాఁడు. ఆకోపముమీఁద నెవరో వానిని జంపివేసినారు.

తార:— రాక్షసా! ఈమాట చెప్పి నన్నుమరిపించెదవా. నే నీమాటల చేత మోసపోవుదానను గాను నామనస్సు నాకే సాక్షి.

ఇఁక రఘునాథుఁడు సహింపలేక పోయినాఁడు. గుండెలు వేగముగాఁ గొట్టుకొనెను. నాళములలో రక్తము విసురుగాఁ బ్రవహించెను. కోపముతో రఘునాథుఁ డిట్లు పలికెను. 'తారా! వినుము నీ వెన్నిమాట లన్నను నేను పడి యూరకున్నాను. ఇఁక నూరకొనను. నిన్నుఁ గామించి యున్నాను. నేటితో మనచిన్ననాటివివాద మంతము కాఁగలదు. నన్నవమానించిన యవమానమునకు నేఁడు ప్రతిశోధన చేయుచున్నాను.'

తార మొదలి రక్తము నీరయి పోవుచుండెను. మృత్యు

దేవతయొక్క భీషణచ్ఛాయ యామమువంటి తాండవమాడఁ జొచ్చెను. రఘునాథునకిఁ గొంచెము మూర్ఛవచ్చె, చింతయు మనస్సునట్లు గాన్పించినఁ దార కొంచెముగా ధైర్యముగా నుండెడిదే; ఇటు నీవైన ననుకూల సమయము రాఁగల దని తలపెట్టుకొనెడిదే. కాని రఘునాథుని యం దేమియును చింత కాన్పించలేదు; ఆలోచనయుఁ గాన్పించలేదు. అతనియందు దేహమాత్రమును నరనము కాన్పించలేదు. ఆఁడుదే కఠిన వచనములు విని యా మందయాశలు మొదలంటఁ బెఱుకఁగొని పోయెను.

తార:—రఘూ! నీ కిప్పటికైనఁ జ్ఞా పున్నదా! ఆమాట నీ వెప్పుడైన నాలోచించితివా!

రఘు:—లేదు.

తార:—ఏమి నీకుఁ జావే లేదా! నీ వెల్లకాలము నిల్చి యుండెదవా!

రఘు:—ఔ. చెడను. నాకిప్పటికిని చావు లేదు. నేను యుగాంతరమువఱకు శాశ్వతముగా బ్రతికి యుండెదను. ఆసంగతితో నీకిప్పుడేమి పని!

తార:—మంచిది. నా కంతయు నర్థమైనది. నన్నిందు కింత బాధ పెట్టుట కుద్యుక్తుఁడ వైతివి!

రఘు:—నీ మీఁద నాకు జాల ప్రేమ యున్నదని.

తార:—దీనికే నీ ప్రేమ ఈవిధముగా బందినిగాఁ జేసి, అబలను అసహాయును, సర్వనాశముచేయుట ప్రేమయొక్క లక్షణమా!

రఘు:—నాకు నీయెడలఁ బ్రేమ యున్నదని ప్రమాణము చూపించెదను. నే చెప్పెడు మాట వినుము.

తార:—నేను నీమాట లేమియును వినను. నన్ను మా యింటికిఁ బంపుము. నా ముదుసలి తండ్రి రోగశయ్యదగ్గఱ కొక్కసారి పంపుము.

రఘు:—నే నీదినమున నిన్ను యథావిధిగ పరిణయమై నా ప్రేమను జూపించెదను. ఈసాయంత్రమే పెండ్లి.

తారకండ్లు నీరు చూచి ధృఢపరిపూర్ణస్వరముతో 'నిన్నంటికిని గాదు—ఎన్నటికిని గాదు,' అని చెప్పెను.

రఘు:—నిశ్చయము; నిశ్చయము; ముమ్మాటికిని నిశ్చయము; ఈ రాత్రియే నన్ను నీవు భర్తగా స్వీకరించెదవు. సూర్యచంద్రుల గతులు తప్పినఁ దప్పవచ్చుఁ గాని నామాట తప్పదు. ఒక్క క్షణమాత్ర మాలస్యము కాదు.

తార:—అంతవఱకు నా ప్రాణ ముండునో లేదో సందేహము. నీ చేతులలోనుండి తప్పించుకొనుట కే యుపాయమును లేని యెడల నాత్మహత్య చేసెదను.

రఘు:—నీ యాత్మహత్యకు వీలులేకుండ గాపుబెట్టి యుండెదను. దాని జాగ్రత్త నేను చూచెదను. నీవు నా భార్యవైన తరువాత నిన్ను రక్షించు భారము నాకుఁ బూర్తిగాఁ గలుగు.

తార:—రఘునాథా! నిన్ను వేడుచున్నాను. నీపాపపు కోరిక యెన్నటికిని సఫలము కానేరదు. భగవంతుఁడు నన్ను రక్షించును.

రఘు:—నీ భగవంతునిపై నాకు నమ్మకము లేదు. మనుష్యుని కేమి చేతఁ గాదు! ఎక్కడివాఁడు నీ భగవంతుఁడు నిన్ను రక్షింపఁ జాలఁడు. ఇక్కడ నున్న గనుఁబడు మనుష్యులందఱును నాకు వశులు. నే నిక్కడ రాజును, ఏమి తలఁచుకొనిన పని చేయఁగలను.

తార:—నీవు స్వప్నములోఁ గూడఁ దలంచని రీతిని నాకు రక్షణ కలుగును. అచిరముగానే నీకు సర్వనాశ మగును.

రఘు:—తారా! నీ వాశ పెట్టుకొన్న ప్రతాపుఁ డిక లేఁడు. నీ యాశలన్నియు నా ద్రోహి దేహముతోనే యంతరించినవి. నిశ్చయముగా వారికి నల్గడిక్కుల నంధకారము కాన్పింప

నారంభించెను. నిస్సహాయయగు బాలికకు సహాయమిచ్చి యుత్సాహ మిచ్చువా రెవరున్నారు? యిప్పుడే భీషణాకారముతో నామెకు దోడ్పడ వలెను. ఈ యవస్థలో నెవరి యండ పట్టుకొని యామె నిలువగలదు? ఎవ రా దుర్భాగ్యురాలిని రక్షించెదరు? యీ భయంకరపాపాత్ముని నరహంతకుని చేతులనుండి యీదుఃఖాకులయగు పుత్ర బాలిక నెవరు రక్షించెదరు? రఘునాథుని ముఖము చూచి వాని మాటలన్నియును వినినతరువాత నీ యాలోచనలన్నియును మన స్సున బుట్టినవి ఈవిపత్తును నిట్లని తార నిశ్చయమును చేసికొనెను 'రాయమల్లసాహేబు వచ్చి రక్షించినట్లయితే జీవించుట లేకపోయి నచోఁ జావే; కాని రఘునాథుని పత్నినగుట పట్టదు.' అని యామె ప్రతిజ్ఞ పట్టెను.

రఘు—తారా! ఇక నాలోచన చేసిన లాభములేదు. బుద్ధి తెచ్చుకొనుట కింకను గాల మున్నది. ఇంకను నీయెడల నేను బలాత్కార ముపయోగింప లేను.

తార యేప్రత్యుత్తర మియ్యకపూర్వమే దూరమునుండి వస్త్యల యాల వినఁబడెను. రఘునాథుఁడు విని తొందరవలన "బయట నెవ్వరో నన్నుఁ బిలుచు చున్నారు. నీ కింకను మంచిబుద్ధి పుట్టుటకుఁ గాలము చాల లేదు నే వెళ్ళుచున్నాను. సాధ్యమైనంతశీఘ్రముగా వచ్చెదను. ఈలోపుగా నీమనస్సు స్థిరము చేసికొనుము. నేను బలాత్కారము చేయవలసిన యవసరము లేకుండఁ జేయుటకు సిద్ధముగా నుండుము" మని చెప్పి వెడలిపోయెను.

చాలసేపు తార యనేకరీతులఁ జింతించెను. తన నుత్సాహము చేసి యాశను గల్పించిన ప్రతాపుఁడు రఘునాథుని భీషణ చక్రాంత మున నకాలమృత్యువు వాతఁ బడెనేమో. ఇంక నెవ్వరు నన్ను విపత్తు నుండి రక్షించెదరు? యెవ్వరా రఘునాథుని కఠోరహస్తములనుండి

రక్షించెదరు !

తార బట్టను ముఖము మీఁద గప్పుకొని యేడువ నారంభించెను. ఒక్కసారి యామె పెంపుడుతండ్రి జయసింహుని దుర్దశను గూర్చి తలఁచుకొనెను. వానితో గలసియున్న వాని యాసన్నమరణము తలంపునకు వచ్చెను. పూర్వకాలపు సుఖదినములు, ప్రస్తుతకాలపు దుఃఖదినములు దృష్టిగోచరమయ్యెను. బాల్యకాలపు సంగతు లన్నియు నొక్క టొకటే మనస్సులో మెలఁకొని లేఁచి వచ్చుచుండెను. శైశవకాలములో నారఘునాథుని యాదరము వాసితో నాటి యల్లరి వానితో బఱుగులు, వానితో సంభాషణ యన్నియు స్మృతిపథమునఁ గనఁబడు చుండెను. అటు తరువాత నేమి తోఁచినదో తార లేఁచి నిలువఁబడెను. తన రవికెలోనుండి యొకవాడి యైనకత్తి నొక్కదానిని బయటకుఁ దీసెను. ఆత్మహత్య చేసికొనుటకు సిద్ధమయ్యెను. తనలోఁ దాఇట్లు చెప్పుకొనెను. "ఇంక నేఁదుకుఁ గాలవిలంబనము ! నాజీవనరక్ష కింక నేమి యాశయున్నది ? నాకు రఘునాథుఁడు పతి యగుటకంటె మరణమే మేలు" తార తన వక్షస్థలమును గుఱిపెట్టి కత్తిని గట్టిగాఁ బట్టుకొని పొడుచుకొనఁ బోయెను. కాని తక్షణమే యెవ్వరో వెనుకనుండి యాకత్తిని నామె చేతినుండి యెగుఁగొట్టివేసిరి.

వెనుకనుండి యీమాటలు గూడ వినఁబడెను. 'నిదానించుము ఆత్మహత్య చేసికొనవద్దు.'

విస్మితయై తార వెనుకకుఁదిరిగి చూచెను. వెనుక శిబిరము యొక్క తెర నెవ్వరో కొంచెమెత్తి యామె వంకకు రెప్పవాల్పక కొంచెమునేపు చూచుచుండిరి.

తార:—మీ రెవరు నాపని కెందు కడ్డము వచ్చెదరు ?

అతఁడు బయటనుండి గంభీరస్వరముతో 'నీవు చాలఁ జపల

బాలికవు ఏల భయపడెదవు—రఘునాథుఁడు నీ తలవెండ్రుకల నైన ముట్టఁజాలఁడు' అనెను.

అంతమాత్రము పలికి యామనుష్యుఁ డంతర్హితుఁ డయ్యెను. తారయేమియుఁదోఁచక యచ్చటనే కూర్చుండి యుండెను.

౧౫

తారయొక్క సహాయకుఁడు.

మంద భాగ్యురాలగు తార విపత్సముద్రమునందుఁబడి యనేక విధములఁ గొట్టుకొను చున్నది. ఆమె కూపిరి సలుపుట లేదు. హితాహితంబులు తెలియ రాదయ్యె. చాలసేపు నానా ప్రకారముల నామె చింతింపఁ దొడంగెను. కాని యే యుపాయంబును నిశ్చయముగా తోఁచదయ్యె. ఎన్ని సారులు నిరుత్సాహురాలై ప్రాణంబులు పరిత్యజింపఁ జింతించినను నెవ్వరో యొక్కరువచ్చి యుత్సాహంబుపుట్టొల్పి మరల ప్రాణంబులపై నాశ పుట్టించు చున్నారే. ఆమె తనలోఁ దానిట్లు వితర్కింపఁ దొడంగెను. 'నన్నెవ్వ రీ యాపదనుండి యుద్ధరించెదరు ? నాకెందుకీ దుఃఖము. నాకేమి యాశయున్నదని చావునకు నాహృదయంబున సాహసంబు గుదురకున్నది.'

ఎవ్వరో వెనుకనుండి మరలనొక్కసారి, "నీకెందు కీభయము ! నిన్ను రక్షించుటకు నలుదిక్కులను మనుష్యులు కాచియున్నారు. నిన్నవమానించుట కేరితరము!,

తార వెనుకకుఁ దిరిగి చూచెను. పూర్వము వలెనే శిబిరపు తెరను ప్రక్క కొత్తిగించి వెనుకటి మనుష్యుఁడే యామెకు ధైర్యము చెప్పుచుండెను.

తార యాతనితో నిట్లుపలికెను:—"మీరెవ్వరోగాని నేనెంత

యాపదలో నుంటినో గ్రహించినట్లు తోఁచదు. ఇట్టి నిస్సహాయావస్థలో రఘునాథుని చేతులలోనుండి నన్నెవ్వ రుద్ధరించెదరు ? ఈ విపత్తులో నాకు సహాయపడువా రెవ్వరు ?"

జవాబు:—నీకిప్పు డే యాపదయును లేదు.

తార:—మీ రెవ్వరు ?

జవాబు:—నే నెవ్వరైన నేమి ? నీ శ్రేయోభిలాషిని.

తార:—మీరు నాకు సహాయము చేయఁగలరా ? నన్నీ యాపదనుండి రక్షింపఁ గలరా ?

జవాబు:—తప్పక చేయఁగలను. లేకున్న నే నిక్కడ నేల వేచి యుందును? నీ కే భయమును లేదు. నిశ్చింతతో నుండుము. నీ యాపద కంటె రఘునాథుని యాపద మూఁడినదని నీవు తలంపుము

తార:—ఈ దొంగలమధ్య ప్రతాపసింహుఁ డొక్కఁడని మీఁదనే నా కాశ యున్నది. అతఁ డిప్పుడు రఘునాథుని మాయా చక్రాంతమున నన్యాయముగా నకాలమరణము నొందినాఁడు. ఇంక నెవ్వరు నాకు దిక్కు ?

జవాబు:—అతఁకంటె నింక నెవ్వరును లేరా ?

తార:—అయిన దయమాలమున నే నంతవఱకును ప్రాణములను నిలుపఁ బెట్టుకొని యున్నాను.

జవాబు:—ఆయనగాక యింకను రక్షింప సముద్యుక్తులైనవారున్నారు.

తార:—ఎవరు ?

జవాబు:—ఎవరో తెలియఁ గలదు. కొంచె మోపికపట్టవలెను. ఇప్పుడే రఘునాథుఁడు తిరిగి రాఁగలఁడు. నీ భయము రఘునాథునికిఁ జూపింపవలదు. రఘునాథుని వలన భయపడవలసిన యగత్యము లేదు.

తార:— ఏమి వింతగానున్నది!

జవాబు:— వింత లేదు. తగిన సమయము వచ్చినపుడు తెలిసికొన వచ్చును.

తార:— రఘునాథుఁడు నాపై నేమైన దౌర్జన్యము చేసిన యెడల! వాఁడు నన్ను బలాత్కారము చేసినయెడల!

జవాబు:— వానికి సాధ్యమా! నీకేమియును భయము లేదు. నీకే మాత్రమును వాఁడు హానిసేయఁ జాలఁడు.

తార:— అటులైన నీవు నాక్షేమముఁ గోరువాఁడవుగాఁ గాన్పించెదవు. నీవు తప్పక యా దొంగవాని గూఢచారివి.

జవాబు:— కాదు. నీవు పొరబడుచున్నావు. నేను నీహితైషిని. నామాట నమ్ముము. రఘునాథుని కంటె బలవంతు లీదళమునఁ గలిసియున్నారు. నిన్నేమరక ప్రతి నిమేషమును గాంచియున్నారు. వాఁడేమి చెప్పిన నది చేయుము. వానిదినము లాసన్నమైనవి. వాఁడదుగో వచ్చుచున్నాఁడు.

తారముఖముఁ ద్రిప్పిచూఁడగనే తెరప్రక్కకుఁ ద్రోసి మాటలాడుచున్నవాఁడు తక్షణమే యంతర్హితుఁ డయ్యెను. తార తిరిగి వాని తట్టుచూఁడగా నాతఁడు కాన్పించలేదు. ఆమఱు నిముసముననే రఘునాథుఁడు వచ్చి యిట్లనియె— "తారా! రమ్ము. మన వివాహమున కన్నియు నాయత్తమైనవి. తిన్నఁగా వచ్చెదవా? లేక మోరిమిని బట్టుకొని పోవలయునా?

తార:— వద్దు. వద్దు. నేనే వచ్చెదను. నీవు నా యొడలిపై చేయి వేయవలదు.

౧౬

వివాహవిభ్రాంతి

రఘునాథుఁ డాశ్చర్యపడెను. తార తనంతటఁ దాను బలాత్కారములేకుండఁ దనలో వచ్చుటకు సమ్మతించునని యతఁడు కల

నైనఁ దలఁపలేదు. ఆమె యెన్ని విధముల బ్రతిమాలుకొనునో, యెన్ని ప్రకారముల సేయునో, యెంత గంద్రగోళము సేయునో, యని యతఁడనుకొనెను. కాని యాతఁడు రమ్మని పిల్చినఁ క్షణమాత్రమున నాతనితో బయలు దేరుట కామె యుద్యుక్తురాలయ్యెను. ఇట్లు సేయునని రఘునాథుఁ డెన్నఁడును నూహింపనైన లేదు.

రఘు:— ఇప్పుడు నీయవాస్తవస్థితిని దెలిసికొంటిని. నీకిప్పుడు బుద్ధి వచ్చినది కాదా తారా!

తార:— నేనిపుడు నీచేతులలో బడితిని. నానుదుటను వ్రాసినట్లగును. విధితోఁ బోరిన లాభమున్న దా!

రఘు:— ఆమాట చెప్పవద్దు. తారా నిన్ను నిజముగాఁ బ్రేమించితిని.

తార:— (తిరస్కార స్వరముతో) "నీకు నాపైఁ బ్రేమయా! నేను నీ ప్రేమను నిన్నుఁగూడఁ దిరస్కరించుచున్నాను.

రఘు:— తారా! నీవు నన్ను కారణముగఁ దిట్టుచున్నావు. నన్ను నీవు వివాహమాడిన సుఖింపఁ గలవు. నేను నీకు దగిన వరుఁడను.

తార యింక సహింపలేకపోయెను. కోపము పట్టఁజాలక కఠోర స్వరముతో "నీతో" వివాహమైన నాకు సుఖమా? ఛీ! ఛీ! నాకర్మము—నాకర్మము— ఈమాట యింక నొకసారి చెప్పకుము. నీయొడలంతయుఁ బాపంబుతో నిండి యున్నది. నీకత్తి కటారములు పాఱవేసి నీతుపాకిగుండు సామానులు బూడిదచేసి, నీ నరహంతక వ్యాపారము లన్నియు మఱచి, నీహృదయ కల్మషమును గడిగి కొని, నీ రక్తము నంతను బరిశుద్ధి చేసికొనఁ గల్గినను నీవు నా పతివగుటకు యోగ్యుఁ డవుకావు' అనెను.

రఘు:—(కొంచెము కోపమును బొంది) తారా! నీవు మరలఁ బెద్దపెద్ద మాట లెత్తుచున్నావు. నీ విషమయిన మాటల వలన నా యొడలు మండిపోవుచున్నది. మధ్యమధ్య నీవు నాకుఁ గోప

మును దెప్పించుచున్నావు. నీవింక నెవ్వరిని దూషించు చున్నావో యెఱింగి యున్నట్లు తోఁచదు. ఎవ్వరిఁ నీవిట్లు నిందించుచున్నావో యెవ్వరిఁ నీవింత తిరస్కరించుచున్నావో వాఁడే నీ కింక నొక్క గురగంటలో నీకు శాస్త్రప్రకారమునైన మగండు కాఁగలఁడు. ఇంక నీవు బాగోగుల వేని మాటలాడక నాతో దరమున్న.

తార యట్లే చేసెను. శక్తిధైర్యమును బూనెను. గుండె జాయిచేసికొనెను. చిట్టచివరకేమి చేయవలయునో మనస్సులో నామె స్థిరము చేసికొనెను. ఆమె మనస్సులో భయము లేదు. శోకము లేదు. తాననుసరింపఁదలఁచిన మార్గము నామె సరిచేసుకొని యుంచుకొనెను. దొంగల గుంపులో నెవ్వరో బలవంతుఁడు తన్ను రక్షింప నున్నాఁడని యామె విని యుండెను. అందుచే నామె యట్లు నమ్మకముతో నుండెను. ఆమె నిరాశనొందినప్పుడెల్ల తిరిగి యుత్సాహిత యగుచుండెను. తుదవరి యామె కట్టకడపటివఱకుఁ జూడ వలయునని ప్రతిజ్ఞ పట్టెను. “లగ్నకాలమునకు ముందైన వచ్చి తన్ను రక్షింపకుండినచోఁ జచ్చుట కామె కణుమాత్రమును భీతిలేదు. సంకోచము లేదు. ఆమె సంకల్పమదియే. అటులైన నింక దేనికి భయము! రఘునాథునికి భార్యయగుటకంటె నామె మృత్యువు నాలింగనము చేసికొనుట కెక్కువ సిద్ధము.

సముద్రతటతీరమునుండి రఘునాథునితోఁ దార వెలుపలికి నడచివచ్చెను. కొంతదూరమున నొక్క పెద్ద వృక్షముక్రిందఁ గొంతమంది జనులు నిలిచియున్నారు. తార వారిదిక్కు జూచెను. అక్కడ వివాహకార్యమున కుపయుక్తములగు సంభారములు సిద్ధమై యున్నవి. పురోహిత వేషమున నొకఁడొక పీటమీఁదఁ గూర్చుండి యుండెను.

తార యా ప్రయత్నములనెల్లఁ జూచుచుఁ జూచుచు ధీరస్వరం

తనతో గంభీరముగ రఘునాథుని వెంటబోయి యావృత్తాంతమంతయుం జూచిన దొంగలలో నొకడు కనుసన్న చేసి సైగచేసెను "భయము లేదని" తెలియజేసెను.

రఘునాథుడు తానుచేయి బట్టుకొనెను. ఆనవవృత్తి బాలిక యొక్క గుండెలెల్లం గంపించిపోయెను. అటుతరవాత నిద్దఱును బురోహితుని సమీపించిరి. వాడు వారిద్దఱిని వేఱు వేఱాసనములపై గూర్చుండబెట్టి మంత్రము చదువుట ప్రారంభించెను. అంతట హఠాత్తుగ నొకడు పురోహితుని ముందునకు వచ్చి "అరే జాగ్రత ! ఈ వివాహమెన్నటికిని జరుగగూడదు." అనెను.

ఆగంతుకుని ముఖమువైపు జూచిన రఘునాథుని సమస్తరక్తము నీరైపోయెను. కారణమేమి ? యాగంతుకుడు వీరభావమున నిర్భయుండై యెదుట నిలిచి వివాహమున కడ్డమయ్యెను. వీడు మఱి యెవ్వడునుగాడు. ప్రతాపుడే. రఘునాథుడు తన మాయోపాయమున జచ్చినాడని యనుకొనిన ప్రతాపుడు మరల నెట్లువచ్చెనో యని రఘునాథుడొకింత యాలోచించెను. ప్రతాపుని దయ్యము పగదీర్చుకొనవలయునని వచ్చెనా ? లేదు, ఆభ్రాంతిబడనక్కఱ లేదు. ఆతని రెండుచేతులందును రెండు పిస్తోళ్ళు బారై యుండెను. రఘునాథుని భ్రమ తత్క్షణమే తీరిపోయెను.

పురోహితవేషి యుద్ధత భావమున నిట్లు ప్రశ్నించెను 'నీవెవడవు ? ఈశుభకార్యమున కడ్డమువచ్చెద వేల ?'

ప్రతాపుడా పురోహితుని రొమ్ము మీదికి బారువెట్టి పిస్తోలు గాల్చుటకు సిద్ధమయ్యెను. మఱియు నతడు దంభముగా నిట్లు పలికెను. "నే నెవ్వడనైననేమి ? నీకావంగతి యవసరము లేదు. ఇంక నొక్క యడుగు ముందునకు వేసితివేని, ఇంక నొక్కమాట మాటాడితివేని నీ యాయువు మూడినదని తెలిసికొనుము."

రఘునాథుఁ డా పనుమానమున జేబులోపలనుండి పిస్తోలు తీయుట కుద్యుక్తుఁడయ్యెను. అంతట నస్సాకేమముగ నున్న వ్యక్తి యొకఁడు వాని ముఖమునకు గుఱిపెట్టి పిస్తోలును నిలిపెను. రఘునాథుఁడు తెల్లఁబోయెను. ఒడలెల్లఁ గంపింపఁ బోడంగెను. తన యనుచరులలో నిదివఱకుఁ గలనైన శత్రువులని యెంచనివార లయితము ప్రతాపుఁడు ప్రత్యక్షమైనంత మాత్రమున విరుద్ధభావము నవలంబించిరి. అందునఁ బెక్కమంది చేతులలో నొక్కొక్క పిస్తోలున్నది. 'ఎంత మోసపోతి' నని యతఁడు చింతించెను. తన యనుచరులని యనుకొన్న వారందఱును దనయెడల పేక వైరదీక్షతోనుండి యుండిరని యతఁడు తలఁచెను. ఇన్ని దినములనుండి రఘునాథుని మనస్సునఁ గాపురమున్న యాశా, విశ్వాస, ఉత్సాహము లొక్క మాఱుగాఁ బటాపంచలై పోయెను. వాని యుద్యమము భంగమై పోయెను. ప్రాణ రక్షణార్థమై కట్టకడపటి ప్రయత్నము చేయవలయు నని రఘునాథునికిఁ దోఁచెను. కాని దస్యులలో నొక్కఁడు "జాగ్రత! వెంట్రుక వాసికూడఁ గదలఁ గూడదు." అనెను.

రఘునాథుఁ డాతని వంకఁ జూచెను. తాను ప్రతాపునిఁ జంపు మని నియోగించినవాఁడే వాఁడు. వాఁ డావిధముగాఁ బిస్తోలు నెత్తిపెట్టి యుండుటను జూచి ప్రతాపుఁడు చావలేదు. ఈప్రతాపుఁడు నిజమైన ప్రతాపుఁడే యని తెలిసికొనెను.

ప్రతా:—రఘునాథా, యింకను నీవెంతకు స్వార్థముగాఁ గష్టపడెదవు! నీదినములు దగ్గఱకు వచ్చినవి. నీకింకను దోఁయరాదా!

చూచుచుండఁగనే యెక్కడ నుండియో ముప్పది నలుబది మంది యాయుధ పాణులగు భటులు వచ్చి చుట్టుముట్టిరి. రఘునాథుఁడు నిరాశనొంది భగ్నకంఠముతో నిట్లు ప్రశ్నించెను. 'దీనియర్థమేమి! మీరందఱును గలిసి నన్నుఁ బట్టుకొని బాధించెదరా! మీ

రండబును నాశత్రువులా ?'

ప్రతాపుఁ డాతని గంభీరపూర్ణ ప్రశ్న నేమియును లక్ష్యము సేయక "ఎవ్వఁడైన నింక కదలిన యెడల వాని ప్రాణములు నిలువవు ప్రతి మనుష్యుఁడును దనంతటఁ దానే మాకు లోఁబడిన కీడేమి యును జరుగదు. ఎవ్వఁడైన మాకు విరోధముగ నిలువఁబడిన యెడల వాని జీవిత మింతటితోనే యంతము జాగ్రత! సావధానముగ వినుఁడు. మీలో నెవరియొద్ద నాయుధము లున్నవో వారు వానిఁ గ్రిందఁ బెట్టి నాయెదుర నిలువఁబడుఁడు."

ప్రతాపునియొక్క చేసన్న ననుసరించి భటులు దొంగలందఱికిని చేతులకు సంకెలలఁ దగిలించిరి.

రఘునాథుఁడు ప్రాణము వోవు వానివలెఁ గీచుగొంతుకతో "ఏమీ! ఎదిరించకుండఁ బోరాడకుండ గొఱ్ఱెపిల్లలవలెఁ బట్టుపడ దగా! అది యెన్నటికిని జరుగనేరదు."

ప్రతా:—నీ వితరులనుగూర్చి యోజించ నక్కఱలేదు నీదీపములోనీవు చమురు పోసికొనుము. నీ ప్రాణమును నీవు చూచుకొనుము.

ఏ కష్టమును లేకుండ నందఱును బట్టువడిరి. అందఱి చేతుల కును సంకెలలు పడెను. ఎవ్వరును నోరెత్తియైన మాటలాడుటకు ధైర్యము సేయలేదు. ప్రతాపుఁడప్పుడు రఘునాథుని యొద్దకువచ్చి 'రఘునాథా! నీ వనేక పర్యాయములు నాకొఱకు వెదకితివి గాని నేను గనఁబడ లేదు ఇప్పుడు నేనే స్వయముగా నీయొద్దకు వచ్చితిని' అనెను.

రఘునాథుఁడు విస్మితుఁడై 'నీవెవ్వఁడ' వని యడిగెను.

ప్రతా:—రాయమల్లు గోవింద సర్దారని చెప్పిన నీకు సంతుష్టిగా నుండునా ?

రాయమల్లుని పేరు వినఁగానే దొంగ లందఱును భయ

విహ్వాలులైరి.

రాయమల్లగోవిందుఁ డనేకసమయములందు ననేక కార్యము
లను జేసి యున్నాఁడు. అనేకాశ్చర్యకృత్యములను లోకసి సుఖమున
సఫలంబులైనవి. దొరతనమువారు రాయని జేసిన సాహసకార్యముల
ననేక విధముల నగ్గడించి యున్నారు. నేఁడితఁడు చేసిన పని నిరీక్షకు
లలోనైనఁ జేయఁ గలుగదు. ఒక్కఁడు కాదు; ఇద్దఱు కాదు;
దొంగలగుంపునంతను నొక్కసారిగా బంధనము చేయుట సామాన్య
విషయము కాదు; సామాన్యశ్లాఘాపాత్రమైనది కాదు; సామాన్య
పరాక్రమమైనవిషయము కాదు; ప్రత్యుపకార భయములేని వారిని,
మాటలాడుచు మాటలాడుచు ప్రాణములను గొనిపోయి ధనమును
గొల్లగొట్టి, పండిన కొండలను యాపదలకు కష్టములకు గురిసల్పించు
కొనఁగలవారిని రాత్రిసమయములందు ఇండ్లలోనికి చొచ్చి పట్ట
ణములోఁ బ్రవేశించి ధనరత్నములను దోఁచుకొని పోఁగల వారిని,
మృత్యువునకు వెఱవక యుండి హత్యలు చేసికొనువారిని, మృత్యువు
నవ్వుచు యమధర్మరాజు నెదుటికిఁ బోఁగల వారిని. ఒక్కసారి
యొక్క గుంపుగా నూరక జడిసికొని హస్తగతముఁ జేసికొని బందీలుగా
రాయమల్లగోవిందుఁడు పట్టుకొనెను. ఇట్టికార్యములు చేయుటకు వాని
యింక నెవరు సమర్థులు ?

౧౭

సింహకబళము

ఇక్కడ నిది వఱకు జరిగిన రెండు మూఁడు సంగతులు చెప్ప
వలసియున్నది. రాయమల్ల సాహెబు విడవలకు గాఁబోవు రెండు నెల
త్వరములనుండి రఘునాథుఁడు దొంగల గుంపును తానావత్తును నొక్క
సారి పట్టుకొనవలయు నని ప్రయత్నము చేయుచున్నాఁడు. నెమ్మది

నెమ్మదిగా నాతఁడు తన కార్యసాధన చేయుచున్నాఁడు. అంతకుఁ బూర్వమే సమర్థులగు ననేకరక్షకోద్యోగస్థులీపనిమీఁద పరాజితులైరి. కాని యెట్టివారును కృతకార్యులు కాలేదు. ఆ ప్రాంతమునఁ గొందఱు తిరిగి యుద్ధమున ... నసలేదు. వారు దొంగల చేతులలోఁ జచ్చిరని సాధారణముగాఁ బ్రజలకు విశ్వాసము.

ఈరకముగా ఘని దొంగలదళము గాఢావస్థ మూఁడు వేలమంది ... యందఱకు నాతఁడు నాయకుఁడు. ఈతని దళము నానా కార్యములందు నానావిధములగు విస్తరించియున్నది. ఎక్కువనేక స్థలములందు ... సుందిరి, వేఱువేఱు కార్యములందు భిన్నభిన్న స్థలములందు ... సంచారము ... చేయుచుండిరి.

ఇప్పుడు ... సర్వత్ర ... డిటెక్టివు ... సరయుచుండెను. వేఱు వేఱు స్థానముల భిన్న భిన్న ... వేషములు ... రక్షకులను శిక్షింపఁ జేసి యీ ... ... నిర్ణయించెను. ... ... దేశము ... యున్నారని ... ... సహాయము ... యుదురనియు నిశ్చయించుచుండెను.

కాని దోపిడికిఁ బంపించినదళము తిరిగి రాకపోవుటం జూచియాతని మనస్సులోఁ గొంచెము సందేహము మాత్రము కలుగుచుండెను. కాని నాయకుఁడు ... కార్యమునకై ... దేశము విడచియుండి రేమో యని మనస్సునకు సమాధాన మొనర్చుచు చెప్పుకొనుచుండెను. కాని యిట్టి ... తెలిసి ... తెలియక ... వారందఱును ప్రభుత్వపు వేషము వేసికొని దొంగలగుంపులోఁ గలిసియున్నారని ... నాయకునకుఁ దెలియని సమాచారము లేదు. ఎక్కడైన నెక్కడ నైన నొకదళము దోపిడిమీఁద ... దోడన్న యాతఁడు

సంగతిని దెలిసికొని వారికంటె నెక్కువ మనుష్యుల నాయన త్వరగా గూర్చు కొని యాదొంగలను బట్టుకొని కోర్టులో సాక్షిబులు జవాబులన్నియుఁ జేసి వారిని కారాగార బద్ధులను జేయుచుండువాడు. ఇంతేకాక మార్గమధ్యమున సత్రశాలల నిద్రబోవు చిన్నచిన్న దొంగల గుంపులను బట్టుకొను చుండెడువాడు. ఈవిధముగా రఘునాథుని యను చరులు తగ్గిపోవు చుండిరి ఈసంగతి రఘునాథునికిఁ దెలియుట లేదు.

రాయమల్లుఁడు దొంగలవలెఁ గర్కశస్వరముతో సఱపఁగలఁడు మాటలాడఁ గలఁడు. వారిమోట మాటలు, సైగలు, రహస్య సంకేతములు, అన్నియు నాయనకుఁ దెలియును. ఇందుచేతనే యనేకులకు సందేహములు కలిగినను వానినుండి యాతఁడు తప్పించుకొనెను దొంగలెంత తీక్షబుద్ధి గలవారైనను నాయనను గనుగొనలేక పోయిరి. రఘునాథుని యనుచరుల నొక్కరొకరినే యాతఁడు తొలగించి తన భటులతో వారిస్థానములను బూర్తి చేయుచుండెను. ఆతఁడు హఠాత్తుగా నేపనియుఁ జేయఁడు. నాలుగు వైపులను తగిన కట్టుదిట్టము చేసికొని, తన బలమును నెదిరి బలమును బాగుగ యోజించి కార్య నిర్వహణము చేయును. ఇందుచేత నెన్ని విఘ్నములు వచ్చినను, ఎన్ని యాపత్తులు వచ్చినను, ప్రాణముపోవు ప్రమాదము వచ్చిన నతఁడు దాటుకొని రాఁగలఁడు.

ఇట్టి సంకటావస్థయందుండియు రాయమల్లసాహెబు తార యొక్క సంగతి నొక్కింతయు మఱువలేదు. తార కేమైన నాపద తటస్థించిన యెడలఁ బ్రాణమునైనఁ గోల్పోయి యామెను రక్షింప వలసినదని యాయన తన మనుష్యుల కాజ్ఞాపించెను. తార కష్టమై నప్పుడు బలమునైన నుపయోగించి యామెను రక్షింపఁగల నని యాయన తెలిసికొని యుండెను. కాని తన్ను ముందుగాఁ దెలియఁ జేసిన యెడల నిన్ని దినముల నుండియుఁ జేయుచున్న ప్రయత్నము

విఫలమై పోవు నని యితని యుద్దేశము. అంతియగాక రఘునాధుఁడు పాతిపోఁ గలఁడు. ఈ భయముచేత నతఁడింత పర్యంతము దన కార్యము నెరవేరు నంతవఱకుఁ దారను దస్యుల హస్తములనుండి రక్షించుటకుఁ బ్రయత్నము చేయలేదు. విశేషావసర మగునంతవఱకుఁ దారయొక్క రక్షణార్థ మాయన తటస్థముగ నుండవలయునని తలంచెను.

రాయమల్లు గోపించుచు పేరుచ్చరించిన మాత్రమున దొంగ లందఱు నోరులు కంపింప భయభ్రాంతు లగుచు రవి వెనుక జరిగిన సంగతులను గ్రహింపవచ్చును. నాసి దొయొక్కని పేరు విన్నంత మాత్రమున వారికిఁ గాళ్ళుఁ, జేతులుఁ జల్లఁబడును. రఘునాధుని నోట మాట రాలేదు క్షీణస్వరముతో, 'నాకంతయు జూడఁగా నేడ్పు వచ్చుచున్నది.'

తార యాశ్చర్యముపడి యీ యపూర్వ వ్యాపారమును జూచు చుండెను. నాలుగు వైపుల నున్న భటుల నామె చూచుటలేదు. సంకెలలచే బద్ధులైన దొంగల నామె చూచుటలేదు. రెప్పపాటు లేక నా వీరపురుషుఁ డగు రాయమల్లునివైపు నంతు ప్రాణమనంబులతోఁ జూచు చుండెను. మహాసమర విజయుండగు సేనాధిపతివలె మహో ల్లాసమున నున్న యాతని చింతాయుక్త నేత్రయుగ్మమువైపున నామె స్థిరదృష్టితోఁ జూచెను.

తార:—— ఇంత గుణవంతుఁడు కాకపోయిన నీభారతవర్షమున నాబాల వృద్ధ వనితా వాక్పరంపరల నాతని పేరు ప్రతిధ్వనించునా! ఇంత సాహసుఁడును, ఇంత బుద్ధిశాలియు, గాకయున్న నింత గురుతర కార్యభారమాతనిపై నేల యుండును! రక్తపాత మేమియు లేకుండ మంత్రముగ్ధులవలె దొంగల నందఱ నొక్క సారి శృంఖలాబద్ధులను జేయుట సామాన్య సాహసమా!

సామాన్య బుద్ధిబలమా?

తారవైపు నొక్కసారి రాయమల్లుఁడు చూడఁగనే యామె మనోభావమును గ్రహించెను. గ్రహించినవాఁడై యాతఁడు మోమున నొక్కింత చిఱునగవు నలంకరించెను. దానిఁ జూచి తార లజ్జితయైనది.

రాయ:— రఘూ! నీకిప్పుడేమి కావలసియున్నది? సర్కారు చేతిలోఁ బడిన నీకు యావజ్జీవ కారాగారవాస శిక్ష సంభవించును.

ఆమాటలకడ్డము వచ్చి క్రోధోన్మాదమున రఘునాథుఁడు "రాయమల్ల గోవిందా! యేమి చెప్పెదవు! కోపమున నా యొడలు దహించుకొని పోవుచున్నది. నీకు సర్వనాశ మగుఁగాక!"

రాయమల్లుఁడు—(నవ్వుచు) 'నాకు సర్వనాశ మగు నవ్వాఁడు కాఁగలదు. అప్పుడు నీ సహాయమును నే నపేక్షింపను. కాని నీవే యనుగ్రహమునకుఁ బాత్రుఁడవు కావో, యే యనుగ్రహము నీకుఁ జూపింపఁదగదో నాకుఁ నీకుఁ జూపించుట కిప్పుడు సిద్ధముగ నున్నాను. నిన్ను నన్ను గ్రహింపుమని కోరెదవా?

రఘు:— ఇంతకంటె నెక్కువ దయయేమి చూపించెదరు? నా బుద్ధిదోషముచేత మీ చేతులలోఁ బడితిని. ఇక నెల్లకాల ముండదు కదా! నాకును సమయము రాఁగలదు. అప్పుడు నీ బడాయి చూడఁగలను?

రాయమల్లు: డీమాటలను చెవినిఁ బెట్టక నవ్వుచు గంభీరస్వరముతో 'నేను నీ కుపకారము చేయఁ గలను. నీ ప్రాణము రక్షింపఁగలను. నాకు జ్ఞాపకము వచ్చినది. చెట్టుమీఁదఁ గత్తితో నొక్క దెబ్బ కొట్టి తెలివితక్కువ మనుష్యుల యెదుట నేను గనఁబడిన మొదల నీ విధముగాఁ జేయుదు నీ విషయమున నన్నుఁ జంపివేయుదు వని నీ వాత్మస్తోత్రము చేసికొంటివి. కాని నేనొంటరిగ నీ యెదుట

నిలువఁ బడితిని. నీవు మున్నాడిన దర్పోక్తులు జ్ఞాపక మున్నవా ?'

రఘు:—నీవు పౌరుషశాలివే యైనయెడ [illegible] నాటకమునఁ జొచ్చితివేల ?

రాయ:—ఔను.

రఘు:—అట్లాగు నీవెవ్వఁడవో నాకుఁ గొంచెముకూడఁ దెలియకుండఁ జేసితివేల ? తెలిసిన [illegible] చేసినవాఁడనో చూచెదను వాఁడవు.

రాయ:—అప్పుడు తెలియఁజెప్పుటకు సమయము లేదు. ఇంకుచేత జెప్పలేదు.

రఘు:—అట్లైన మీ అభిప్రాయ మేమి ?

రాయ:—ఏమో తెలియదా ? నా దృష్టి నీ [illegible] మును జూచి నప్పటినుండి మనసున [illegible] నీదర్పమును భంగము చేయవలయు నని తలంపు కలిగియున్నది. నేటికి నా మానసములోని కోరిక ఫలించినది. నే జెప్పినది చేయఁగలవా ?

రఘు:—నీ మాట లెన్నియును నేను వినను.

రాయ:—నేను నిన్నుఁ బాఱిపోవఁ జేసెదను. అందు కేమి చెప్పెదవు ?

రఘు:—నన్నుఁ బాఱిపోఁ జేసెదవా ! హా ! ఈ కర్మము ! అసత్యవాదీ ! మోసగాఁడా !

రాయ:—నే నబద్ధము లాడువాఁడను గాను నీవు నాతో ద్వంద్వయుద్ధముచేయు నెడల నిన్ను వదలిపెట్టెదను.

రఘు:—వదలిపెట్టెదవా ? నమ్మఁదగిన మాటకాదు.

రాయ:—(దంభముతో) ఔను వదలి పెట్టెదను. నీవు నాతో బాహుయుద్ధము సేయుటకు సంసిద్ధుఁడై యుంటివా ?

రఘు:—నీవు నాచేతిలోఁ జచ్చినయెడల నన్నురి దీయుగా ?

రాయ:—నిన్నురి దీయ నని నేను చెప్పుచున్నాను. నీవు స్వేచ్ఛగాఁ

జాతిపోవచ్చును.

రఘు:— ఈ నీ మనుష్యు లందఱు నన్నూరకే వదలిపెట్టుదురా?

రాము:— వారు నా యాజ్ఞాప్రకారము నడచికొందురు. నేనేమి చెప్పిన నది చేయుదురు. నాయాజ్ఞలేనిదే నీ యొంటిమీఁదఁ జేయి వేయరు.

రఘు:— నా కీ మాటలన్నియును వలదు. నీవంటి విశ్వాసఘాతుకుని మాటను నే నెట్లు నమ్మఁగలను?

రామసింగుఁడు క్రుద్ధభావముతో 'ఏమీ! నోటికివచ్చినట్లెల్ల మాటలాడుచుంటివి. నీవు బద్ధుఁడవు గాకుండిన నామాట నమ్మవచ్చునో లేదో తెలిపియుండెడు వాఁడను. నోరు ముద్దలుచేసి కక్కినమాట మరల మ్రింగించెడు వాఁడను.

రఘు:— నేనిప్పుడు నీచేతిలో బద్ధుఁడనై యుంటిని. నీయిష్టమువచ్చినట్లు చేయఁగలవు. నీకు బుద్ధిపుట్టిన నన్ను ముక్కలు ముక్కలుగాఁ జేయఁగలవు గాని దైవముమీఁద నాప్రాణ మాధారపడియున్నది.

రాము:— ఓహో! నీవు బహుసత్కారపు మానిసి వలె నున్నావు. వేలకు వేలు పాపములు చేసితివి. వేలకు వేలమంది ధన మపహరించితివి. పలుమంది స్త్రీలను చెరపట్టితివి. చాలమందిని చంపివైచితివి. ఇప్పుడు నిన్ను మేము చంపివేయుదు మని దీనముగాఁ జెప్పుచున్నావు. ఈ పర్వతపథమధ్యమున నిస్సహాయులును, నిరపరాధులు నగు జనులను సామాన్యధనములోభముచేతఁ జంపుచుండు నపుడు నీ పాపమును శిక్షించుటకుఁ బైన నొకఁడున్నాఁడని యెఱుంగవా? యందఱు మనుష్యుల ప్రాణ మొక్కటియే యని నీ మనస్సునకుఁ దోఁచదా? నీప్రాణము నీ కెంతతీపియో వారి ప్రాణమును

వారి కెంత తీపి యని యెఱుంగవా? పరుల దర్పముల నడంగి చేసు భగవంతుఁడు దుర్జనుల దర్పముల నణఁగించు నని యెక్క-నాఁడైనఁ దలంపవా? నీదుష్కృతములను నొకనాఁడు పూర్ణ మగు నని యెఱుంగవా? నేను నీకు సప్రశ్రయముల నిచ్చె-దను. నీవు కోరిన దిచ్చెదను. నాతో నొక్కసారి యుద్ధము న-రింపుము. నీవు నన్ను జయింపఁ గల్గిన యెడల యథేచ్ఛగ స్వతం-త్రుఁడవు కాఁగలవు.

రఘు:— నీమనుష్యు లందఱు ఎక్కడికి వెళ్ళిరి? వారు న న్నాగతి విడిచి పెట్టిరిరా!

రాజు:— ఇంకెవ్వరును మన యుద్ధమున కడ్డు రారు.

రఘు:— నేను నీతో యుద్ధము చేయను.

రాజు:— ఓరి పిరికిపందా! యిన్నిదినములకు నీనోటినుండి సత్యము బయలు వెడలినది. నీవు నాతో యుద్ధము చేయవు. నరాధమా! నీకా సాహసము లేదని చెప్పుము. సిగ్గుమాలినకుక్కా!

రఘు:— ఈ సమయములో నానోట కెట్లు వచ్చిన నట్లు చెప్పవచ్చును. నేను మీయాధీనములో నున్నాను. మీరను మాటలన్నియు నేను భరింపవలసి యున్నది.

రాజు:— నీవంటి పిరికివాఁడను నేఁ గాను. నీవంటి కాపురుషుఁడను కాను. యుద్ధ మాపన్న మైనప్పుడు మరణమును దుచ్ఛముగాఁ జూతును. నేనొక్క చేతిని శరీరముతో నంటఁ గట్టుకొని రెండవ చేతితో నొక్క దానితోడనే యుద్ధము చేసెదను. నీవు రెండుచేతులతో నీయిష్ట మయిన యాయుధములను దీసికొనుము. నేనొక్క చేతితో నొక్క ఖడ్గమును ధరించి నీతో యుద్ధము చేసెదను. నా కెవ్వరును సహాయము చేయరు. ఎవ్వరును మనపోరు నడ్డగింపరు. ఇది నా ప్రతిజ్ఞ.

రఘు:— రాయమల్లా! నీతో యుద్ధము చేయుటకు నాకేమాత్రము
నిష్టము లేదు.

క్రోధముచే శాంతమువీడి బందీకృతులైన దొంగలవైపు దృష్టి మరలించి రాయమల్ల గోవిందునితో 'చూడుఁడీ హతభాగ్యుని! ఇంతకాలము పెట్టి వాని సేవచేయు చున్నారో చూచితిరా! ఎవనిమాట ప్రకారము వీరు కూర్చుండుఁడనిన కూర్చుండుటకు నిల్వుఁడనిన నిలుచుట మొదలగు చేతలు చేయుచున్నారో, ఎవఁడు వీరిపైనఁ బ్రభుత్వము చేయుచున్నాఁడో, ఎవరికి వీరు రాజభోగము నిచ్చుచున్నారో, దోపిడి సొమ్ములో సరిభాగము నిచ్చుచున్నారో యట్టి మాదళవాయి యెంత ధైర్యశాలియో, యెంత వీరపురుషుఁడో, ఒక్కసారి వాని ముఖము చూడుఁడు.'

బందీకృతులయిన దొంగలు రాయమల్ల సాహేబు యొక్క వీరత్వము నెంతయుఁ బ్రశంసించిరి. రఘునాథుని భీరుత్వము నెంతయు నిందించిరి. ఇన్ని దినముల నుండియు నిట్టి నీచజాతి కుక్కకు సేవఁ జేసితిమని వారి మనస్సులందుఁ దిరస్కార భావ ముదయించెను. ఆ తిరస్కార సూచనలు వారి ముఖములందుఁ బొడకట్టెను.

రాయమల్లుఁడు చాల యాశతోఁ బై మాట లెల్ల వక్కాణించెను. రఘునాథునితో నెప్పుడో యొకప్పుడు బాహుయుద్ధముచేసి తన బలపరాక్రమములు చూపింప వలయు నని యాతని కెంతయో యాశ యుండెను. రఘునాథుఁ డింత భీరువును కాపురుషుఁడు నని యాతఁడున యనుమానింప లేదు. రఘునాథుఁడు యుద్ధము చేయుటకు వెనుకంజ వేసినపు డాయన యిట్లు చెప్పెను. 'రఘునాథా! మంచిది. నేను నిన్నును నీదళమును యావత్తును విడిచిపెట్టుట కొప్పుకొంటిని. నీవొక్క సారి సాహసము చేసి యుద్ధము చేయుము. మనుష్యు లెవ్వరు నెల్లకాలమును జీవింపఁబోరు. ఎప్పుడో యొకప్పుడు చావు తప్పదు. కావునవీరు

నీవలె యుద్ధము చేయుచుఁ జేయుచు నెందుకు జావఁ గూడదు ! రాజ శత్రువు పేరు నేను కళంకము చేసినావా యేమి? నవ్వుచు నవ్వుచు మృత్యువు నేల యాలింగనము చేసికొనఁ గూడదు ! చూడు యుద్ధ ఫలము చెప్పుటకు వీలులేదు ఒకవేళ నీచేతి దెబ్బచేత నే జావవచ్చును నీవే బ్రతుకవచ్చును. అటులైన నీయాజన్మము నీకుఁ గీర్తియగును. నీయనుచరులు నిన్ను దేవునివలె భక్తిశ్రద్ధలతో గొలిచెదరు. నిన్నెవ్వరునీకెఁ గారాగారమునఁ బెట్ట జాలరు. నీవేవిధముగా నీపర్వతప్రదేశమున నిపుడు స్వతంత్రుఁడవై యున్నావో, యేవిధముగా రాజవై యున్నావో, యావిధముగా నెల్లకాలముందువు. నీస్వాతంత్ర్యమునింక నెవ్వరును లాగుకొనలేరు. లాగుకొన సాహసింపలేరు."

రఘునాథుఁ డింకఁ గంత మెత్తలేదు. నోటినుండి మాట వెడలలేదు. నలుదిక్కుల దొంగలు తిట్ట నారంభించిరి. తానొక్కఁడు ధైర్యము చేసిన నందఱికిని విడుదల యగునప్పుడు వాఁడు సాహసము చేయ లేక పోయెను. ధైర్యముచేసి నలుదిక్కులు చూడలేకపోయెను.

అంతట రామమల్లసాహేబు వాని సాహసముం గూర్చి నిరాశ నొంది తిరస్కార పూర్వక స్వరముతో నొక భటుని దిక్కుకు మొగ మిడి వీనినిఁ దన్నుచుఁ దన్నుచు దొరతనపువారి కొత్వాలు దగ్గఱకు దీసికొని పొండు. మనుష్యుని దేహ మున్నదిగాని వీనికి మనుష్యత్వ మే మాత్రమును లేదు. దొంగలలో నింత భీరునిఁ ఇంత కాపురుషుని, ఇంతనీచుని, నేనింతకును జూడలేదు.

రఘునాథుఁడు మనస్సులోఁ 'దల్లీ! భూదేవీ! నీవు బ్రద్దలై నన్నుఁ గడుపునఁ బెట్టుకొనుము. నేనింక సహింపఁ జాల' నని చింతింపఁ దొడంగెను.

౧౮

రాయమల్లుని యావిర్భావము

రాయమల్లసాహేబు తన యితర కార్యములను జక్కఁజేసికొని యనుచరులతో నిట్టు లాజ్ఞాపించెను. 'మీలో నిద్ద ఱిద్ద రొక్కొక్క దొంగకుఁ గాపలాగా నుండుఁడు. ఎవ్వఁడును బారిపోకుండఁ జూడుఁడు. ఎవ్వఁడును గోడదూఁకనుండి క్రిందిపల్లములోనిఁ దుముక కుండఁ జూడుఁడు. బహు జాగ్రత! జాగ్రత!'

తరువాత నొక గంట కత్రుధాటులైన భటులు దొంగల గుంపును జుట్టుముట్టి పర్వతమార్గమున నడిపించుకొని పోవుచుండిరి. ఈ దృశ్యము చూచుట కెంతయో కౌతుకప్రదముగా నుండెను. మధ్యాహ్న కాల మగునప్పటికి నింక ననేకేతరస్థలములనుండి యీ విధముగనే దొంగలను బట్టుకొని రాయమల్లుని యనుచరులు వచ్చుచుండిరి. ఈ దొంగలను బట్టుకొనుటకు నాలుగు వైపులను రాయమల్లుఁడు వలలను బన్నియున్నాఁడు. ఆ వలల నిప్పుడెత్తగా నీ రెండు సంవత్సరములనుండియు దాదాపు రెండువేల యైదువందల మంది దొంగలు పట్టుపడి నట్టు లెక్కకువచ్చినది. అనేకేతరేతర స్థలములందడవుల మధ్య నున్న పడిపోయిన పర్వతదుర్గములనుండి పట్టుకొని చిన్నచిన్న ప్రభువుల వశమునందు గ్రామకారాగారములందు బందీకృతులుగఁ జేసి యుంచెను. నేఁ డా దొంగల నందఱ నొక్కచోట నీయన చేర్చుచుండెను. ఈ దృశ్యము చూచుటకు విచిత్రముగ నున్నది!

ప్రతి గ్రామమునందును, ప్రతినగరమునందును, నీ సమాచారము వెల్లడి యయ్యెను. రాయమల్లగోవిందుఁడు రెండు సంవత్సరములు పరిశ్రమ చేసి రఘునాథుని దొంగల గుంపును యావత్తు నొక్క సారిగాఁ బట్టుకొనెనను వార్త చాలదూరము చుట్టుప్రక్కల వ్యాపించెను.

ఈ వార్తకుఁ జిలవలు పలవలు పుట్టి యతిశయోక్తులతో వ్యాపించు ననుటకు సందేహము లేదు.

నలువైపుల కీవార్తను వినిన వారలెల్ల ననేకాభినందనములు చేయ నారంభించిరి. వయోవృద్ధు లనేకు లనేకాశీర్వాదంబు లీయ సాగిరి. ఆయనయును సంతోషమున మేన సంతోష పులకాంకురములఁ బొందిరి. గృహస్థుఁ డొక్కఁడు దన దారపుత్రాదులను వెంటఁ దీసికొని యితరగ్రామమునకుఁ బోయెను, నగరమునకును బ్రయాణము చేయఁగల మన నాయకుఁడు సంసిద్ధుఁడై. దొంగలముఠావారు రాయమల్లునికి జీతమెక్కువ చేసిరి ; వేయి రూపాయలు పరితోషికముగా నిచ్చిరి.

రెండు పగలులును, రెండు రాత్రులును నిరంతర ప్రయాణము చేసి రాయమల్లు సాహెబు దొంగల మీఁద నేరము ప్రబోధించి కొంతవఱకు నిశ్చింత మనస్కుండై యుండెను.

తారనుగూడ నా సమయమునలో విజయసింహుని యింటికిఁ బంపించివైచెను. అందుచేత నావిషయమునఁ గూడ నాయన నిశ్చింతతో నుండెను. పై కార్యమును నిర్వహించుకొనిన పిమ్మట మూఁడవ నాఁడు తాను విజయసింహుని జూచుటకు బయలుదేరెను.

మార్గమధ్యమున రాత్రి యైనందునఁ బర్వత ప్రదేశముపై నొక్క సత్రమునఁ బాదుక విశ్రాంతి కొఱకు విడిసెను. అప్పు డాయన చేతిలో నింక నొక పని లేదు. ఆతఁడీ సారి తార యాస్తిని దిరుగ సంపాదించు టెట్లని యోచించు చుండెను.

సత్రమునఁ బ్రవేశించిన తోడనే ముగ్గురు నల్వురు మనుష్యు లొక చోటఁ గూర్చుండి తన పేరెత్తి మాటలాడు చుండఁగా నాయన వినెను. వారందఱొక్క పఱుపు మీఁదఁ గూర్చుండి మద్యపానము చేయుచు నాలోచించు చుండిరి.

రాయమల్లుఁడు గృహము ప్రవేశించు నప్పటికి వారిలో

నొక్కఁ డిట్లనెను. 'ఔను' నాయభిప్రాయమున రాయమల్లుఁడు నీచత్వమున నేను తక్కువ భయంకరమైన ద్రోహి! భయంకరమైన పాపి! రఘునాథుని కంటెఁ దక్కువ దొంగ కాఁడు. ఏమియు నెఱుంగ నట్లుండి చాల దుర్మార్గపుఁ బని చేసినాఁడు. ప్రజల యెదుటఁ జాల సాధువు వలెఁ బ్రకటించుకొను చున్నాఁడు.

రాయమల్లు గోవిందుని జూచి వారికి మాట లాడ నూర కుండ సాధ్యము గాన్పించ లేదు. అతనిని జూచి యెవ్వరు ననుమానించుట కవకాశము లేదు. అతఁ డసాధారణమైన సౌందర్యము గలవాఁడు. అతని శాంతభావమును జూచినవాఁ డెవ్వఁడు నిది వఱకెఱిఁగి యుండని యెడలఁ బ్రసిద్ధికెక్కిన రాయమల్లుఁడని యనుమానింపఁజాలఁడు. భీతిని బుట్టించు చిహ్నము లెవ్వియు నాయన యందుఁ గాన్పించవు. కాని యాతని ప్రకాశవంతమైన కనులఁ గాంచి నతఁడు చాల విచక్షణ జ్ఞానముగల వ్యక్తియని యాయనను గ్రహింపవచ్చును. ఆయన మోమునం దొక యపూర్వ జ్యోతి యున్నది. ఆజ్యోతి యాయన యపూర్వసాహసమును దూరదృష్టిని వెల్లడిచేయును. అనేక మహాపాపు లాయన నేత్రద్వయము నందలి జ్యోతిని గాంచి నిర్వీర్యులగు చుండిరి. ఆయన మాన్పుకొను భ్రూభంగమునకు ననేకులనేక సమయముల గడ గడ వడఁకి పోవుదురు.

రాయమల్లుఁడు చాల సంతోషించెను. ఈ పర్వత ప్రదేశము లోని చిన్న చిన్న సత్రములలో నిదివఱకే పరిచయము లేనివారు నతి త్వరితముగ స్నేహములు గలుపుకొని మాట లాడుదురు. మంచి పరిచయము చేసికొని మాట లాడుట కెవ్వరు నేమాత్రమును సంకోచింపరు. అంతఱు నొక్క నిముసములో స్నేహితు లయ్యెదరు. ఎన్ని దినముల నుండియో పరిచయ మున్నట్లు నెన్ని దినముల నుండియో మాటలున్నట్లు నన్యోన్యాకర్షణమును బొందుదురు. సత్రము దాటఁగనే

మొదటి వారి వాదన.

రాయమల్లుఁడా మనుష్యుని వంకఁ జూచి మీరు రాయమల్లు నెఱిఁగి యున్నట్లు నాకుఁ దోఁచదు. అందుచేత నాయన మొదల నన్యాయ దోషారోపణములు చేయుచున్నారు. మీరు రాయమల్లునితోఁ బరిచయము కున్నదా!

జవాబు:— ఉన్నది.

రాయ:— ఎన్నటికిని లేదు. పరిచయము కున్న మొదల పరిశీలించి యన్యాయ దోషారోపణ మెన్నటికిని జేయరు.

జవాబు:— అయినఁ గావచ్చును. మీకు రాయమల్లునితోఁ బరిచయ మున్నదా యేమి!

రాయ:— చిత్తము. ఆయనతో నాకుఁ గొంచెము పరిచయ మున్నది.

ప్రశ్న:— ఆయనను మీరు మంచివాఁడని తలంచెదరా!

రాయ:— చిత్తము. ఔను.

అక్కడఁ గూర్చుండి మాటలాడుచున్న మనుష్యులు తమ మాటలను గట్టిపెట్టి స్థిరభావముతోఁ బైవాగ్వాదమును వినుచుండిరి.

అచ్చటి మనుష్యుఁడు:— 'రాయమల్లుఁడు మంచివాఁడు కాఁడని నే నందును. నాతోఁ బ్రతివాదము సేయుట కెవ్వఁడు సాహసించునో చూచెదను.'

రాయ:— ఆయన మంచివాఁడు కాఁడని మీ కేమైన విశేష కారణ మున్నదా!

జవాబు:— కారణమా! కారణ మింకేమి కావలెను దొంగ కాని వాఁడు దొంగను బట్టఁ గలఁడా! దొంగయే దొంగను బట్టును.

రాయ:— అన్ని సమయములందు నన్నియెడల నీమాట వర్తింపదు.

జవాబు:—నీ వెవఁడవోయి! నిన్నెవరును మాట మాటాడ [illegible] కద్దన
రమ్మని పిలువలేదు. [illegible] [illegible] [illegible] నాకు
గోపము వచ్చు చున్నది. నీ [illegible]—

రాయ:—(మాటల కడ్డము వచ్చి) కోపము వచ్చుచున్నదా! ఇంటి
కల్లి కొంచెము చల్లని మంచినీళ్ళు త్రాగుము. [illegible]మాటల
నా కిన్నాళ్ళును [illegible] [illegible] [illegible]చేత నీకు ప్రతిపాదము
చేసితిని. రాయమల్లుఁడు మీకెట్టి యపకారము ను జేసియుండ
డని నాకు దోఁచు చున్నది. [illegible] సన్యాసుల [illegible]
[illegible] జేయుట [illegible] మీ కేమియును లాభము లేదు.

జవాబు:—నాకేయుపకారమును జే[illegible] లేదు మీకెట్లు తెలియును

రాయ:—అటులనా? అట్లైన మీరుఁ గూడ రఘునాథుని దొం
గలలో నొకరు కాఁబోలు. రఘునాథుని దొంగల గుంపు
నంత నా[illegible] కట్టుకొనె [illegible] కాఁబోలు మీకింత యొడల
[illegible].

రాయమల్లుఁ డిట్లు మాట లాడు చున్న మానిసి యాకారలక్ష
ణములు చూచిన, యొడల సాధారణ మనుష్యులు భయమున వెర
గందవలె ఆతని కాయము [illegible] మైనది, సుఘటిత మైనది. వాఁ
త్రుగఁ జూచిన నతఁడు అమితబలశాలిఁగా గాన్పించును, అట్టివా
నితోఁ నీ విధముగా [illegible] మాట లాడుటను జూచి యెద
భయంకర మైన జగడము గాఁగలదని యచ్చటివారందఱును దల
చిరి. ఇంత బలవంతుఁ డగు మల్లునితో శాంత చిత్తుఁడును బలహీ
నుఁడు నగు నీతఁ డెవ్వండో మాట లాడు చున్నాఁ డని యందఱును
దనంచిరి. ఎవ్వరు నొక్క మాట మాట లాడ లేదు. అక్కడ నగ్ని
హోత్రము ప్రజ్వలించు చున్నది. అందులో నెవఁడు సాహసిం
చుగాఁ బోయఁ గలఁడు!

కాని యీ బలిష్ఠుఁడు క్రోధోన్మత్తుఁడు కాలేదు. కావున నాతఁడు ధీరగంభీర స్వరముతో, "మీ రెవ్వనితో మాటలాడు చున్నారో యెఱుఁగ రని నాకు దోఁచు చున్నది. నేను మీకొఱకే చెప్పు చున్నాను. కొంచెము నోటికి బుద్ధి చెప్పించుకొని మాట లాడుఁడు."

రాయ:—నేనే మహాపురుషునితో మాట లాడుచున్నానో యాయన పేరు నా యదృష్టవశముచేత నింకను దెలియ లేదు. తెలియ వలసిన యావశ్యకతయు లేదు.

ప్రశ్న:—మీ రెవరు ? ఈ దేశమువారేనా !

రాయ:—నే నెక్కడ నున్న నక్కడ వాఁడనే! నే నీ రాజ్యములోని సామాన్యప్రజలలో నొకఁడను.

తిరుగఁబ్రశ్న:—నీవు చూడఁగా రాయమల్లుని సహాయపురుషునివలెనే యున్నావు. లేని యెడల వానిని దూషించిన నీకెందు కింత కష్టము!

రాయ:—ఔను ఆమాట నిజమే. అయన చాటున నాయన మీదఁ లేనిపోని యపవాదములు వేయు చున్నారు. ఆ మాటలు నేను సహింపలేను.

ప్రశ్న:—నే నేమి యబద్ధపు దోషారోపణఁ జేసితిని !

రాయ:—నిశ్చయముగాఁ జేసితిరి. మఱచితిరా !

జవాబు:—నేను నమ్మిన దానిని జెప్పితిని.

రాయ:—మీ నమ్మకము తప్పు.

జవాబు:—ఏమీ ! నోటికి వచ్చినట్లెల్ల మాటలాడు చుంటివే! ఈ మాట తిరిగి చెప్పితివేని నాకత్తి చూడఁగలవు. ఇప్పుడే దెబ్బఁ దినఁ గలవు.

రాయ:—అందుకు నే నేమాత్రమును భయపడను. నీవు కూడ

ననాయాసముగా నా సామర్థ్యముఁ జూడఁ గలవు. దానికి నేను సిద్ధముగానే యున్నాను.

జవాబు:—మిత్రుఁడా! చూడుము! నీవలె మిగుల మాటలని లేక మాటలాడు మనుష్యులు చాల మంచివారలు.

రాయ:—ఔను. తమరు హఠాత్తుగ మాటలంటఁ జూడ నా మనస్సులోఁ జాల భయము వేయుచున్నది. అకస్మాత్తుగాఁ బెద్ద మనుష్యుల చిత్తవృత్తి యీ విధముగా మాఱిన దేమి!

జవాబు:—చూడుఁడు. మీవంటి విద్వాంసులలో నాకుఁ గొంచెము పనియున్నది. మీ రింత వఱకుఁ జెప్పిన పెద్దమాటల నన్నిఁటిని నేను త్రుమి చుటకు సిద్ధముగా నుంటిని

రాయ:—చిత్తము. తా మింత తీవ్రతరముగా దయాస్వాంతులు కా నక్కఱ లేదు. తమ యన్యాయము నా కక్కఱ లేదు.

జవాబు:—అటులైన నీ మాటలన్నియు నాకుఁ గోపము వచ్చుటకే పలికితిరా?

ఆ మహా బలశాలి యగు వ్యక్తి యీ మాట మీఁదఁ గొంచెము కోపము నొందినవాఁడై గంభీరముగా నుపయుక్తమైన మాటలను గొన్నిఁటిని పలికెను. వాని తాత్పర్యమేమనఁగా నీసారి రాయమల్లుఁడు తన్నెదిరించి మాటలాడిన వానిని గొట్టుటకు సంసిద్ధుఁడ నని తెలియఁ బలికెను.

కాని రాయమల్లుఁ డా మాటలకే ప్రత్యుత్తర మీయక యప్పుడు మధుర మందహాసము చేయ నారంభించెను. అతని సాహసమును జూచి యా మనుష్యుఁడు ఆ యా నక్షత్రపు యజమానుని సంబోధించి 'యీరాయుని మీ రెఱుంగుదురా?' యనెను.

నక్షత్రపు యజమాని:—నే నాతని నింతకు బూర్వ మెన్నఁడును జూడ లేదు. కాని యిక్కడ కసేకులు పెద్ద మనుష్యులు

వచ్చుచుం బోవు చుండెదరు. మర్యాదగా వారి వారి కార్యము లు జేసికొను చుందురు. వారందఱును నాకుం గావలసినవారే"

"ఇదిగో స్వామీ మీకు నేను జెప్పు చున్నాను. మీ రాయన నివ్వా డిక్కడ నుండి వెడలం గొట్టక పోయిన రొదల మర్యాదగా నుండదు."

సత్రపు యజమానుఁ:—ఆయనను వెడలఁ గొట్టుటకు నా కేమియుఁ గారణము కనఁ బడదు. ఇక్కడ మీ కెంత యధికార మున్నదో యీయనకు నంత యధికార మున్నది. ఆయన ఇచ్చట నే యన్యాయ కార్యమును జేయలేదు. నే నెట్లు వెడలి పొమ్మని చెప్పఁ గలను!

"ఆ పని మీరు చేయ లేక పోయిన నేనే చేసెదను."

చుట్టు ప్రక్కలఁ గూర్చుండి యున్న మనుష్యు లందఱును గేవలము వింతగాఁ జూచు చుండిరి. 'ఈ సారియైనఁ గొట్లాట యగును.' అని వారనుకొను చున్నారు.

౧౬

ఆవిర్భావము యొక్క ఫలము

రాయమల్ల సాహేబు నవమానించి నట్లుగాని భయపడి నట్లుగాని యే చిన్నెలును జూపింప లేదు. అంతియ కాదు. పైగా నా మనుష్యుని కింకను గోపము వచ్చునట్లు చేయుట కుద్దేశ్వరంబున నవ్వఁ జొచ్చెను.

సత్రపుయజమాని :— మా సత్రమునుండి యెవరినైన వెడలఁగొట్ట వలసిన యవసరము వచ్చినచో నేను వెడలఁగొట్టెదనుగాని యింకె వరు నావని యందు జోక్యము కలుగఁ జేసికొనఁ గూడదు.

"ఆ మానిసి నాకనవసరముగాఁ గోపము తెప్పించు చున్నాడు

వాని నీ నిముసములో గెంటి పాఱవైచెదను."

రాయమల్లుఁడు కొంచెము సాక్షేపణస్వరముతో "మహాశయుల నామధేయము! నివాసము!" అని ప్రశ్నించెను.

ఆ మనుష్యుఁడు శాంతభావముతో ధీరగంభీరస్వరమునఁ బ్రత్యుత్తర మిచ్చెను. 'నా పేరు జగత్సింహుఁడు. ఈ పర్వత ప్రదేశమున నన్నెఱుఁగని వాఁడును, ఎఱిఁగి భయము పడని వాఁడును ఒక్కఁడును లేఁడు.'

అతని పేరు వినఁ గానే సత్రములోని జను లందఱు నులికి పడుదు రనియుఁ, దనతో వాగ్వితండము చేయువారు సర్దుకొని తన్ను క్షమాపణ కోరుదు రనియు, నంతకంటె మూర్ఛ పోవుదు రనియు జగత్సింహుఁడు తలంచెను. కాని రాయమల్లుఁ డీ పేరు విని మూర్ఛితుఁడు కాలేదు; చకితుఁడును గాలేదు; ఏమాత్రమును జలింపలేదు. అంతియ కాదు. అతని మనస్సులో సంతోష మయ్యెను. అతనిని గూర్చి యింకను దెలిసికొన వలయు నని యతనికి బుద్ధి పుట్టెను. కాని యా భావము నాయన బయటఁ బెట్టలేదు.

జగత్సింహుఁ డచ్చట నొక్క ప్రసిద్ధ దుర్దాంతపురుషుఁ డని వాడుక. దొంగలలో నతనికిఁ జాల సంబంధ మున్న దని చాల యనుమాన మున్నది. కాని యాతని నెవ్వరును దొంగలతోఁ గలిసి యుండఁగా జూడ లేదు. కాని రహస్యముగా నతఁడు రఘునాథునితోఁ గలిసి యనేక దుర్మార్గ కార్యములు చేసి యున్నాఁడని సర్వసాధారణముగా జనులు చెప్పుకొందురు. అతఁడు తన పేరుఁ దెలియఁ బఱచి నంతమాత్రమున నింటిలోని జను లందఱును వడలి పోయిరి. కాని రాయమల్లుఁడు మాత్రము వెనుకటి వలెనే నవ్వుకొనుచు శాంత భావముతో నుండెను. జగత్సింహుఁడు తా నాసపడిన కార్యము కాకపోయినను బూర్తిగ నిరాశ నొందలేదు. 'నా పేరు వినినఁ బులియు మేఁకయు భయముపడి

యొక్క రేవున నీళ్ళు త్రాగునే, ఈ మానిసి లేమాత్రమును జలనము కలుగదే. ఇతఁ డెవరు! ఇతని సాహస మేమి!" అని యతఁడు వితర్కింపఁ జొచ్చెను.

రాయమల్లు:— అటులైన రఘునాధుని దళ మంతయుఁ బట్టు బడిన దని మీకు విచారముగ నున్నదా!

జగత్సింహుఁ డీ మాట విని క్రోధముచేఁ గను లెఱ్ఱవడఁ గఠోర కంఠ స్వరముతోఁ బ్రశ్నించెను. 'ఏమి చెప్పెదవు! నీ మాట కర్థ మేమి!'

రాయ:— ఏ మున్నది! నేను మామూలు మాటనే చెప్పితిని. నీ వెక్కువ యర్థము చేసి కొన నక్కఱలేదు. నీ వంటి తీక్ష్ణబుద్ధి శాలు లెక్కువ యర్థము చేసికొను నెడలఁ జేసి కొనవచ్చును.

జగ:— అదిగో! నీవు మరల నట్లే మాట లాడు చున్నావు. ఇంక నొక సారి మాట లాడిన నీ తలకాయ బ్రద్దలు గొట్టెదను.

రాయ:— సాహసమున్న యెడల నా పని సులభమేమో చూచెదను. కాని నా బుఱ్ఱ కొంచెము గట్టిది. ఒక పట్టునఁ బగులదు.

జగ:— నేను రాయమల్లునిపై మిథ్యా దోషారోపణఁ జేసితి నని చెప్ప వద్దు.

రాయ:— ఔను. నే నా మాట యంటిని. అంటి నేమిటి! ముమ్మాటికి నందును. నీవు ఘోరతర మిథ్యావాది వని యిప్పు డనుచున్నాను.

జగత్సింహుఁ డింక సహింపలేక పోయెను. అతఁడు తన యంగీనుండి పిస్తోలును బయటికి లాగుటకుఁ జేయి లోపలికిఁ బెట్టెను; పిమ్మట నిట్లు చెప్పెను: 'జాగ్రత! నోటికి బుద్ధి తెచ్చుకొని మాట లాడుము! ఇప్పుడే నీకుఁ దగిన శిక్ష గాఁ గలదు.'

జగత్సింహుఁడు దానికి గురిపెట్టి కాల్చ చూచుటకుఁ బిస్తోలును జేబు నుండి తీయుటకుఁ బ్రయత్నించుచుండెను. ఈనడుమ రాయమల్లుఁడు కనిపెట్టియుండెను. అయిన నతఁ డేమియుఁ జలింపలేదు. అంతియ కాక జగత్సింహుని కంటెఁ గఠోరతర స్వరముతో "నేను నిన్ను మిథ్యావాది యనుటకుఁ గారణ మున్నది. రాయమల్ల గోవిందుఁడు మీ కేమియును హాని చేయలేదు. మీరే మాయనను దూషించుచున్నారు——"

ఆయన చెప్పుచున్న మాటలన్నియు నోటి నుండి బయటకు రాకముందే జగత్సింహుఁడు కొంచెము వెనుకకు నడచి యంగీ లోపల నుండి పిస్తోలును బయటికి లాగెను. రాయమల్లును సందుకు సంసిద్ధుఁడై యుండెను; ఒక్క నిమిషములో నాఁకలి గొన్న పెద్దపులి వలె నాతఁడు జగత్సింహుని మీఁదపై కుఱికెను. ఇంతవఱకును రాయమల్లుని శాంతమూర్తిని జూచి యాతఁ డెంతయో సాధువౌ మనుష్యుఁ డని యందఱు అనుకొనుచుండిరి. వారంద ఱిప్పు డాతనిఁ జూడ నంత మహాబలశాలి యగు జగత్సింహుని నొక్కసారి చుట్టవేసి పట్టుకొని విశేష ప్రయత్నము లేకుండ నొకటి రెండు పట్లు పట్టి నేల మీఁదఁ బడవైచెను. అందఱు నాశ్చర్యపడిరి. పిమ్మట నతఁడు, 'ఇఁకఁ బిస్తోలు పాఱవేసెదవా లేదా?' అనెను.

జగత్సింహుని చేతినుండి పిస్తోలు క్రిందఁ బడెను. ఎవ్వరును వారి జగడమున కడ్డము రాలేదు. కాని యీ వ్యవహారమునుఁ జూచి యందఱు నబ్బుర పడిరి. జగత్సింహుని శక్తిహీనునిఁ జేయుట రాయమల్లుని కెంతో కష్టము కాలేదని యందఱు ననుకొనఁ జొచ్చిరి. ఎవ్వరికిని పెద్ద దెబ్బ యేమియుఁ దగుల లేదు. ఆ శాంతమూర్తియు హ్రస్వకాయుఁడు నైన రాయమల్లుఁ డంత పెద్ద యేనుఁగు వంటి వాని నొక బాలుని రీతిని గ్రిందఁ బడవైచెను. జగత్సింహుఁడు తన

నడుమున నున్న వాడియైన యొక చురియం గొని రాయమల్లునిపైఁ బడవచ్చెను. తత్‌క్షణమే రాయమల్లుఁడు తాఁ బడినచోట నాతని యొద్ద నుండి లాగుకొనిన పిస్తోలును వాని వైపు గురిపెట్టి “నీ పిస్తోలుతోనే నీవు చచ్చెదవు. ఇఁకనైనఁ గొంచెము యోచించుకొనుము.”

జగత్సింహుఁ డెలుఁగెత్తి ‘నీ వెవఁడవు?’ అని యడిగెను.

రాయ:—నే నెవ్వఁడనో మీకుఁ దెలియ కున్నదా?

జగ:—ఔను

రాయ:— జనులు నన్ను ‘రాయమల్ల గోవిందుఁ’ డనియెదరు.

సర్కారువారు నన్ను ‘రాయమల్ల సాహేబు’ అనియెదరు.

జగత్సింహుఁడు తత్‌క్షణమే తన చేతి నుండఁ దళదళ మెఱయు చున్న కత్తిని గ్రిందఁ బెట్టి కొంత తడవు పెద్దయాసవలె విస్మయసంభ్రమములతో ‘ఓహో! తమరా? అట్లైన కాని మొదల నింత సాహస మెవరికిఁ గలదు? తమ్ము నెఱుంగక నే పోరితిని. క్షమింపుము!’ అనెను.

జగత్సింహుఁడు సంభ్రమముతోఁ దనపేరు నుచ్చరించు నప్పు డక్కడ నున్న తక్కిన వారందఱు నెంత చకితులైరో యంత రాయ మల్లుని పేరు విన్నంత మాత్రమున నొక్క మారుగా భయమును బొందిరి. అటుపిమ్మట వారందఱు నాయద్భుత పురుషపుంగవుని వంక నిశ్చేష్టితులై చూచుచుండిరి. ఇంత వఱకు నతని పేరు విని యుండుట నాశ్చర్యముగాఁ జెప్పుకొనుచుండిరి. ఇప్పు డట్టి వీరపుంగవుఁడు వారి మొగాటఁ బ్రత్యక్ష మయ్యెను.

రాయమల్లుఁ డీ సకల విషయములను లక్ష్యము సేయక ప్రక్క నున్న యొక చిన్నగృహము బ్రవేశించి లోపల తలుపు వేసి కొనెను. అంతకు ముందు పాంథశాలాధ్యక్షునకుఁ దన్ను బ్రొద్దుటఁ వేఁకటితోడనే నిద్ర లేపుమని చెప్పి యుండెను.

ఒక గదిలోఁ బ్రవేశించి తలుపు వేసికొనెనే గాని యతని నిద్ర పట్ట లేదు. అతని మనస్సులో నొక క్రొత్త యాలోచన పుట్టెను. అతఁడు కేవలమును జగత్సింహునిఁ గూర్చి యాలోచింప మొదలు పెట్టెను. జగత్సింహుని పే రిది వఱ కాతని చెవి ననేక పర్యాయములు పడి యున్నది. వాఁడు పర్వత ప్రాంతములోఁ బ్రసిద్ధి కెక్కిన పొగరు బోతు. ఈ పేరు మీఁద నెన్నియో కూనీ నేరములు వచ్చినవి. అనేక విచారణలలో నీ పేరు ప్రసిద్ధమే. కాని యీ పే రింక నెద్దియో సందర్భములో విన వచ్చెను. చాలసేపాయన చింతించెను. కొంచెము సేపటికి నజయసింహుఁ డొక సారి యాయనతో నొక సందర్భములో నీయన పేరు నెత్తి యున్నాఁడు. ఆ సంగతి మన రామమల్లునికి జ్ఞాపకము వచ్చెను. అప్పు డీయన యోచింప నారంభించెను. 'ఈ జగత్సింహుఁ డా జగత్సింహుఁడేనా ! ఈయన యేనా తార సవతి తల్లితో సధర్మ ప్రణయమునఁ గలిసి యున్నది! ఈయన యేనా తార స్థిరాస్థి సంతను నిర్విఘ్నముగా ననుభవించు చున్నది ! నే నెవరి నింత కాలము వెదకి పట్టుకొన వలయు నని యను కొను చున్నానో యట్టి వాఁడు స్వయముగఁ దనంతటఁ దాను నా కెఱిగించు కొన్నాఁడే !'

ఈ విధముగ జింతించుచుఁ జాల కాలము గడపెను. అంత హఠాత్తుగ నాయన యాలోచనకు భంగము వాటిల్లెను. సత్రము వెలుపల నెవ్వరో మాటలాడు చున్నట్లు వినవచ్చెను ఎవ్వరో చాల యాతురతతోఁ బల్కు చున్న ట్లుండిరి. "ఈ రాత్రియే వెళ్ళిన నేమి ఫలము! రేపటి యుదయమున వెళ్ళ వచ్చును."

పై మాటలకు మఱి యొకరు బదులు చెప్పుచున్నారు. "కాదు-కాదు- నే నీ రాత్రియే వెళ్ళవలయును. నీవు నా గుఱ్ఱమును దీసికొని రమ్ము."

"ఈ యంధకారమున నెట్లు వెళ్ళవచ్చునో చెప్పుము. ఈరాత్రికే వెళ్ళిన మొదట జాలా యిబ్బందుల పా లయ్యెదరు."

"నే నిప్పుడే వెళ్ళవలెను—నే నిప్పుడే వెళ్ళితీరవలయును"

రామమల్ల సాహెబీ సంభాషణ విని, కంఠస్వరముల నానవాలు పట్టి జగత్సింహుడు రాత్రినే సత్రమునుండి వెడలిపోవుటకుఁ బట్టు పట్టుచున్నాఁడనియు సత్రపుయజమాని వలదని చెప్పుచున్నాఁడనియు సమమానించెను. ఏ కారణముచేత నింత యాతురతతో జగత్సింహుఁడు పారిపోవఁ జూచుచున్నాఁడని యాయన యాలోచింపఁ దొడంగెను.

కొన్ని క్షణములకుఁ బిమ్మట నాయకుఁడు సత్రపుయజమాని కంఠస్వరము వినవచ్చెను. "అసలే యిది కొండదారి. బోవుట చాల యాపదతోఁ గూడినది. నే నిప్పటికిఁ గూడ బోవలదని వారించుచున్నాను. వెళ్ళినయెడల నాపదలు రాఁగలవు."

రామమల్ల సాహెబు చెవి యొగ్గి యున్న సంగతులను స్పష్టముగా వినుచుండెను. "ఇంత రాత్రి జగత్సింహుఁ డేకారణమున వెళ్ళవలయునని తొందర పడుచున్నాఁడు." అని తలపోయుచుండెను.

ప్రక్కనున్న కిటికీలో నుండి రామమల్లుఁడు లేచి చూచెను. జగత్సింహుఁడు గుఱ్ఱమునెక్కి బయలు దేరుటకు సిద్ధముగా నుండెను. సత్రాధికారి నిట్లు ప్రశ్నించెను. "ఇక్కడ నుండి బూంది గ్రామమునకు వెళ్ళుటకు మంచి మార్గమేదైన నున్నదా ?"

సత్రరక్షకుఁడు, 'లేదు' అని జవాబు చెప్పెను.

జగ:—ఇక్కడ కెంత దూరము ?

సత్రర:—దాదాపు పది క్రోసులు.

రామమల్లుఁ డీ మాట విని "ఇతఁడు బూంది గ్రామము వెళ్ళుట కేమి కారణము ? నిశ్చయముగా నేదో దురుద్దేశ మున్నది.

ఇంక నిద్ర పోను ఇది యేమిటో కనుఁగొందును గాక!"

కొన్ని నిముషములలో నాతఁడు ... లేచెను. తెలిగొనస్త కిటికీలోనుండి ఒకసారికి దూకెను. చీఁకటిలో గుఱ్ఱపు శాల యొద్ద నెమ్మదిగా వెళ్ళి గుఱ్ఱమును కట్టిన త్రాళ్లు విప్పెను. జగత్సింహుని వెంట నంటి వెళ్ళు చున్నాఁడు. నాడెమును చప్పుడు వినఁబడకుండ నిరుకొనుచు యున్న వాని మూఁడు లాగెను. గుఱ్ఱము నెక్కి యొక్క దూరకంట పోవుచున్న టికి జగత్సింహుని గుఱ్ఱము నడక చప్పుడు వినవచ్చెను. అప్పుడు దాని మనస్సులో బట్టిపాటి భయము కలిగెను. దూరమున నొక్క సత్రము యొక్క చిన్న దీపపు వెలుతురు గాన్పించెను. తత్క్షణమే జగత్సింహుని గుఱ్ఱము నడక చప్పుడు డాగిపోయెను. ఆ సత్రము లోనికి జగత్సింహుఁడు వెళ్ళెనని యాతఁడు గ్రహించెను. ఆ సత్రము లోఁ గొట్టురు నరు మఁ పోవునంతలో వారి కొఱ్ఱ యాత్రి యెందఱో పోలేరు. కొంగలు. గోకీలు, మోసగాండ్రు, తలుపు బ్రద్దలు కొట్టు వారు, కాపీలు చేయు వారలు సాధు ఖాళ ఖాఁగానే యుండి ... మాట ... ఆత్మసాధ సము చేసికొనుటకుఁ గూడ చుందురు. జగత్సింహుఁ డిచ్చటకే యుద్దేశముతో వచ్చెనో కనుఁగొనుటకు రాజసింహుఁడు తొందరపడు చుండెను. ఆయన తన గుఱ్ఱమును దూరముగ నొక చెట్టునకుఁ గట్టియుంచి మిట్టపల్లముల కడ్డముగ చెట్లు కొమ్మల సందుల నుండి తూఁగుచుఁ బట్టి చివరకు జగత్సింహుని సమీపించెను. జగత్సింహుఁడును గుఱ్ఱమునొక చెట్టు క్రిందఁ గట్టి సత్రము లోనికిఁ బోఁబోవు చుండెను. రాజ సింహుఁడును చాల సవధానముతో వెనుక వెనుక వెళ్ళెను.

తక్షణమే యొక్క బిగులు వినఁబడెను. ఏదియో జగత్సింహుఁడు పనియందే యైయున్న దని యాయన గ్రహించెను. ... నీతనిని గలిసి కొనుట కెవ్వరో వేచి యుండవలయును. వాని దూరము

నుండి యీ సలహాలని తెలిసికొని ఒంటిచుటలేక బిగువిచ్చి యుంట వచ్చును. ... బిగులు వినిన ... ఎవడో యొక మనుష్యుడు ... వచ్చి ... బిగులూ ఉన్న తెలిసికొనుచుకొనెను. ... పిమ్మట నుజ్జీ యిద్దఱు ... వచ్చిరి. ... యొక చెట్టు క్రిందఁ గూర్చుండి ... జవ్వాడు కాకుండ ... పోగి వెంట వెళ్ళి ... యుండి యనా యానముగా వారి సంభాషణమును వినుటకుఁ దగిన స్థానమును జూచుకొనెను. ... వీలయ్యెను గదా ... వినెను.

... యిట్లు ప్రశ్నించెను. ...

జవాబు:— ...

జగత్సిం:— ఆ స్థలమును బాగుగాఁ జూచి వచ్చినారా!

జవాబు:— చూచి వచ్చితిమి.

జగత్సిం:— పని కాఁగలదా!

జవాబు:— కాఁగలదు.

జగత్సిం:— ఆపిల్లను జూచి వచ్చినారా!

జవాబు:— ఔను, చూచివచ్చితిమి.

జగత్సిం:— దానిని దీసికొని రాఁగలరా!

జవాబు:— తప్పకుండ.

జగత్సిం:— ఎప్పుడు?

జవాబు:— మీరు చెప్పినట్లు చేయఁగలము.

జగత్సిం:— నే నంతకు ముందే చెప్పితిని. ... నొక్కకన్ని చేయు

రూపాయల చొప్పున నిచ్చెదను.

జవాబు:— అటు లైన పని కాదు. ఇంక [illegible] సి నువల నున్న

జగత్సిం:— మీ కెంత కావలయును?

జవాబు:— మాకు మానిసి యొక టింటికి రెండు వేల రూప్యముల నీయ వలయును.

జగత్సిం:— ఇట్టి సామాన్య కార్యమున కిన్ని రూపాయలు కావలయునా?

జవాబు:— చాల కష్ట మైన పని.

జగత్సిం:— ఎందుచేత?

జవాబు:— ఇప్పుడు రాయమల్ల గోవిందుడు జానును రక్షించు భారము వహించినాడు. అది కాక యింకొక మాట కూడ వింటిమి. ఈ పిల్లకు జాల యాస్తి యున్న దట. ఆ యాస్తి నంతయు నెవ్వరో వంచించి యనుభవించు చుండిరట. దాని నెల్లను దరిగి సంపాదించి యామె కీయ వలయునని రాయమల్లుడు ప్రతిజ్ఞ బట్టినాడు.

జగత్సిం:— అది వట్టి యబద్ధము. ఎవరు మీకు జెప్పినది? ఎవడో త్రాగుబోతు వాడు చెప్పి యుండ వచ్చును.

జవాబు:— అయిన నై యుండ వచ్చును మాకు బని సులభముగా గావచ్చును. మాకు బై మాటలతో గాలక్షేప మెందులకు?

జగత్సిం:— రాయమల్లసాహేబు పిల్ల విషయమై రక్షించు భారము వహించిన మాట మీ కేమునుకొనెదరు? వట్టి గాలి మాట కావచ్చును.

జవాబు:— కాదు, కాదు. గాలి మాట కాదు.

జగ:— అది యే మైన నేమి. మీరా పిల్లను దీసికొని రాగలరా?

జవాబు:— ఔను. తీసికొని రాగలము.

జగ:— ఎప్పుడు ?

జవాబు:— ఈ రాత్రియే. అంతయు సిద్ధమైన సరి. మేము కోరినది మీరిచ్చుట కొప్పుకొనినచో సరి.

జగ:— ఈ రాత్రియే ! యెట్లు చేయఁగలరు ?

జవాబు:— ఆ భారమంతయు మాది మీరు మా మాటకంగీ కరించిన యెడల మీ పని నెరవేరును.

జగ:— ఇక్కడ నుండి బూంది గ్రామ మెంత దూరము.

జవాబు:— దాదాపు పది క్రోసుల దూరము.

జగ:— ఈ రాత్రియే పోయి వచ్చుటకు వీలు లేదు.

జవాబు:— ఆ మాట మీ కెందుకు ? మీ పని యగుట మీకుఁ గావలసినది. మీరు రెండు వేల రూపాయ లిచ్చుట కొప్పుకొనిన యెడల మేము మీ పనిని జేసి చూపించెదము.

జగ:— మంచిది. ఆ బాలికను నా యొద్దకుఁ దీసికొనిరండు. మీ మాటకు నే నొప్పుకొని యుంటిని.

వారలలో నొక్కఁడు:— ఒక్కొక్క మనుష్యునకు రెండు వేల రూపాయల నిచ్చెదరా ?

జగ:— రెండు వేల నిచ్చెదను.

వారిలో సంక నొకఁడు:— తరువాత మీరు పేచీ పెట్టిన మేము మీ మాట వినము.

జగ:— నే నిచ్చెదనని నోటితో మాట యనిన తరువాత నిఁక మాటలాడ వలసిన పని యేమున్నది?

అంతట వారిలో మూఁడవ మనిసి:— మేము ఆమెనుబట్టుకొని తీసి కొని వచ్చితిమి.

జగ— (విశేష వ్యగ్ర భావముతో నాశ్చర్యాన్వితుఁడై) "తీసికొని వచ్చితిరా ?" అని ప్రశ్నించెను.

జవాబు:—ఔను. తీసుకొని వచ్చితిమి

జగ:—ఎవరిని తీసుకొని వచ్చినారు.

జవాబు:—నాయని [illegible] స్త్రీని ఉరామని తీసుకొని వచ్చితిమి.

జగ:—ఎక్కడ నున్నది ?

జవాబు:— మూడుమూరుల పిలు [illegible] స్వామి వదలి పెట్టుచున్నా నాయుద్యోగము కొంచెము చీకటి పడిన తరువాత నూతి దగ్గఱ బట్టలు ఉతుకుచు వెళ్లుచుండగా జూచితిమి. [illegible] పిలయిన సముద్రము దాటి [illegible] వెంటనే పట్టుకొని లాగుకొని వచ్చి యొకచోట దాచి యుంచితిమి.

జగ:—ఎక్కడ ? ఈ స్త్రీ ఎలాగున ?

జవాబు:— ఇక్కడ [illegible] ఇక్కడనే.

రాయనుల్లు ఈ సంభాషణ విని లక్ష్మాగోపాలుని నెత్తిగొని వచ్చినని స్పష్టముగా దెలిసికొని తనను జంపి సరోటకిగా నామె [illegible] నను జగత్సింహుడీ దుర్మార్గమును నంతను జేయు చుండెనని తలంచెను. ఇది సందర్భము.

జగత్సింహుడు దక్కఱ [illegible] మనుష్యులును సత్రము వంక వచ్చుచుండగా. సత్రపు గుమాస్తాయని భయంకర కార్యము నందు వారలకు సహాయము చేయుచుండెనని రాయనుల్లు నను మానము తగిలెను. సత్రములో సకల చోర యాదుర్మార్గులు దూరమున ద్వారముగ వచ్చు గుఱ్ఱపు పదధ్వని విని చకితులైరి. సత్రసంరక్షకుని వారు వచ్చువారెవరని యడిగిరి. అతడును వెలుగుపడి యెవరైన వచ్చుచున్నారేమో యని చూచుచుండెను. ఇంక నెవ్వరును వచ్చుట లేదని చూచి యాతడు వారల ప్రశ్నకు వెంటనే జవాబీయలేదు.

జగత్సింహుడు:— 'ఎవరు వచ్చుచున్నారు' అని మరల సత్రగుమ

సత్యపాలుఁడు, ఇంక నే ప్రత్యుత్తర మీయఁగలేదు. ఎవ్వఁడో యొకఁడు ముసలివాఁడు పూర్తిగ వంగి తూఁగుచును దూఁలుచు నక్కడకు వచ్చి నిల్చి యుండెను.

౨౦

బందిసీకోర

పైఁ జెప్పిన సత్యగుప్త మహాత్ములను మత్తునే నోడలు మరచి యున్న ముసలివానినిఁ జూచి వింత నివ్వెరపడిరి. వారలు తమలోఁ దాము మాటలాడుకొనుచునే యుండిరి.

తల వంగిన వృద్ధుఁడు:— సత్యపాలకా! నాకీ రాత్రి యొక గది నద్దెకు చేయిచ్చెదవా? నే నిక్కడ నికఁ గూర్చుండలేను. కాళ్ళు రెండును నాలోనుండి నొప్పు చున్నవి. ఎక్కడ నైనఁ బండుకొన వలయును.

సత్యగుప్తుఁడు:— చాలు చాలు, ఓ పాపుఁడా! ఇంక నేటికి గది నద్దెకు రాదు. ఈ సత్రము నాదెక్కడిది! ఈ దినమున నన్ని గదులలోను మనుష్యు లున్నారు.

ముసలివాఁడు మత్తు చేతఁ దూలుచు వికృతముగా నృత్యమును జేయుచు 'పాప్పనిమునగా! పాప్పనిమునగా! నాయనా! చిలుకా! పాప్పనిమైన వారి బాగుగాఁ జెప్పితివి. చాల బాగుగాఁ జెప్పితివి. కొంచెము వినుము. మాఁడుము. బాబూ! బాగుగా మాటాడఁ జేసితివి. నిహా మెక్కడిది!

స. గు:— ఏమి బోయి యిక్కడి గడబిడ చేసెదవు. ఎందుకు ఓ నాయనా! ఈ దినమున నిక్కడ ప్రవేశము లేదు. నీ త్రోవ పట్టుకొని పొమ్ము. ఈ రాత్రి కిక్కడ వీలు లేదు.

వృద్ధు:— రాత్రి యెక్కడ బాబూ! యెక్కడ పడక కుదురును? రాత్రి చాల ప్రొద్దు పోయినది. లోపలి నుండి యెవరినైన నొక్కరిని వెడలఁగొట్టి నాకుఁ గొంచెము చోటిప్పించుఁడు. సత్రము లన్నియు రాత్రి యంతయు నిద్రపోయినవి. నేను రాత్రి యంతయు నూడుము ద్రాగినాఁడ. ఇప్పుడు నాకుఁ గొంచెము పండు కొనుటకు స్థల మిప్పింపుఁడు బాబూ!

సత్రపు విశేఖరి కర్కశ కంఠముతో 'నేను చెప్పుచున్నాను. ఈ రాత్రి యిక్కడ స్థలము లేదు. నీవు నీ దారిఁ (బొమ్ము)' అనెను.

వృద్ధు:— ఇక్కడ నుండి యింకొక సత్రమునకు దూర మెంత యుండును.

స. గు:— ఇంకొక క్రోసుదూరమున నుండును. ఈ మార్గము తిన్నఁగా నక్కడకుఁ దీసికొని వెళ్ళును.

ముసలివాఁడు నిట్టూర్పు విడిచి నేలఁ జతికిలఁ బడెను. అనేక విధముల నొడలు త్రిప్పుకొనుచు మూలుగుచు దిగ్గుకొనుచు పడుకుచున్న కంఠముతో, 'నాయనా! అంతదూరము యిక్కడి నుండి యొక్క యడుగు పెట్టలేను. బాబూ! నా కాళ్ళు లాగుకొని పోవుచున్నవి. కావలసిన సన్నమైన మోసికొని సెలవు బాబూ!' అని సత్రముముందు గడ్డిమీఁద సర్వముగాఁ బడి కనులు మూసికొని యొక్క క్షణములో గట్టిగా గురకపెట్ట నారంభించెను.

వాని వేషమును సంభాషణను జూచి యెవ్వరు ననుమానింపలేదు. సత్రపు గుమాస్తా వాని దురవస్థను జూచి యేమి మాటయుఁ జెప్పలేదు. అందఱును, 'పోనీ, ఎవఁడో ముసలివాఁడు మత్తెక్కి క్రిందఁ బడినాఁడు. అందుకు మనకేమి పోయినది.' అని యనుకొనిరి.

లోపల నున్న దుష్టులు వృద్ధుఁడు మత్తుచే నొడలు మఱచియున్న వాఁడని యోచించి తమ సంభాషణ వ్యవహారము నారంభించిరి

పిమ్మట వారి మాటలు పూర్తికాగానే యిద్దఱు మనుష్యులు వారు తీసికొని వచ్చిన బాలిక నచ్చటికి దీసికొని వచ్చుటకు మఱియొక గది యొద్దకు వెళ్ళిరి. సత్రేషు వారితోఁగూడ దుర్మార్గుల గుఱ్ఱములను దీసికొని వచ్చుట కళ్ళాలకు వెళ్ళెను.

వాండ్రి మాటల యభిప్రాయ మేమన, ఈ మనుష్యు లిద్దఱును జగిత్సింహాపురి నొక పర్వత సమీపస్థ గ్రామమునకు వెళ్ళి యక్కడ నొక బండి మీఁద నెక్కించి తమ డబ్బు తీసికొని యిచ్చుటకు రావలయునని యున్నది.

అక్కడఁ ద్రాగి క్రిందఁ బడి కుంభకర్ణునివలె నిద్రఁ బోవుచున్న ముసలి వాఁడు నిజముగా ముసలివాఁడును గాఁడు, మత్తెక్కి పడలేదు, నిద్రపోవుట లేదు. ఈముసలివాఁడు మఱి యెవ్వఁడును గాఁడు! రామమల్ల గోవిందుఁడే ఈ సంగతి పాఠకు లీవఱకే గ్రహించి యుండవచ్చును. అయిన నిక్కడఁ జెప్పుట మంచిది. వీండ్రు రహస్యముగా నాలోచించుకొను సంగతులపై నాయన లక్ష్యముంచి యుండెను. దీని మీఁద నేమి యుపాయము చేయవలయునని యాయన భావించుచుండెను. తన ప్రాణము పోవునని యాయనకు భయము లేదు. తా నొక్కఁడును దన ప్రాణము పోయిన నయిదుగురు మనుష్యుల నెదిరించి నిలువఁబడుటకు లేశమును భయముగాని సంకోచముగాని యాయనకు లేదు. కాని దానివలన లాభ మేమి? అయిదుగురు, అన్నిటికిని దెగించినవారు, దుష్టులు, ఆయనను పట్టికొని కొట్టినయెడల నేమి చేయఁ గలఁడు? ఈ బాలిక తారాబాయియే యైన యెడల నామె గతి యేమి కావలయును? ఆబాలిక యెంత మందభాగ్యురాలు. ఈ యాలోచనతో నాయన తల పగిలి పోవుచుండెను. ఏవిధముగా నీ దుర్మార్గులనుండి బాలను రక్షింపవలయును! ఇదియే యాయనకుఁ బట్టిన విచారము. చిట్టచివర కాయన, "ఎంతవఱకు జరుగునో

చూచెదనుగాక! ఏదైన నొక్క యుపాయము కాన్పించకుండునా!" యని స్థిరము చేసికొనెను.

తారకు నాపదమీఁద నాపద. చాల చిన్నతనమునుండియు నేదో యొక కష్టము. మొదట చిన్నతనమున నా స్త్రియంతయు నన్యాక్రాంతమైనది. తరువాత జన్మస్థాన భ్రష్టత్వము కలిగి వర్ధమాన గ్రామమున నుండవలసి వచ్చినది. పిమ్మటఁ జాలదినములనుండి నామె బ్రతికి యున్నదియుఁ జచ్చినదియు జాడ లేకపోయెను. తరువాత నామెను జూచి రఘునాధుఁడు మోహించి వివాహము చేసికొనవలయునని యెన్నియో ప్రయత్నములుచేసి విఫలమనోరథుఁ డయ్యెను. దురదృష్టవశముచే నా యభాగ్యురాలు, పాపము! తండ్రి యభీష్టమును నెరవేర్పఁ బోవుచుండ నా రఘునాథుని చేతిలోఁ జిక్కి బందిని యయ్యెను. రాయమల్లుని సహాయమే లేనియెడల నా రాత్రి యామె కర్మ మే మయ్యెడిదో చెప్పఁజాలము. పాఠకు లీ సంగతు లన్నియు నివరకే యెఱిఁగియున్నారు. ఈ విపత్తుల నన్నిఁటిని గడచి యేదో యొకవిధమున నామె యొడ్డునఁ బడినది. ఆమెకు వాసియుండు వాటు తప్పిపోయినది. కాని మగఁ నేమి యీ సూత్రనాపగ! ఇన్ని దినములైన తరువాత జగత్సింహుఁడు తార బ్రతికియున్నదని తెలిసికొని యీవిధముగ బాధించి యామెను జంపివైచి వేయవలయునని పరికరముల సమకూర్చుచుండెను. అయ్యో! అర్థమేగదా సర్వానర్థములకును మూలము! ధనకాంక్ష యెంత పాపిష్ఠిది! తారకు నా సంపదయే లేకుండిన నామెను హింసించువా రెవ్వరుందురు?

ఘటనాచక్ర మీవిధముగఁ దిరిగినది! ఎట్టి యద్భుత పరివర్తనము! ఎట్టి విషమ పరిణామము!.

ఎక్కడ మహాకీర్తిమంతుఁడగు గోవింద సర్దారుఁడు! ఎక్కడి హతభాగ్యురాలగు తార! ఎట్టి యపూర్వ సంయోగము! రాయమల్లు

హృదయమునను దయాప్రవాహమును బ్రహ్మదేవుఁడు ఉద్రేకింపఁ కున్నఁ దార యిన్ని దినములు జీవించునా! సందేహమే. ఇందు మహాదాశ్చర్యకరమైన మాటను రెండుసారులు తార యొక్క యాపదను సరియైన సమయమునఁ దెలిసికొని రాయమల్లుఁడు కార్యరంగమునకు వచ్చి చేరెను.

కొన్ని నిముసములు జరిగిన పిమ్మట నొడలు గగుర్పొడిచెడు నొక భయంకర కార్యము జరిగెను. ఆ దృశ్యమును జూచిన నెట్టి కఠోర హృదయమును గోమల మగును. శిలాఖండమైనను గరఁగి నీరై పోవును. అది యెదుటఁ బడెను.

ఆ లోమహర్షక దృశ్యమును జూచి రాయమల్లునివంటి స్థిరధీర నిర్మల స్వాంతుఁడును బుద్ధి భ్రంశము నొందఁగలఁడు.

ఆ యిద్దఱు దొంగలును, తారాబాయి సర్వస్వముగాఁ దీసికొని తిరిగివచ్చిరి. చూచినతోడనే రాయమల్లుఁడు తారాబాయిని నానవాలు పట్టెను. తార వెక్కివెక్కి యేడువసాగెను. 'అయ్యో! నాయనా! నన్నొక్కమాఱుగాఁ జంపివేయరాదా? యీ విధముగా నగము నగము చంపిన నేమి లాభము? మీకు నే నేమి యపకారము చేసితిని? నన్నెందుకీ హింస పెట్టెదరు? మీ యత్యాచారమునకు నాకుఁ గారణము కనఁబడుటలేదు. ఓయి భగవంతుఁడా! నన్నీహింసనుండి తప్పించుటకు దయగల భక్తుఁడు నీ వాఁ డెవ్వఁడును లేఁడా?' అని కేకలు పెట్టెను.

జగత్సింహుఁడు మాట కడ్డమువచ్చి, 'నేను నిన్ను రక్షించెదను. గాని వాండ్రు మువ్వురు; నే నొక్కఁడను; నే నేమి చేయఁ గలను?'

రాయమల్లుఁ డొక్కసారి భూమిమీఁదనుండి లేచి యొక్క క్షణమున మున్ముందుకు దుమికి మాఱు వేషమును దీసి. పాఱవైచి

హతభాగ్యురాలగు దారకు 'భయము లేదు. తారా! నే నిక్కడనే యున్నాను. నీకు హాని చేయుట కెవ్వరి తరమును గాదు.' అని చెప్పవలయునని బుద్ధి పుట్టెను. కాని యది యంత యుక్తము కాదని యాయనకుఁ దోఁచెను. క్రమముగా మంచి వీలు దొరకఁగలదని యాలోచించుచు దానికొఱకై యన్వేషించు చుండెను.

తారయొక్క యాక్రందనమును, దీనాలాపములను విని యామె హంతకుల భాజనస్వరూపమును జూచి రాయమల్లుఁడు దుఃఖ వివశుఁ డగుచుండెను. అతని గుండెలు బ్రద్దలగుచుండెను. ఇంక నాయన ధైర్యము నిలుపలేక పోయెను. ఆకలిఁ గొన్న పులివలె నా దుర్జనులపైఁబడి వారి దేహమును తుండ తుండెములుగాఁ జేయవలయునని యాయనకుఁ గోరిక యుదయించెను. ఇంకఁ జాలసేపు సహించుట కాయన కత్యంత కష్టమని తోఁచుచుండెను. ఆ దిక్కుమాలిన బాలిక యొక్క యాక్రోశము నింక నాయన వినఁజాలఁడు. హఠాత్తుగ నాతఁడు దొంగ నిద్ర నుండి మేల్కాంచెను. దీనికి గారణ మున్నది. ఏవిధముగనైనఁ దన సైగలచేతఁ దారకు భయములేదని యాశ్వాసించుట మంచిదని యతఁడు తలంచెను.

తార యా దురంతకుల ముందర హృదయభేద్యమగు దీన స్వరముతో నేడ్చుచుండెను; సహస్రవిధముల బ్రతిమాలుకొనుచుండెను; తన్ను వదలిపెట్టుడని ప్రార్థించుచుండెను; వారిలో నెవ్వారికిని హాని చేయలేదని తెలియపఱచుచుండెను. మరల రఘునాథుని దొంగల గుంపు చేతులలోఁ బడితినని తార చింతించుచుండెను, ఈసారి తప్పించు వారెవ్వరుందురని యామె తలపోయుచుండెను.

రాయమల్లుఁడు తూలుచుఁ దూలుచు వారి మధ్యకు వెళ్ళి నిలిచెను. విస్మృత భావముతో గద్గద స్వరమున 'నీ పిల్ల నెవరినో

పట్టుకొని వచ్చి కుక్కలవలెఁ జీల్చుకొని తినుట కెట్లుసిద్ధముగా నున్నారా! బాబా యీలాగటి మనుష్యులను దినెదరా!'

తార కెవ్వునఁ గేక వైచి యేడువ నారంభించెను. "నన్ను బ్రతికించుము నాయనా! నే నేమియుఁ దప్పు చేయలేదు. నే నేమియు వీరికి హానిచేయలేదు. నన్ను వీరలు బలవంతముగాఁ బట్టుకొని లాగు కొని వచ్చినారు. నన్ను వీరలు చంపివైచెదరు. నన్ను వీరలు—"

తార యింక నేమియు మాటలాడలేక పోయెను. గొంతుకలో నుండి మాట రాలేదు. భయముచేత గొంతు పూడిపోయినది.

రాయమల్లుఁడు మత్తుఁగొన్న వానివలెఁ దల యూగించి 'నీవు వీండ్రతోఁగూడ వెళ్ళవా! వెళ్ళనియెదవా!—వాండ్రు నిన్ను పీకుకొని తినియెదరు. అందుకు ముందు, నే నొక్క చిత్రము చేసెదను. నే నొక్కసారి నీ చెవిని గొరికెద నుండుము. ఎట్లుండునో చూచెదను.'

ఈ మాటలనుచు ఛద్మవేషధారియైన రాయమల్లుఁడు తూలుచు దూలుచు నొడలు మరచిన వానివలె నోరుఁ దెరచుకొని తార చెవి దగ్గఱకు వెళ్లెను. దుష్టులీ త్రాగుఁబోతు ముసలివాని చిత్రచేష్టలు చూచు చుండిరి. ఈ త్రాగుఁబోతువాఁడు తమ కార్యమున కడ్డము వచ్చు ననియే వారు తలంపలేదు. రాయమల్లుఁడీ మధ్యకాలములో శీఘ్రముగఁ దార చెవియొద్దకు వెళ్లి మెల్లఁగ "నీ కేమియు భయములేదు. తారా! నే వచ్చితిని." అనెను.

అటు పిమ్మటఁ దిరిగి యీ విధముగనే తూలుచుఁ దూలుచు వృద్ధవేషమును దాల్చిన రాయమల్లుఁడు ప్రశ్నించెను. "నీకు వీండ్రతో వెళ్ళుటయందు కిష్టములేదు! లేదా!"

తార, "లేదు, లేదు—వాండ్రతో నే నెన్నటికిని వెళ్ళను. దొంగలు. వాండ్రు ఖూనీలుచేయువాండ్రు! వారలు నన్ను నింటినుండి యెత్తుకొని వచ్చిరి." అనెను.

తారపై విధముగా జవాబు చెప్పెను. కాని యా వృద్ధుని నొకటి రెండు సామాన్య సంజ్ఞలచే వితండవాదిగా యామె గ్రహించెను. రాయమల్లుఁడే యా ముసలివాని వేషము వేసికొని మత్తు గొన్నవానివలె మాటలాడుచున్నాఁడని యామె తన తీక్ష్ణబుద్ధిచే సందేహము లేకుండఁ గనుఁగొనెను. వెంటనే యామె ప్రాణకోశమున నాశ సంచరింపఁ దొడఁగెను. ఇఁక తన కెవ్వరును హాని సేయఁజాలరని యామె గ్రహించెను. ఎట్టి భయానకావస్థలో రఘుచోరుని హస్తములనుండి మాతఁడు రక్షించి యున్నాఁడు. ఆయన సాహసమును నామె కనులారఁ జూచి యున్నది. ఇప్పుడు మాత్రమట్టి యాపదనుండి యాయన తప్పించఁగలఁడా యని సందేహింప నవసరమేమి?

రాయమల్లుఁడు:— పెళ్లట కిష్టము లేదా? యిష్టము లేదా? అటులైన నింత జగడ మెందుకు? (హసనాకారునివైపుఁ జూచి) ఎందుకు నాయనలారా! మీ రెందు కామెను బట్టుకొని యటు నిటు లాగెదరు? ఆమెను వదలిపెట్టుఁడు.

ఈ మాట వినఁగానే యొక దొంగవాఁడు రాయమల్లుని ముఖము దగ్గఱగా నొక పిస్తోలును గుఱిపెట్టి "ముసలివాఁడా! మత్తెక్కి యేడ్చుచున్నావు. నీ కెందుకురా యీ మాటలు? మా యిష్టము వచ్చినట్లు చేసెదము. నీ వెవఁడవుగా?"

పిస్తోలుఁ జూచి రాయమల్లుఁడు భయపడినట్లు నటించి పది బారల దూరముగాఁ బరుగెత్తి నిలిచి "పిస్తోలు వలదు బాబా! పిస్తోలు గుఱిపెట్టి యేమి చేసెదవు బాబూ! చంపెదవా యేమి బాబో!"

౨౧

అనుసరణ

దొంగవాఁడు పెద్దనవ్వు నవ్వి, 'చంపివేసెద నను కొంటివా ముసలివాఁడా! నీ వెందుకు మా పని కడ్డము వచ్చినవు?'

రాయమల్లు:— అయినచోఁ జూడుము. నీవు వట్టి పిరికి వాఁడవు. నేను ముసలి వాఁడ నయి పోతిని గాని యొక్క దెబ్బతో నీతలవగులఁ గొట్టువాఁడను.

ఆ మాట విని యా దొంగలును, జగత్సింహుఁడునుఁ గడుపు బగుల నవ్విరి.

ఒకదొంగ:— మేము 'పిరికి వాండ్ర' మయితే అయితిమి. కాని యిక్కడ నీ వీరత్వము వలన లాభ మేమియు లేదు. కాఁబట్టి మెల్ల మెల్లఁగా నిక్కడ నుండి వెళ్ళి పొమ్ము.

రాయమల్లు:— నే నంత సులభముగా వెళ్ళను. నే నీ యమ్మాయినిఁ దీసికొని పోయెదను.

జగత్సింహుని వేష భాష లన్నియుఁ బెద్ద మనుష్యుని వలె నుండెను. అంతకు పైన నాయన చూపించు భావభంగమునం జెప్ప టను దస్యుల హింసాలిపి వ్రాయఁబడి యుండ లేదు. వృద్ధ వేషమున నున్న రాయమల్లు నాతఁడు తెలిసికొనలేదు. రాయమల్లతనితో మాట కల్పించుకొని జగత్సింహుని దగ్గఱకు వెళ్ళి 'మీరు చూడఁగాఁ బెద్ద మనుష్యుల వలెఁ గనఁబడుచున్నారు. ఇట్టి యత్యాచారమును జూచి మీరును శావలెనే చేతగాని యట్టు లూరకొంటిరి. నేను చెప్పుచున్నాను రండు. మన మిద్దఱమును గలిసి ప్రయత్నము చేసిన నీ బాలిక నుద్ధరింపఁ గలము." అని చెప్పెను.

జగత్సింహుఁడు రాయమల్లుని చెవిలో 'పాంత్రతోఁ బోట్లా

డుటకు నాకు సాహసము లేదు. పెద్ద మనిషి వలె బోధించి యెంత దూరము చెప్పఁ గలను? చెప్పి చూచితిని. క్షత్రియుల కొలది కంత కంటె నెక్కువ యాగడము చేయఁ గూడదు.' అని చెప్పెను.

రాయమల్లు:— వాఁడి దగ్గఱఁ బెద్ద మనిషి చందంబున బోధించుచు, మహాప్రభురాజు వొద్దఁ జిక్కిన వానిని బ్రతికింపుమని ప్రార్థనము రెండును నొక్కటియే

జగ:— వీండ్ర పేరులు వ్రాసికొని యధికారులకుఁ దెలియఁ బఱుప వచ్చును.

రాయమల్లు:— ఈలోపుగా వాండ్రు చేయఁగల పనులఁ బూర్తి చేసెదరు.

జగజ్జీవనరావుగారు రాయమల్లుని మాటకు జవాబు చెప్పక దొంగలలో నొకనికి సన్న జేసెను. వాఁడా సన్నఁ గైకొని రాయమల్లుని సమీపించి యిట్లనెను. 'ఓరీ ముసలివాఁడా! నీవిట్లఁ బ్రేలాపన ప్రేలిన నిన్ను నిజముగా నీనాఁడే గుండు వేసి కొట్టివైచెదనురా!'

రాయమల్లుఁడు మత్తెక్కిన వాని వలె సంగ భంగముఁ గావించి 'నేనిఁక నొక్క యడుగు ముందుకు రాను. టూరేటు చేసి కొందురో చేసి కొందురు. నే నీతని దీసికొని పోయెదను' అనెను.

రాయమల్లుఁ డీమాట చెప్పిన మాత్రముననే యొక్క దొంగ యాతని నొక్కఁ ద్రోపుఁ ద్రోయుటకు ముందుకు వచ్చెను. వాఁడు చేయి చాచి కొట్టఁ బోవు సంతతిలోన ధ్యానమున రాయమల్లుని చేతిలోఁ జిత్తయి వెల్లకిలఁ బడెను. ముసలివాఁడు ప్రక్కఁ బడి నిలువ లేడను కొంటిరే! పడుచు వాఁడే క్రిందఁ బడినాఁడే?

తమ సహచరుని యవస్థను జూచి కడమ యిద్దఱు దొంగలు కోపావేశులై ప్రత్యర్థిపైఁ బడఁ దిరుగుకొని వచ్చిరి. రాయమల్లుఁడు తత్క్షణమే నడుమునకు నున్న తన యంగీనుండి రెండు పిస్తోళ్ళను దీసి

రెండుచేతులఁ దోసిఁ బట్టుకొనెను. దొంగలు వానిని జూచి విస్మితు లైరి. రాయమల్లుఁడు 'ఎవనికి సాహస మున్నదో రండు; ముందుగ రండు; ఒక్కొక్కని నొక్క దెబ్బతోఁ దలఁ బ్రద్దలు చేసెదను.'

ఈ సాహసమును జూచి జగత్సింహుఁడు కత్త్యలోని దీపము హఠాత్తుగ నార్పి వేసెను. తత్క్షణమే తారయొక్క జాలికరమైన యేడుపు వినవచ్చెను. దానిని బట్టి మగవాఁడు బలవంతముగా లాగుకొని వెళ్ళు చుండెనని తోఁచెను. వెంటనే తలుపు నొక్క త్రోపుఁ ద్రోసికొని యెవరో యొక్క దుముకున ముందుకు దుమికి వచ్చినట్లుగాఁ దెలిసెను. ఆటు తరువాత వెంటనే గుఱ్ఱము పరువెత్తినట్లు చప్పుడు వినవచ్చెను. ఎవఁడో యొకఁడు తార నెత్తుకొని పోవుచున్నట్లు రాయమల్లుఁడు తెలిసికొనెను. ఆయన కిటికీ తలుపు తెరచి పిస్తోలుతో నాలుగు బారులు వదలెను. ఒక దొంగ పాఱిపోవలయు నని ప్రయత్నము చేసెను. కాని వాఁడు దెబ్బదిని నేలఁ గూలెను.

రాయమల్లుఁ డాయన శాలనుండి బయటికి వచ్చి తాను తన గుఱ్ఱమును గట్టివైచిన చోటున కరిగి యక్కడనుండి వచ్చి యొక్క క్షణములో బయలు దేఱుటకు సిద్ధమయ్యెను. గుఱ్ఱము నెక్కుటకు ముందు రెండు మూఁడు సారులు పిస్తోలు కాల్చెను. ఆ ధ్వని విని జగత్సింహుని గుఱ్ఱమును, ఇంక నొక దొంగయొక్క గుఱ్ఱమును బెదరి పాఱిపోయెను. రాయమల్లగోపిందుఁ డింక నక్కడ నాలస్యము సేయక పాఱిపోవు చున్న దొంగల వెంటఁ బడి తరిమెను.

ఇక్కడ జగత్సింహుఁడును, సత్రపు విలేఖరియు, నింక నొక దొంగయు నాముసలివాని చర్యను జూచి నిశ్చేష్టులై యచ్చోటఁ జదికిలఁబడిరి.

సత్రపు:—అయ్యా! ఇది యేమి యాశ్చర్యము! ఈ ముసలివాఁడు

సామాన్యుఁడుగా లేఁడే !

జగత్సిం:— వాఁ డెవ్వఁడును గాఁడు. రాయమల్లుఁడే. వాఁడు నిజముగ నా వెనువెంటనే వచ్చుచున్నాఁడు.

దొంగ:— వాఁడే యైనఁ దార మనచేతులలోనుండి తప్పించుకొన్నది. రాయమల్లుఁడు తప్పక రాజారాము స్వాధీనమునుండి తారను రక్షించుకొనఁ గలఁడు. రాజారాము వాని చేతులలోఁ బ్రాణము బోఁ గొట్టుకొను పని తెలియుచు చున్నది. ఇదొంగ యథార్థము చెప్పెను. రాయమల్లుఁ డొక్కఁడే యిట్టి యసీమసాహసులును కాలాంతకు తుల్యులగు దస్యులతో యుద్ధము చేయుటకు ధైర్యము చేయఁ గల వాఁడు. అతఁడు నెక్కఁడే దస్యులను దుచ్ఛులనుగాఁ జూడఁ గలవాఁడు. అయిన ముందు రాజారామొక లెక్కలోనివాఁడు గాఁడు. వాని చేతులలో నుండి తార నుద్ధరించుట యొక విచిత్రము కాదు ; దుస్సాధ్యము కాదు.

జగత్సింహుఁడు నతని వెంట దస్యుఁడు నొక్క ముహూర్తమాత్రమైన వ్యవధి సేయక తమ తమ గుఱ్ఱములను వదలుకొనుచు సత్వరముగ వెళ్ళిరి. కాని యింత కొంత దూరమే యొక్కఁడికో యిక వలుగ తిరిగి [illegible] ఎంత వెదకినను గానఁబడ లేదు. జగత్సింహుఁడు నిరాశుఁడై 'ఆహా [illegible] రాయమల్ల గొంగుఁడే. నేను చేసిన దుష్ప్రయత్నము [illegible] విఫలమున్యేను' అనెను.

వారిద్దరు తిరిగి స్వస్థలమునకు వచ్చిరి. తార సవెహించి ప్రాణము నైన నుపేక్షించి గుఱ్ఱము నెక్కి [illegible] పాఱిపోయిన దొంగను వెంటఁ దఱుముచు రాయమల్లుఁ డరిగెను. తారను జంపునే మో యని భయముచేతనే యిదివఱకు రాయమల్లుఁడ దొంగలతో మొదట వివాదము పెట్టుకొన లేదు. కాని యిప్పుడ

II

చుండిరి. ఆ సమయమునను నొకఁడు ప్రతాప వేషమున నచ్చటకు వచ్చెను. వానికు లాతఁడెవ్వరో తెలియుంగుదురని తోఁచెను. రాయమల్ల గోవిందుఁడు.

ఇక్కడ నొక్కమాటఁ జెప్పు టావశ్యకము.- రఘునాథుఁడు దొంగల దళమునకు నాయకుఁడని యీ వఱకే చెప్పియుంటిమి. కాని యాతని దళమంతయు నొక్క సమయమున నొక్క స్థానమున నుండలేదు. వేఱు వేఱు స్థానములందు భిన్నభిన్న వ్యాపారములందు పది పండ్రెండుగురు మనుష్యులు గలిసి చిన్నచిన్న గుంపులుగాఁ గూడుచుండిరి. ఈ చిన్న గుంపులకుఁ బ్రత్యేక నాయకు లుండుచునే యుండిరి. ఆ నేతల యాజ్ఞానుసారము గుంపులు పనులుచేయు చుండెను. కాని వీండ్ర దళము నొకటియే నియమములు, ఒకటియే పద్ధతి క్రమము, ఒక ప్రకారమయిన సంకేతములు, ఇంగితములు గలవు. ఒక చిన్న దస్యుదళములోఁ జేరిన యొకఁ క్రొత్తవాఁ డింక నొక దళమున కపరిచితుఁడైనను వారల సంకేతములు నానవాళ్ళను గొన్ని చూపించిన తోడనే తమవాలోనివాఁడని తెలిసికొనఁగల్గును. రాయమల్ల గోవిందుఁడు ప్రతాపుని వేషమున నన్ని దినములు రఘునాథుని దళములోఁ గలిసి యుండెను. ఆయన యపరిచిత దస్యుదళముతోఁ బరిచయము చేసికొనుట కావశ్యకమయిన విషయము లన్నియును తెలిసికొనెను. ఈ ప్రతాపుఁడు రాయమల్లుఁ డనుమాట రఘునాథుఁడును, అతని దళమునకుఁ జెంద ప్రస్తుతము కారాగారబద్ధులైన కొందఱు నెఱుఁగుదురు. కాని వారిప్పుడు వచ్చి ప్రతాపుఁ డెవ్వరో చెప్పలేరు గదా! ఇంతియకాక రాజారాముని చిన్నదళము మధ్య భారతప్రదేశమునుండి చాల ధనము సంపాదించుకొని ప్రధానసత్వమున వహించి వచ్చెను. వారిత్రకుఁ బ్రతాపుని కీర్తి కలాపము లేమియును తెలియవు. ఈ సంగతుల నన్నిటిని బాగుగా నాలోచించి రాయమల్ల

గ విలుఖుఁడు నిర్భయముగా రాజేశ్వర్యుపత్యకమునఁ బ్రతాపుని వేషముతో రాజారామును గలిసికొనెను. అవసరమైన యన్ని గుర్తులను గుప్త సంకేతములను బొరపాటు లేక తెలిసియుండుటను జూచి యెవ్వరును వానిని వేషధారి యని యనుమానింపలేదు. ఆయనయు స్వల్ప కాలములో చంద్రజిత్తోఁ గలిసి మెలసి చాల పరిచితునివలె మాటలాడ నారంభించెను. రఘునాథుఁడు బందీకృతుఁ డయ్యెనని విని రాజారాము నాయకత్వమును వహింప నిచ్చగించెను. రాజారాము రఘునాథునివలెఁ బిరికి వాఁడు. రాయమల్లుఁ డాతని శౌర్యవంతునిగా నెఱుంగును. అనేక దినములకుఁ బూర్వ మొకప్పు డాయన రాజారాము నొక్కని కొండమార్గమున నడ్డగించుట తటస్థించెను. ఆయనకు రాజారాముతో ఘోరతర సంగ్రామము జరిగెను. పిమ్మట సైనికు లితరులు వచ్చినందున బందీకృతుఁడ నగుదునేమో యను భయమున రాజారాము పలాయనుఁ డయ్యెను. అప్పటినుండి రాజారాము మధ్యభారత ప్రదేశమున నే యుండెను. రాయమల్లుని కోరిక తీర లేదు. ఆయన వీరత్వ మెచ్చట నున్నను రక్షించుటకు సంతతము సంసిద్ధుఁడు. ఈ సారి యెప్పుడయినను రాజారామునితో యుద్ధము సంఘటించిన వాని బాహు బలమును, అస్త్ర శిక్షా నైపుణ్యమును, బరీక్షింప వలయు నని యెంతయో యాశ యాయన కున్నది. అట్టి దుర్ఘట సుయోగ మిప్పుడు తటస్థించు నేమో యను నాశతో రాయమల్లుఁడు ప్రతాపుని వేషము వేసికొని యచ్చటకుఁ జేరెను. దస్యు దళముతోఁ బరిచయముఁగ మాట లాడుట కాయన కేమియును గష్టము లేదు.

వేఱు మాటలు కొన్ని జరిగిన తరువాత రాజారాము డిట్లు ప్రశ్నించెను. "మంచిది, ప్రతాపా! రాయమల్ల గోవిందుఁడు

మనకు సర్వనాశము చేసినాఁడు. వానికిఁ దగిన శిక్ష మన మేమియుఁ బ్రతి హింస చేయఁ జాలమా ?"

ప్రతాపుఁడు:—ఎందుకుఁ జేయఁ జాలము? సులభముగాఁ జేయఁ గలము. వాఁడు యూరంతయుఁ దిరుగుచున్నాఁడు. నేనేమి చేసినను, ఎక్కడ కేగినను, ఎక్కడి కేగినను, ఆతని సంగతులు తెల్పుటకు కష్టము తెలియును. నిన్న నా చేతికి దొరకి నాఁటి కాఁడు నేమియుఁ జేయఁ జాలకపోతిని.

రాజారాముఁడు విస్మితుఁడై 'నిన్న వాఁడు కనఁబడెనా ! ఎక్కడనో చెప్పుము చూతము.' అనెను.

ప్రతాపుఁడు:—బూంది గ్రామము పోవు దారిలో.

రాజా:—వాఁ డే వేషము వేసికొన్నాఁడో చెప్పుము.

ప్రతా:—వాఁడు ముసలివాని వేషము వేసికొనెను.

రాజా:—అటులైన నిజమై యుండవచ్చును. వాఁడే కావచ్చును.

ప్రతా:—ఏమి ! నీవుఁ గూడఁ జూచితివా ?

రాజా:—తిన్నఁగాఁ జూచితినా, లేదు. వానినిఁ జూచినప్పుడు నాకు నాశ్చర్యమై పోయినది. ఇంకఁ గొంచెమైన వాని చేతిలో నా ప్రాణము పోయెడునది.

ప్రతా:—అటులైన జగత్సింహుని కోట నుండి బూంది గ్రామము నుండి యొక పిల్ల నెత్తుకొని వచ్చినది నీవేనా?

రాజా:—ఆసంగతి నీ కెట్లు తెలిసినది!

ప్రతా:—నాకుఁ దెలియదా! జగత్సింహుఁడు మొట్ట మొదట నన్నే యీ పనికి నియోగించినాఁడు. కాని నే నెందుకుఁ జేసెదను! జగత్సింహుని నే నెఱుఁగనా? యిదివర కొకసారి యిట్టి పనినే చేసితిని కాని నా కొక దమ్మిడీ యైన ముట్టలేదు. మనుష్యుఁడు నమ్మఁ దగిన వాఁడు కాఁడు. ఇంక నొక సంగతి

యున్నది. ఇప్పుడు నీవు తీసికొని వచ్చిన పిల్లకు రాయమల్లుని సహాయ మున్నది. ప్రాణాలు పోయినను సరే యామె నుద్ధరించుట కొరకు నే పనిచేయుదు. డబ్బు కొరకు నే నంత నుపాహాసమైన పని యెందుకు చేయ వలయును!

రాజా:— జగత్సింహుని నీవు నమ్మవా?

ప్రతా:— ఎట్లు నమ్మ మనియెదవో తెలియదు. పని చేయించుకొని డబ్బియ్యని వాని మాట నెవరు నమ్మెదరు! అంతే గాక యీ బాలిక వ్యవహారమును సంగతినే జంకుచున్నది. ఆమె కేమైన హాని కలిగిన రాయమల్లుడు వదలి పెట్టడు. రఘునాధుడీ బాలిక మూలముననే తన యాపత్తు కలిగి తో బందీకృతుడ దయ్యెను.

రాజారాము కొంచెము ఖతినొంది 'ఏమని చెప్పెదవు! అట్లైన నే జేసిన పని సర్వనాశన మైన దనియా కదా! ఈ బాలికను రక్షించుటకు రాయమల్లుడు కంత పట్టుదల యున్న యెడల జగత్సింహుని కొట్టక యేల వదలి పెట్టినాడు?'

ప్రతా:— ఇంక నది తెలియదు లేదా? నిన్న రాత్రి జగత్సింహుడు పట్టుబడి చచ్చునాడే. కాని బ్రతికినాడు

రాజారాము విస్మితుడై 'ఏ విధముగా' నని ప్రశ్నించెను.

ప్రతా:— ఆహా! ఆ విశ్వాస హీనుని కూర్పి చివర మాట వినుము. చిట్టచివర కతడు మూగ మగు నని భయమెత్తి నతోము నుండి పారిపోయినాడు. వెంట వెంట రాయమల్లుడు వానిని దరిమెను. నేను దాళ్ళ నమ్మచోట నుండి చూచుచు బ్రతుకును దక్కు కొన్నాను. వాని మీద నాకును కోప మున్నది. అతని చేత నే నేమియు జేయ లేను. ఆ మాయల మారి ముందర కొనుకు వచ్చిన నా కేమి!— నా కేమి నష్టము! నన్ను వాని చావే కోరు చున్నాను.

రాజారాము మొట్టమొదటఁ బ్రతాపునిఁ గొంత సందేహించెను. కాని యీ మాట లన్నియును విన్న తరువాత నతని సందేహము చాలవఱకు శాంతిగ్రాంత మయ్యెను. రాయమల్లుఁ డీవిధముగా మాటలాడుట కొక్కొక నిశేషకార్యసాధన యున్నది. అతని ప్రథమోద్దేశము తార యింకను రాజారాముని యొద్ద నవరుద్ధవశయందున్నదో లేదో తెలిసికొనవలయు నని, రెండవది జగజ్జీవను పై రాజారాముని కపటమ్మకము ఘట్టింపవలెనని. ఈ రెండుద్దేశములును నెరవేరిన వని వేఱుగఁ జెప్ప నక్కఱ లేదు.

౨౩

అనుసరించినందువలన ఫలము

ఈవిధముగా రాజారామును ప్రతాపునివేషముగ నున్న రాయమల్లుఁడును జాల సంగతులు మాటలాడుకొనిరి. రాజారాము తా నెక్కడెక్కడ నేయేవిధముగ దారులు గొట్టినదియు దొంగతనములు చేసినదియు సమస్తమును బ్రతాపునకు వర్ణించి చెప్పెను. ప్రతాపుఁడ నేక వాక్యములవలన దెట్టి వానియొద్దనుండి యనేక రహస్యకార్యములు తెలిసికొనెను. రాజారాము ప్రతాపునితోఁ జాల నమ్మకముగా వ్యవహరించుచుండెను. ఈవిధముగా దస్యుశిబిరమధ్యమున రాయమల్లుఁడు నిస్సహాయుఁడైనను సాహసముతోఁ దిరుగుచుండెను. ఇంతపనిఁ జేయఁగలఁడని రాజారా మూహించను గూడలేదు.

క్రమముగా సంధ్యాకాలము దాటినది. రాత్రి గాఢమైన చీఁకటి కమ్ముకొని యున్నది. దొంగ లందఱును వంటఁ జేసికొని భోజనముఁ జేసిరి. రాయమల్లుఁడును వారలతో భోజనము చేసెను. ఒక్కఁ డొక్కఁడే శిబిరమధ్యమున శయనించిరి. రాజారామును రాయమల్లుఁడును వారితోఁబాటు శయనించి నిద్రఁబోయిరి.

రాయమల్లుఁడు మాత్రము నిజముగా నిద్రఁబోలేదు. రాజారాము రహస్యముగా నొకనికి నాజ్ఞ నిచ్చుటకు రాయమల్లుఁడు కనిపెట్టెను. ఆ యాజ్ఞ ప్రకారము వాఁడు ఆహారసామగ్రిని దీసికొని యొక దిక్కునకు పోయెను. ఆ ద్రవ్యములు తారగోటలోఁ బెట్టఁబడుచున్నవని మాయావి గ్రహించెను. తార నచ్చట బంధీచేసిరో యాయనకు నిప్పటికిఁ దెలియదు. కాని యాస్థానమును గనుఁగొనుట యొక కష్టములోనిది గాదని గ్రహించి యాయన నిశ్చింతతో నుండెను. నాటక ధ్యాస చేయుచు రాజారాము నిద్రపోయెను.

రాత్రి రెండుజాములకు శిబిరమునకు నతిదూరమున గావలియున్న దొంగ లిద్దఱిలో నొకఁడు రాజారాము దక్కన కొండల దొంగలను నిద్ర లేపించెను.

రాజారాము, 'ఎందుకు?' అని ప్రశ్నించెను.

ద్వారపాలకు దన్యుఁడు—జగత్సింహుఁడను పేరుగల యొకఁడిప్పుడే చూడఁ గోరుచున్నాఁడు. వాఁడిటకుఁ గొంచమైన నా గుండె దెబ్బ తిని వచ్చెడువాఁడే కాని వాఁడు మన సంకేతములన్నియు బాగుగాఁ జెప్పి ప్రాణమును రక్షించుకొనెను.

రాజా:—వానిని దీసికొని రమ్ము—వానిని నేనెఱుఁగుదును. వానితోఁ బనియున్నది.

ఒక్క క్షణములోఁ ద్వారపాలకుఁడు జగత్సింహుని వెంట నిడుకొని వచ్చెను.

జగత్సింహుఁడు—(లోనికివచ్చి) ఆ బాలిక నీ చేతిలోనుండి పోలేదు కదా!

రాజా—లేదు.

జగత్—నీ వెంట నొకఁడు తరుముకొని వచ్చెను. తెలియునా?

రాజా—తెలియును.

జగత్—వాఁడెవరో తెలియునా !

రాజా—ఎవఁడు ?

జగత్—[illegible]

రాజా [illegible], "ఏమి చెప్పగలను ! అటువంటి మంచి పని యైనను. ఈ సారి [illegible] మోసముచేసి తప్పించుకొని వచ్చితిని."

జగత్—ఇట్లు చెప్పుటకు వీలుకాదు. నే నొక్కసారి యా బాలికను చూడవలయును. అంతవఱకు నాకు నమ్మకము లేదు.

రాజా—ఎం[illegible] ! [illegible]ట నమ్మకము లేదా !

జగత్—నమ్మ[illegible], [illegible]కము, మాట [illegible] ! సంతోషమువడ.

ఈ స[illegible] రాజా [illegible] ప్రతాపుని కొఱకై నలుదిక్కు[illegible] జూచె. కాని యాతఁడు [illegible]బడలేదు. జగత్సింహుని దిక్కు చూచి, '[illegible] ప్రతాపు నెఱుఁగుదువా ?' అని యడిగెను.

జగత్—ఏ [illegible] !

రాజా—ఎఱుఁగవా ! నీవు మొదట నీ కార్యమునకు వినియోగించిన ప్రతాపుఁడు.

జగత్—[illegible] నీవని చెప్పితిదే.

రాజా—[illegible] చెప్పలేదా ! అది యెట్లు ! వాఁ డెక్కడికి వెళ్లెను ! వాఁడీ !

రాజా [illegible] వెల్లపోయి నలుదిక్కులను, ప్రతాపుని కొఱకుఁ జూడ నారంభించెను. జగత్సింహుఁడు 'ఏమి ! ఏమైన[illegible] ! చెప్పుము' అని యడిగెను.

రాజా—ఎవఁడో [illegible] [illegible]తయు గడబిడచేసి పోయెను. నీతో [illegible] [illegible]నుమ్న [illegible]ట—నీవు వానిని [illegible]యోగించితి [illegible]ట—[illegible] [illegible]సారి వాని దబ్బగ [illegible]సితివట—[illegible]నాథుని సంగతి యంతయుఁ జెప్పినాఁడు. [illegible] సంకేతములు,

సంజ్ఞలు, సమస్తమును వానికిఁ దెలిసెను. అగ్నియు సరిగా జూపించినాఁడు. వాఁ డెక్కడికి వెళ్ళినాఁడు!

రాజారాము చాల మనస్థైర్యమును గోల్పోయిన వాఁడై నలుగక్కులను దిరిగి తిరిగి చూచి ప్రతాపునితో వెంటనే ప్రారంభించెను. చిట్టచివరకు వానిని నెచ్చటను గాంచక రాజారాముఁడు, 'పాఱిపోయినాఁడు—వాఁడు నిక్కముగా మోసగాఁడు! శ్రీ వేషము పెట్టుకొని నాతో మాటలాడినాఁడు. నీవు వచ్చుటను జూచి కనఁబడకుండఁ బాఱిపోయినాఁడు.'

జగత్సింహుఁడు నిట్టూర్పు విడుచుచు నొకమూలఁ జతికిలఁబడెను. గోవిందుఁడు పీలవోయెను. 'ఈ మాట లన్నియు నిజమైన యెడల నా జీవితము లేదన్నమాటే. నా ద్వేషము నా యాలోచనము వృథ యగుచున్నది. వాఁడు పాఱిపోయిన యెడల నా జీవితము వెఱపోయి యుండును.

రాజా:—ఓహో! నా కిప్పు డంతయు నర్థమైనది. ఇది యంతయు రాముమల్లు గోవిందుని మోసము. ఓఁ! ఎంత భయంకరమైన మోసము! ఎంత భయంకరమైన సాహసము! కొంచెము జంకైన లేక మాతో మాటలాడి కలసి మెలసి యున్నాఁడే. మాతోఁ గూడ నుండెను. నా కింతకు ముందే ప్రశ్నించెను. ఎంత టక్కరి వేసము వేసినాఁడు!

రాజారాము ప్రతాపునితో మాటలాడిన చోటు లన్నియును జెప్పెను. తారసించిన స్థానమును జూడవలయునని జగత్సింహుఁడు కోరెను. మంత్ర ముగ్ధులైనవారివలె దొంగలందఱును గొంచెము దూరములోనున్న యొక పురాతన గృహమునకు వెళ్ళిరి. మొట్టమొదట రాజారామునకు భగ్నగృహమునఁ బ్రవేశించి యచ్చటఁ జూచి, 'లేదు—లేదు. తీసికొని పాఱిపోయినాఁడు. సర్వనాశనమైనది.'

క్రోధ, క్షోభములచే రాజారాము పండ్లు పటపట గొఱికెను. 'నేను దస్యులను భూతములను నమ్మను. కాని యీ గాయమల్లుడు మనుష్యుడా భూతమా యని యనుమానము వేయుచున్నది. వీడు భూతముకంటె సామర్థ్యము గలవాడు. వీనిపని యంతయు మాయ గారడీవలె నున్నది. పిశాచసాహసము చేసినాడు.'

సందేహము బాగుగా దీర్చుకొనుటకు జగత్సింహుడు దీపమును దీసికొనివచ్చి లోపల మూటముల్లెల నన్నిటిని వెదకి చూచెను. వానిలో నొకచోట మూలనుండి యొక కాగితపు ముక్కను బట్టుకొని వచ్చెను. రాజారాము దానిని దీసికొని జగత్సింహునకు జదివి వినిపించెను.

"మందభాగ్యురాలగు తారయొక్క కష్టసుఖముల భారమును నేను గ్రహించినాను. నే నిప్పు డామె సంరక్షకుడను. ఆమె యెడల నత్యాచారము సేయువాడు నా పరమశత్రువు. యముని వలె నేను వానివెంట నీడవలె దిరిగెదను జాగ్రత్తగా మెలగుకొనుడు. ఎవరైన దార కపకారప్రయత్నము చేసినయెడల వాడు మృత్యుమార్గమును వెదకుచున్నాడని యర్థము.

శ్రీ రాయమల్లసాహెబు"

ఈ చీటి చదివినతోడనే జగత్సింహుని మోము ముడతలు పడినది. గుండె లదరెను. దీర్ఘనిశ్వాసము లారంభమాయెను. వాడిట్టు లాలోచింప దొడంగెను. 'తారయొక్క ఆస్తి విషయము రాయమల్లుని కెంతవఱకు దెలియును? ఆమె యెవరి బిడ్డయో, యామె యాస్తిని మోసముచేసి యెవ రనుభవించుచున్నారో, యిది యంతయు నాయనకు దెలియునా? ఆయన నిజముగా దారయొక్క యాస్తి నంతను సంపాదింపవలెనని ప్రయత్నము చేయుచుండెనా? నిజమైన నా యైశ్వర్య భోగపు దినము లంతము నొందినవి.'

న్యాయస్థానములలో జగత్సింహునకుఁ దిరిగి తిరిగి వ్యాజ్యము జయమైనను ఇప్పుడున్న తార నిజమైన తారయని ప్రమాణము కాకపోయినను రాయమల్లుఁడు తారయొక్క సంరక్షణము తీసికొని నాఁడని విని వానికి సంతోషముకన్న స్తంభితమయ్యెను. జగత్సింహుని వ్యాజ్యము పూర్తియైనను ఏదో యొక విధమునఁ దారను తన హస్తగతము చేసికొనవలయునని యతఁడు ప్రయత్నము చేయుచుండెను. ఆ జయసింహుఁడు జబ్బుపడకపూర్వ మాతఁ డెంత ప్రయత్నము చేసినను కార్యము సాధింపలేకపోయెను.

ఇన్ని దినములనుండి పెక్కుసార్లు తప్పించుకొని పోయెను. గాని యీ సారి తప్పించుకొనుట రాయమల్లున కంత సులభము కాదని జగత్సింహుఁడు తెలిసికొనెను. రాయమల్లు డెంతవఱకు నే కార్యము నందును విఫలమనోరథుఁడు కాలేదు. తార యాస్తి నంతను తిరిగి సంపాదించుట యందు విచిత్ర మేమున్నది. రాయమల్లుఁడు క్రమ ప్రకారము ప్రయత్నము చేసినయెడల నేవిధముగనైనను ప్రమాణాది సంగ్రహము గావించి న్యాయస్థానములో వ్యాజ్యము వేయును. జగత్సింహుఁ డిన్ని దినముల కీ ప్రమాదమును గ్రహించెను. అతఁ డుచ్చైస్స్వరమున, 'ఇంక మనమిప్పుడే రాయమల్లుని వెంటఁ దరుముదము. వాఁ డెంతదూరమో వెళ్ళి యుండఁడు. రాయమల్లుని జంపి తారను నా చేతికిచ్చినవానికిఁ పదివేల రూపాయలు బహుమతి నిచ్చెదను. మన మింతమంది కలిసి యొక్కని చంపలేమా?'

దొంగ లందఱు నొక్క గంతు వేసి నిలువఁబడిరి. మఱు క్షణములో నందఱును గుఱ్ఱముల నెక్కి బాణవేగమున రాజేశ్వర్యుపత్యకమునుండి బయలుదేరి బయటకు వచ్చిరి.

౨౪

బందీ విమోచన

దొంగ నాయకుడు నిద్రం బోవుచున్నపుడు రాయమల్లుండు గట్టి పట్టు చున్నట్లు నటించుచు నేదయు నుపాయము నాలోచించు చుండెను. ఈవంకర తలపుల [illegible] [illegible]. పిమ్మట బందిఖానా గాఢ సుషుప్తి యందున్నట్లు జూచి నెమ్మదిగా [illegible] [illegible] లేచి ఆ రసు [illegible] బోయెను. కొంచెము దూరము ముందుకు వెళ్ళి పర్వతాంత రాళమున నొక [illegible] కట్టిన, పడిపోయిన ఇంటి నొక దానిని జూచెను. హఠాత్తుగా జూచిన నది యొక ప్రాచీన దుర్గమువలెఁ గానుపించును. పూర్వ [illegible] రాజ స్థానమున నెవ్వరో రాజు వేసవి కాలము [illegible] నిర్మించిన యిల్లు కావచ్చును. చాలకాలము నుండి దాని నెవ్వరును వాసము చేయుట లేదు. ఆ నిర్జన భగ్నమందిర మిప్పుడు దొంగల కావాసముగాఁ బరిణమించెను.

ఆ భగ్నమందిర ద్వారము చేరఁగా నెవ్వరో యేడ్చు చున్నట్లు కొంచెముగా వినవచ్చెను. ఆయన మనస్సులో, 'ఇచ్చటనే నిశ్చయముగ దొంగలు తారను బందిగాఁ జేసి యుండ వచ్చును. అయ్యో! మందభాగ్యురా లెంత దుఃఖము ననుభవించు చుండెనో గదా!' అని తలంచెను. విద్యుద్వేగముతో నతఁడు లోపలఁ బ్రవేశించెను. ఎదుటనున్న ప్రాంగణ మంతయుఁ జెట్టుచేమలతో నిండి యుండెను. రెండు ప్రక్కలను రెండు గదులు వాసయోగ్యముగ నుండెను. అందొక్క వైపున గదిలోనుండి యస్పష్టమగు రోదన ధ్వని బయలువెడలు చుండెను. ఆయన వెంటనే యా కక్ష్యలోఁ బ్రవేశించి మెల్లఁగా 'తారా! తారా! నీ వక్కడ నున్నావా...?' అని పిలిచెను.

తార 'మీ రెవరు?' అని ప్రశ్నించెను.

రాయమల్లు:—తారా! నేను రాయమల్లుడను. నేను వచ్చినాను. నాకింత వగవను నానావాలు కట్టినావా? నిక్కువముగా వేగల...?

తార:—(మిక్కిలి యాశ్చర్యముతో సంతోషముతో) యేమీ వచ్చితిరా! యిటులైన నే బతికియున్న దానను. ఇది రవనాగాళ్ళకు ... చంపుచున్నారు. నిన్ను రక్షింపుమని ... ప్రార్థించుచున్నాను. ... వేచి నడవ జాలను, నన్నిక్కడ చేతులు కాళ్ళు కట్టి పడవేసినారు?

రాయమల్లుడు కత్తి గొనుకొని సంభ్రమించి ఇంటిలో నున్నట్లు తార యవస్థను జూచెను. పిమ్మట జేబులోనుండి యొక కత్తిఁ దీసి దారను కట్టివేసిన త్రాళ్ళను గోసి వేసెను.

రాయమల్లుడు:—తారా! నడువుము. మాటలాడుటకుఁ గాలము లేదు.

తార మాఱుమాట చెప్పలేదు. రాయమల్లుఁడు చెప్పిన ట్లెల్లఁ జేసెను. ప్రాణాపాయసంశయము గాక బొరియల చాటున దాగుకొనుచు రెండు రవ్వలు దాటుచు నిశ్శబ్దముగాఁ జాలదూరము వారిద్దఱును పోయిరి. ఒకచోటఁ జేరిన పిమ్మట రాయమల్లుఁ డిట్లనియెను. 'తారా! ఇఁక భయము లేదు. ఇప్పుడు మనము సురక్షిత స్థలములోనికి వచ్చితిమి. రాజేశ్వరీపట్టణమునకు పోవుటకు వెళ్లుటకు రెండు మార్గము లున్నవి. దొంగల వారికిని దెలియవు. వారల కొక్కమార్గమే తెలియును. నాకు రెండవ మార్గము కూడఁ దెలియును. ఈ రెండవ మార్గ మిచట రహస్యముగా నున్నది. ఒకవేళ దొంగలు మనలను వెదకికొనుచు నంతవఱకును వచ్చిరేని మన మనాయాసముగా వారి బారినుండి తప్పించుకొనఁ గలము. వారలింతవఱకు మనలను తెలిసికొనఁ గాని యెడల నేను యింకొక మార్గము నవలంబింతము. దొంగలు రాజేశ్వరీపట్టణమునకు వచ్చుమార్గము కూడ నే నెఱుంగుదును. నేను వచ్చినది కూడ నామార్గమే. నాసికేఁ గొంచెము దూరమున నే నా గుఱ్ఱమును గట్టివేసితిని. నీవచ్చుట నాకిఁ గనఁబడక పోవుటతో నేనే

నేను నిన్నుఁ దీసికొని వచ్చితి నని వారు తలంతురు. కాన మన మిచ్చట నిశ్చింతతో నుండఁ జనదు. నా తండ్రియును గలిసి మా వెంటఁ దఱుముకొని వత్తురు. ఏమార్గమున నేను వచ్చితినో మనము నా మార్గముననే సత్వరముగఁ బోవచ్చును.'

తార యాతురతతో, 'ఆ త్రోవను వదలి యితర మార్గమున నెందుకు వెళ్ళఁగూడదు?'

రాయమల్లు:— ఈ మార్గమున వెళ్ళినఁ ద్వరితముగా వెళ్ళవచ్చును. గాని యీ మార్గమున వెళ్ళిన నొక్కసారిగా గుఱ్ఱము నెక్కి పోవచ్చును. అటులైన మనలను బట్టుకొనఁ గలవారెవ్వరు?

తార సందేహించక యందుకు సమ్మతించెను. అటుపిమ్మట దస్యులు రాజేశ్వర్యుపత్యకమునుండి బయలు దేరిరి. రాయమల్లుఁడును దారయు బయటకు వచ్చి సత్వరముగ నొక్క గుఱ్ఱము నెక్కి వెడలిపోయిరి.

తారను బట్టుకొనుటకు దొంగలు బూందిగ్రామము వఱకును వెళ్ళుదు రని రాయమల్లుఁ డనుకొనెను. అందుచేత నాతఁడు యీ మార్గము వదలి యింక నొక త్రోవఁ ద్రొక్కెను.

౨౮

మఱియొక ప్రయత్నము

ఈ సారి తారను దొంగల బారినుండి రక్షించి రాయమల్లుఁడు బూందిగ్రామమున కామెను బంపలేదు.

పర్వతప్రదేశమున, కావలిప్రక్క నపాతలమున నొక్క చిన్న నగర మున్నది. ఈ స్థానమునఁ దారయొక్క తండ్రిగారి యిల్లున్నది. ఇది చాల పెద్దది. రాజభవనమువలె సమస్త సదుపాయములుఁ గలిగియున్నది.

మనుష్యులు బండ్లు గుఱ్ఱములు మొదలైన వానితో నెక్కువ భాగ్యవంతుల కవసరమైన వాని యన్నిటితోను సిరి సంపదలతోఁ దులఁదూగుచుఁ గారతండ్రి యూరేలుచుండెను. కాని పాపము ! ఎవరిధనమెవరికి దక్కునో ! ఆరాజైశ్వర్యమంతయు నిప్పుడు జగత్సింహుని యనుభవములో నున్నది.

రామమల్లుఁడీనగరమునకు వచ్చి తార నిశీథులకెవ్వరికిని దెలియని యొక సర్వస్థానమునఁ బోలీసువారల సంరక్షణక్రిందనుండి యామె యాస్తిని గూర్చి యెవ్వరెవ్వరే యే వాఙ్మూలము లియ్యఁగలరో విచారించుచుండెను.

అంతట జగత్సింహుఁడు నింటికి తిరిగివచ్చి యేవిధముగ రామమల్లుని హస్తమునుండి తప్పించుకొనవచ్చునో యని యోచించుచుండెను.

వాని ముఖ్యముఁడగు విశ్వసిష్టి రఘునాథుని నెంచెను. ఓహో రఘునాథుఁడే. దొంగయొక్క వ్యవహారము నంతయు నెఱుఁగును. ఆరఘునాథుఁడు రామమల్లుని ప్రయత్నముచే బందిఖానమునఁ గారాగారబద్ధుఁడై యున్నాఁడు. విపత్తునం దున్నప్పుడు వాఁడు తనకుఁ దెలిసిన వ్యవహారములనెల్ల నొప్పుకొనునేమో, అట్లొప్పుకొనిన జగత్సింహునికి కష్టము కావున జగత్సింహుని వాని నెట్టులైన బందిఖానమునుండి తప్పించవలెనని యున్నది. వాఁ డిప్పుడే కారాగారమునం దున్నాఁడని జగత్సింహుఁడు విచారించ నారంభించెను. రెండు దినములలో వాని సంగతి కనుగొనఁ గలిగెను. పిమ్మట గష్టపడి వానిని బందిఖానమునుండి రప్పించు నుపాయము చేయవలసియుండెను. వానికి స్వేచ్ఛనిప్పించుటయే పని. ఈయుపాయమేదనఁగా వాఁ డిక నొకచేఁత ప్రయత్నము చేసెను. ఎక్కడెక్కడనో వెదకి వాని పోలికగల వాఁడొక మనుష్యుని బట్టుకొని వచ్చెను. వీఁడును దొంగలలోని వాఁడే. పట్టణ

ములలో నివాసముండి యెక్కడెక్కడ దోచుకొనుటకు వీలగునో ముందు కనుగొని మాటచెప్పెడు వాడు. ఇట్టి వేగులగు వారలు ప్రతినగరమునను (ప్రతిగ్రామమునను) రఘునాథుని కసంఖ్యాకు లున్నారు. వీడు నటువంటివారిలో నొకడు. రాయమల్లుని పరాక్రమముచే నలుదిక్కులను దొంగలు పట్టుపడినారని తెలిసి వాడిక నటువంటి కార్యములంతగ నలుగ జేసికొనుటకు సాహసించుట లేదు. కావున వాడు సంపాదన లేక యాకలికి జాల బాధ పడుచున్నాడు.

జగత్సింహుడు వానిని బిలిచి, 'నీ వొక్కపని జేయగలవా! నేను నీకు అయిదు వేల రూపాయ లిచ్చెదను." అని యడిగెను.

వాడు వాని స్వప్నమున కైన నేబదిరూపాయలును గనుల జూడలేదు. కావున నయిదువేల రూపాయ లనిన వానికి కుబేరుని భాండారము దొరికినట్లై యుండెను. మనస్సులో 'నేను నయిదు వేలరూపాయ లొక్కసారి సంపాదించి యొక్కదినమున భాగ్యవంతుడ నయ్యెద' నని యాలోచించెను. ఆశ్చర్యము నొంది సంతోషముతో వాడు 'ఏమి పని చేయవలెను' నని యడిగెను.

జగత్ — అరే అబ్బాయి! జయిలులోనికి వెళ్ళెదవా?

వానికేమియు నర్థము కాలేదు. రూపాయల మాట విని వానికి నోడలు తెలియుట లేదు. అందుచేత వాడు కారణమేమని యడుగుట లేదు. జయిలుకు వెళ్ళుటకు సిద్ధమైనాడు.

జగత్సింహుడు వానిని తన యింటికి దీసికొని వెళ్ళెను. అచ్చట వాని కన్ని సంగతులను జెప్పెను. వాడందులకంగీకరించెను.

౨౬

దురభిసంధి

రాయమల్లసాహెబింతవఱకు నేపని చేయుచున్నదియు నెవ్వరు నెఱుగరు. కాని యాయన యెక్కడకు వెళ్ళిన నెవ్వరో వెంట ననుసరించి

తిరుగుచున్నటు లున్నది! ఇంత కాలమునుండి యపరాధపరిశోధకుఁడుగాఁ బనిచేయుచున్నాను. కాని యీతనివెంటబడి తిరుగుట కెవ్వరును సాహసింపలేదు. ఆయన చాల ప్రతాపవంతుఁడు. అఖండ వ్యాపార శ్రీమంతుఁడు. వానిపేరు విన్న దొంగలు దోపిడీగాండ్రు దూరముగాఁ బారిపోవుదురు. ఇప్పుడు కొన్ని దినములనుండి యెవరో కొందఱాయన ననుసరించి తిరుగుచుండిరి. ఎక్కడికి వెళ్ళిన నక్కడ నాతనిపై నెవరో విశేష లక్ష్యముంచి చూచుచుండిరి గ్రామములోఁగాని కొండ ప్రదేశము నందుగాని పోవుచున్నప్పు డొకరిద్దఱు ముఖము ముసుగుచేసికొని హఠాత్తుగా నాయన ప్రక్కనుండి వెళ్ళుచుండిరి. ఒక్కొక్కవేళ నీయన యొక్కడనైన నిలిచియున్నపుడు దూరమున నిలువఁబడి యీయనను గనిపెట్టి చూచుచు మాటలాడుచుండిరి. రాయమల్లుఁ డెప్పుడు నిట్టి యాపద నెన్నఁడును జూడలేదు. ఈ సారి యింక నొక యుపాయ మేమియు లేక జగత్సింహుఁడు తనను జంపింపఁ జూచుచున్నాఁడని రాయమల్లుఁడు మనస్సులో నూహించెను. అవిధముగా జగత్సింహుఁ డిల్లి కష్టములనుండియుఁ దప్పించుకొనవచ్చునని యోచించి యుండ వచ్చును ఇందువలన నాయన యేమైన భయపడెనా? లేదు. భయ మెవ్వరికైన నుండవచ్చును. గాని యాయనకు భయమనునది లేదు. ఈ సంగతులు వినినను జూచిన నేమాత్రమును భయ మాయనకుఁ గలుగలేదు. కాని తారకొఱకు మాత్ర మాయన విచారించుచుండెను.

బూంది గ్రామమునుండి రావలసినదని యజయసింహున కుత్తరము వ్రాసి పిలిపించెను. మంగళుఁడుకూడ వచ్చెను. తారను వర్ధమానపురమున విడిచిపెట్టిన రాజపుత్రినిఁ జాల వెదకి కనుఁగొని తీసికొని వచ్చెను.

ఈ విధముగఁ గొన్ని దినములు గడచిన పిమ్మట నొకనాఁడు రాత్రి చీకటిపడ నింటినుండి బయటకు రావలసివచ్చెను. అప్పుడు

హఠాత్తుగ నతని రెండువైపులనుండియు నిద్దఱు మనుష్యులు మెఱుపు మెఱిసినట్లు బయలుదేరిరి. వీరి నింతకు మున్ను చూచినట్లులేదని యాయన తెలిసికొనెను. కారణమేమో యాయన తెలిసికొనలేదు. ఆ దినమున నాయన యొద్ద శస్త్రాస్త్రములు యేమియులేవు. ఆ యిద్దఱు మనుష్యులును కొంతదూరము ముందుకువెళ్ళి వెనుకకు తిరిగి చూచుచు దమ్మనుగూర్చి మాటలాడుచున్నట్లాయనకు దోచెను. ఆయన వెళ్ళుచున్న సందులో మనుష్యసంచారమసలు లేదు. ఆయన యావేళ నాస్థానమునుండి వేళకు బయలుదేఱనందున వెంట వచ్చుచున్న యిద్దఱు మనుష్యులును తమచేతిలోనికి దొరికిన నతఁడు తప్పించుకొని పోవునేమో యను యాతురపడి బెదురు. ఈ సంగతి నంతయు నాలోచించి యాయన వెనుకకు దిరుగక ముందుకే పోవ నారంభించెను. ఆ జనశూన్యమైన సందునందితఁడు ముందు వెళ్ళిన యిద్దఱుగాక మఱి యెవ్వరును లేరు. ఇంక కొంచెము దూరమువెళ్ళిన తరువాత వారు తన నాక్రమింతురని యాయన యనుకొనెను. అంతట కొంతవడి చింతించి యాయన యొక సారాయంగడిలోఁ బ్రవేశించెను. అదృష్టవశముచేత నాయన యనుచరుఁ డొక్కఁ డక్కడ నుండెను. ఆ మనుష్యుని మాఱువేషము చూచి మొదట రాయమల్లుఁ డాతని నానవాలు పట్టలేదు. కాని వాఁడు రాయమల్లుఁడు ప్రవేశించిన మాత్రమున లేచి యాయన యొద్దకు వచ్చి యభివందన సంజ్ఞ యాచరించెను.

రాయమల్లుఁడు మెల్లఁగాఁ బ్రశ్నించెను. 'ఇక్కడ నేమిపని యజిత్ ?'

అజిత్:—మీ రెవరివెంబడి గనిపెట్టి యుండుమని యంటిరో వారి వెంటనే యుంటిమి.

రాయమల్లు:—ఇక్కడ నింకను మనవార లెవరున్నారు ?

అజిత్:—వారుగూడ సేఫుగ నున్నారు.

రాయమల్లు:—నీయొద్దఁ బిస్తోలున్నదా?

అజిత్:—ఉన్నది.

రాయమల్లు:—నా కిమ్ము. మీరు సిద్ధముగ నుండుఁడు. ఇప్పుడే యొక భయంకర కార్యము కానున్నది. నే నొకని గనిపెట్టి చూచుచుంటిని. వానిని వదలి పెట్టరాదు. వాని బట్టుకొనుట కుపాయము చేయుఁడు. నేను వచ్చెదను.

ఈ మాటలు చెప్పి రాయమల్లుఁడు పిస్తోలు పట్టుకొని వెడలి పోయెను.

సారా అంగడియందుఁ బది పండ్రెండుమంది బాగుగా నిషా యెక్కునట్లు త్రాగి తిరుగుచుండిరి. కాని వారిలో నేమియుఁ ద్రాగకుండ మత్తెక్కిన వారివలె నటించుచు వారితో సహవాసముగా నిషా పనులు చేయుచున్న వారు కొందఱు గలరు. వారే రాయమల్లుని యనుచరులు.

బాటమీఁద జనసంచారము లేదు. సారా అంగడిలో నున్న జనులను జూచి యెవ్వరును పెద్దమనుష్యులని యనుటకు వీలులేదు. ఆయూరు మిక్కిలి కుగ్రామము. పెద్ద మనుష్యులు మిక్కిలి తక్కువ. సామాన్యముగా నితరు లందఱు నెట్టిచోట ప్రాణనాశము కొఱకు భయపడుదురో యట్టిచోట రాయమల్ల సాహెబ అపూర్వ సాహసము, అతుల మానసిక తేజమును జూపించును. ఆయన సారా దుకాణము నుండి బయలుకు వచ్చి వెనుకటి వలెనే పోవ నారంభించెను.

జగత్సింహుఁ డైదువేల రూప్యము లిచ్చెద నని వాగ్దానము చేసిన మనుష్యుని దన యింటికిఁ దీసికొని వెళ్ళి యేమి చెప్పెనో తను వాని నేమి చేసెనో పాఠకుల కింకను దెలియదు.

జగత్సింహు నంతపాపి మఱి యొకఁడు లేఁడు. మహాపాపి!

ప్రభుపత్నియొక్క పాతివ్రత్యమును పాడుచేసిన వానియంత విశ్వాసఘాతుకుఁడు ఈ భూపీఠి యందుఁ గలఁడా! ఇతరుల యాస్తి హరించి యనుభవించుచున్నాఁడు. ఇన్నిదినములనుండియు నిరాతంకముగా ననుభవించినాఁడు. ఇఁక భవిష్యత్తులోఁ దన కుండకపోవునేమో యను చింత. తనకిఁక లేకపోవునేమో యని యింకఁ దాపము పడుచున్నాఁడు. వాఁడు సామాన్యముగా ననుభవించుచున్న యాస్తి యన్యాయమైనను వదలఁ గలఁడా? ఈ యాస్తికొఱకు రాయమల్లుని ప్రాణముల హరించి కంటకమూలచ్ఛేదము చేయవలెనని యతని సంకల్పము. లెస్సఁగా దెలిసికొనిన తరువాత రాయమల్లుఁడు రాజేశ్వర్యవస్త్యాలయమునుండి తాను దీసికొని పోయె ననియు దిరిగి బొంబాయి గ్రామము పోయెననియు నతనికిఁ దెలియ వచ్చెను. అంతట నవసాధ పరిశోధకుని కార్యముపైఁ బరిశోధన చేయుట కనేక మనుష్యుల నియోగించెను. కాని యాతఁడు నియోగించిన మనుష్యులలో నెవ్వరును రాయమల్లుని గొట్టి చంప సాహసింప లేరు.

అంతట నాతఁ డిట్లు తలపోసెను. రాజారామును రఘునాథుఁడు నిద్దఱును గోరిన కార్యము నిర్వహింపఁ గలరు. గాని మఱియొక రీ కార్యమును నిర్వహింపలేరని యోచించెను. రాజారాము తనయొక్క యాలోచనను విని యామాటనే ప్రతిధ్వనించెను. వాఁడు చిరకాలమునుండి రఘునాథుని ప్రభువుగాఁ బరిగణించుచు యుండెను. అతని బుద్ధికౌశలత యొక్క సహాయముచేత వాఁడనేక సమయములందు విశేషలాభము నొంది యుండెను. ఇంతే కాక రఘునాథునివంటి సాహసపురుషుఁడు భారతవర్షములో లేఁడని వాని విశ్వాసము. ఈ కారణము లన్నిటిచేతను రాజారాము జగత్సింహునితో నిట్లు చెప్పెను. "రఘునాథుఁ డొక్కసారి జైలునుండి తప్పించుకొని వచ్చినమొదల నేనును వాఁడును గలిసి రాయమల్లుని వంటి వారిని బట్టి ముంచి చంపి పాఱవేయఁ గలము'

జగత్సింహుఁడును బాగుగా నాలోచించి యాకార్యనిర్వహణమున కుపక్రమించెను. అంతట మిగుల నయిదువేల రూపాయల నిచ్చుటకు నంగీకరించి యొక మనిసిని సంపాదించి నియోగించెను. వాని కిట్లు చెప్పెను. "ఇదిగో వినుము. నీవు చూడఁగా రఘునాథుని జాల వఱకు బోలి యున్నావు. నీవు జెయిలు దగ్గఱకు వెళ్ళి రఘునాథుని చుట్టమునని సెలవు పుచ్చుకొని లోపలికి వెళ్ళుము. అక్కడ వానిని చూచినట్లే చూచి వాని దుస్తులు నీవు వేసికొని యక్కడనుండి నీదుస్తులు వాని కిమ్ము. వాఁడు నీదుస్తులు వేసికొని బయటకు రాఁగలఁడు. వానితో నాకిప్పుడు ముఖ్యమైన పని యున్నది. నీవే రఘునాథుఁడ వనుకొని కోర్టులో విచారణచేసి నీకు శిక్ష వేసెదరు. తరువాత నిన్ను పాయాంతరమున విడుదల చేయించెదను. ఇప్పుడు మాత్రము నీవు జయిలులో నుండవలయును అందుకొఱకే నీకు నయిదు వేల రూపాయ లిచ్చుట కొప్పుకొని యుంటిని. నీవు జయిలులో నుండినను, నీ కుటుంబము నంతను బోషించు భారము నే వహించెదను. ఈ యయిదు వేల రూపాయలును నీవు దాచి పెట్టుకొనుము. నీవు జయిలునుండి వచ్చిన పిమ్మట నీకు లాభసాటియైన వ్యాపార మేదైనఁ జేసికొన వచ్చును."

జగత్సింహుని యుక్తిని తెలిసికొనిన యీమనుష్యుఁడు చాల పేదవాఁడు. కడుపునకు తిండిలేక చాలకష్టము బొందుచున్నాఁడు. తన కుటుంబము యొక్క భవిష్యత్సుఖము కొఱకును వర్తమానదుర్బాధానివారణార్థమును జగత్సింహుని యుపదేశమును విని జయిలులోని కరిగెను. రఘునాథుఁడు కారాగారమునుండి తప్పించుకొని రాజారాముతోడను జగత్సింహునితోడను గలిసికొనెను. రాయమల్లుని మీఁద రఘునాథునికి వఱకే చాల కోప మున్నది. అతని ప్రాణముల హరించుటకు రఘునాథుఁ డెంతయో యుత్సాహముతో నుండెను. ఎవరో దుర్మార్గపు టుద్దేశముతోఁ దనవెంట వచ్చుచున్నారని రాయమల్లుఁ డనుమానపడుచున్నాఁ డని యీవఱకే చెప్పి యున్నాము.

దుస్సంవాదము

రఘునాథుఁడు లోకభద్రవంశమునందుఁ బుట్టినవాఁడు. చదువును వ్రాయను కొంచెము నేర్చియున్నాఁడు. వానిస్వగ్రామ ముల్లు బూందిగ్రామమునం దున్నది. వాఁడు చిన్నతనమునఁ దారతో నాడుకొను చుండెడువాఁడు. పిమ్మట వాని తల్లిదండ్రులు గతించినారు. రఘునాథునికి దుర్మార్గుల సహవాసము దొరికినది. వాని చరిత్ర యంతయు నపవిత్రమును గళంకితము నయ్యెను. క్రమక్రమముగా నాతఁడు నరరాక్షసుఁ డయ్యెను. ఇట్టి కాలమున నాతనికి జగత్సింహునితో స్నేహము సంభవించెను. జగత్సింహుఁడు తారను వర్ధమానపురికిఁ బంపించి యొక గృహముగా నిశ్చింతతో నుండెను. అటు పిమ్మట విజయసింహుఁడు తారయొక్క స్వామిత్వమును గూర్చి ఋజువు చేయుటకు, న్యాయస్థానమునకుఁ బిలిచినపుడు తార సౌఖ్యముగ వర్ధమానపురికి తీసికొని వచ్చిరో తెలిసికొనుటకు జగత్సింహుఁడు రఘునాథుని నియోగించెను. రఘునాథుఁ డంతకుఁ బూర్వమే తార నెఱుఁగును. తార యతని బాల్యకాలములో నాతని నేస్తకాని అజయసింహుని బిడ్డ. ఇంతపర్యంతము నాతనికిఁ దెలియును కాని యీ సంగతి జగత్సింహునికి దెలియదు. రఘునాథుఁ డెప్పుడు నీమాట యాతనికిఁ జెప్పలేదు.

జగత్సింహుఁడు రఘునాథుని నమ్మి తనరహస్య వృత్తాంతము నంతను దెలియఁజెప్పెను. అప్పటినుండియుఁ దారను తనహస్తగతము చేసికొనవలయు నని రఘునాథునికి లోభబుద్ధి పుట్టెను. తారను వివాహము చేసికొనినయెడల నామెయొక్క యసాధారణసంపదయుఁ దనకు దక్కు నని యతఁడు తలంచెను. అయితే నొక్కపట్టున వాఁడు

విడువఁ గలఁడా ! యందుచేతనే రఘునాథునికిఁ దారను వివాహమాడ వలయు ననె యాతురత యుండెను.

ఈ యాశలోఁ బడి రఘునాథుఁడు జగత్సింహుని యొద్దనుండి తారయొక్క స్వత్వమును గూర్చిన ప్రమాణపత్రము లన్నియును కౌశల్యముతో సంపాదించెను. జగత్సింహుఁడును రఘునాథుని మనస్సులోని యుద్దేశమును గ్రహింపఁ జాలక యన్ని వ్రాతమూలములను వానిచేతి కిచ్చుటకు సందేహింపలేదు. అంతే కాక యింకొక యాలోచనకూడ నాతఁడు చేసెను. ఒకవేళఁ దారయొక్క స్వత్వమును గూర్చి దొరతనపువారు తమ సందేహమును దీర్చుకొనుటకు వ్రాతమూలములను తన యింటిలోనుండు వెదకించుట కుత్తరు విచ్చిన నా సంగతు లన్నియును బయటపడునేమో యని యతనికి భయముకూడ నుండెను. అందుచే నెల్ల వ్రాతమూలములును రఘునాథుని చేతియం దుండినఁ దనకు భయము లేదని కూడ యోచించెను. ఈభావనఁ జేసి రఘునాథుని నుపయుక్తుఁడు గాను విశ్వాసయోగ్యుని గాను దలంచి వాని కా కాగితము లన్నియు నిచ్చెను.

రఘునాథుఁడు కొంతవఱకుఁ జదువను వ్రాయను నేర్చినవాఁడని యిదివఱకే చెప్పి యుంటిమి. వాఁడు పైనఁ జెప్పిన కాగితము లన్నియును జదువుకొని వాని నొక్కసారి న్యాయస్థానమునఁ జూపినంతమాత్రముననే తారకుఁ బోయిన యాస్తి తిరిగి రాఁగలదని వాఁడు తెలిసికొనెను. అందుకుఁగాను వాఁ డంతరాయముల దొలఁగింపవలయు నని యుద్దేశించి యా సకల పత్రములను నొక రహస్యస్థలమున దాఁచిపెట్టెను. ఆచోటు దివ్యదృష్టి గలవానికిఁ దప్ప మఱియొకనికిఁ దెలిసికొనుటకు వీలు లేదు. ఒక వైపున రఘునాథుఁడు జగత్సింహుని మోసముఁ జేసి యతఁ డనుభవించుచున్న యాస్తినిఁ బట్టఁబెట్టుకొనవలె నని యనుకొనుచున్నాఁడు. రెండవవైపున జగత్సిం

పాలికు తానునా త్మగతము చేసికొనవలయు నని అనేకోపాయములను వెదకుచుండెను. ఇద్దఱకును నామీఁదనే ధ్యానమున్నది. రఘునాథునకుఁ దానును వివాహమును జేసికొనవలయు నని యున్నది. జగత్సింహునికిఁ దారను జంపవలయు నని యున్నది.

రాయనాల్గుంట తారను రాజేశ్వర్యుపత్యాశ్రమము దాఁగల వశమునుండి తప్పించి తీసికొని రాఁగానే కొత్వాలుగారియొక్క యొక శిక్షాస్థానమున మొదట దాఁచి యుంచెను. తరువాత నజయసింహుని బూంది గ్రామమునుండి పిలిపించి వారలకు నొక చిన్న యిల్లు సద్దకుఁ దీసికొని యందు వారి నుంచెను.

ఆ యింటికి నలువైపుల నుద్యానవన ముండెను. ఊరికిఁ గొంచెము దూరముగా నుండెను. ఇంతదూరము వెదకుకొనుచు నెవ్వరును రారని యాతఁడు మొదట నభిప్రాయపడెను.

ఆయన నాలు గింటిదిక్కుల నజయసింహుని, మంగళుని, తారను నుంచెను. పోలీసువారి కాపలికూడ నియమించెను. ప్రతిదినము నొకటి రెండు సారులు వారలను వెళ్ళి చూచుచుండెను. శీఘ్రకాలములోనే తారయొక్క జ్ఞాపకశక్తి తిరిగి రాఁగల దని యాయనకు దృఢవిశ్వాస ముండెను. కాని యొకదినమున నాయన వెళ్ళి చూచునప్పటికి హృదయభేదక మైనదృశ్యము గాన్పించెను. ఆయింటివాకిట నొట్లక్రింద ముఖమును, కాళ్ళను, చేతులను గట్టఁబడి పోలీసు భటు లిద్దఱును స్మారకము తప్పి పడియుండిరి. తత్క్షణమే నారికట్లు తొలఁగించి ముఖముమీఁద నీళ్ళు చల్లెను. వారలకు స్మృతి వచ్చిన తరువాత వారల నేమియు నడుగక వెంటనె లోపలఁ బ్రవేశించి చూచెను. ఒకగదిలో మేజామీఁద స్మృతితప్పి యజయసింహుఁడు పడియుండెను.

నెమ్మది నెమ్మదిగా వానికి స్మృతి వచ్చుచుండెను. అతని మనస్సునకుఁ గొంచెము శాంతి కల్గెను. అప్పటి కాయన నేవకు లిద్ద

మను వచ్చిరి. 'ఏమి యీసంగతి' యని రాయఁడు యడిగెను.

వారిలో నొకఁడు:—మేము ప్రతిదినమును స్నానమున మాయిలు సేవకు ఎత్తుగా పలే యున్నటులే యీదినమునఁ గూడనుంటిమి. అట్లు మేమిద్దఱమును నిలిచి యుండి సుఖ దుఃఖములు మాటలాడు కొను చుంటిమి. అంతట హఠాత్తుగ సిద్ధులు వెనుక నుండి వచ్చి మాముఖము మీఁద బట్ట వేసి గట్టిగఁ బట్టుకొనిరి. ఆ బట్టమీఁదనుండి యొక ఘాటైన వాసన కొట్టెను. ఆ వాసన మాకు తగిలినతోడనే మేము స్మృతితప్పి పడి పోతిమి. అటు తరువాత మా కేమియును తెలియదు.

రాయమల్లసాహేబు రెండవవాని నడుగఁగా వాఁడు నట్లేబదులు చెప్పెను. అందువలన నాయన వారలకు మత్తుమందు వాసన చూపించి స్మృతిఁ దప్పించి రని నిర్ధారణ చేసెను.

౨౮

మరల నాపద

అజయసింహుఁడు కన్నులఁ దెరచి నలువైపులఁ జూచెను. జరిగిన సంగతిని తిన్నఁగా గ్రహింపలేక పోయెను. ఏ మాటను చెప్ప లేక కొంతసేపు వెఱ్ఱిచూపులు చూచెను. చుట్టు నంధకారము వలెఁ గాన్పించెను అంతయు నింద్రజాలము వలెఁ జూపట్టెను. అప్పటికి నతనికి నతని యవస్థ తెలియలేదు. పూర్వాపర సందర్భములు జ్ఞాపకమునకు రాలేదు. హఠాత్తుగ నీ ఘోరము సంఘటించెను. కొంతసేపటికి రాయమల్లుని యొక్కయు నాయన యనుచరుల యొక్కయు మాటలవల్ల మయ్యెను. ఒక్కొక్కటే సర్వపూర్వ విషయములును స్మరణ మార్గమునకు వచ్చెను.

అంతట నతఁ డేడువఁ జొచ్చెను. పెద్దపెట్టున నేడ్చుచు 'రాయమల్లా! నీవు వచ్చితివా! నాకు సర్వనాశ మయ్యెను. తారను వారెవరో యెత్తుకొని పోయిరి.' అనెను.

ఆసంగతి నదివఱకే రాయమల్లుఁడు గ్రహించెను. 'ఎవ రెత్తుకొని పోయిరి?' అని యడిగెను.

అజయుః— ఎవరో నేను జెప్పఁజాలను. ఏమో చెప్పఁజాలను. ఎక్కడ నుండియో యొక్కమాఱుగాఁ బది పండ్రెండుగురు మనుష్యు లింటిలోనికిఁ జొరఁబడిరి. వచ్చిన వాండ్రందఱును బలశాలులు— భయంకరమైనచోరులు! మీరు బయటకు రావలదని చెప్పినందు వలన నే నొక్కదినము నిల్లు విడిచి పోలేదు. వాండ్రు లోపలకు వచ్చి మొట్టమొదట తారముఖముమీఁద బట్ట వేసి పట్టుకొనిరి. ఆమె భయముచే వడఁక నారంభించెను. నే నడ్డము వెళ్ళుటకుఁ లేచి నిలువఁబడితిని. అంతట నొక్కఁ డొకఘాటైనరసము పోసిన రుమాలును నాముక్కుమీఁద వేసి పట్టుకొనెను. నేను గొంతెముసేపు లాగుకొని లాగుకొని యావాసనచేత స్మృతి దప్పి పడిపోతిని, నాకు మత్తువచ్చినది. ప్రాణము పోవునప్పుడు వచ్చు మగత నిద్రవలె నాకు సంప్రాప్తమైనది. సగముప్రాణ మున్నట్లును లేనట్లు నున్నది. ఆసమయములో మందభాగ్యురాలగు నాతార నెత్తుకొని పోయిరి. అయ్యో! అమ్మా! నాకు సర్వనాశమైనది. ఇంతపని చేసియుఁ జిట్టచివరకు మఱలఁ తార దొంగల చేతులలోఁ బడినదే. ఇంకను మాతారను వాండ్రు బ్రతుకనిత్తురా?

రాయమల్లుఁడు లేచి నిలువఁబడెను. బయటకు వెళ్ళుచు 'మంగళుఁ డెక్కడ' అని యడిగెను.

అజయుః— వాఁ డెక్కడో యెవరికి తెలియును; వాఁడు సాయంకాలము

మా కాపటపదార్థములు తెచ్చెద నని వెళ్ళెను. ఇంతవఱకుఁ దిరిగి రాలేదు. వాని కేమి సంభవించెనో యేమియుఁ దెలియదు.

అజయసింహునిమాట లింకను బూర్తి గాక ముందే మంగళుఁ డొగర్చుచు నెక్కడ నుండియో పరుగెత్తుకొని వచ్చి కేకలు వెట్టుచుఁ జెప్పెను, "రాయమల్లసాహెబు! మాకు సర్వనాశ మైనది. తారను మరలదొంగ లెత్తుకొని పోయిరి. అహా! ఈనాఁటి వాండ్రుచంపి వేసెద రేమో బాబూ! చంపి వేసెద రేమో. రాయమల్ల సాహెబు! ఏ మగునో బాబూ ఏ మగునో!" మంగళుఁ డొగర్చుచు నొగర్చుచు నేడ్చుచు నేడ్చుచు బహువిధముల నేమేమియో చెప్పుచు నొడలంత యును వడఁకి పోవుచుండ నక్కడఁ జతికిలఁబడెను.

రాయమల్లగోవిందుఁడు 'ఇఁక నే నొక్కయాట మాటలాడుటకు వేళ లేదు. నేను వెంటనే వెళ్ళవలయును. దొంగలు తారనెచ్చటి కెత్తుకొని పోయిరో నాకు బాగుగాఁ దెలియును. నా ప్రాణమువిచ్చి యైనఁ దారను దీసికొనివచ్చెదను. మీ రిక్కడనే యుండుఁడు'. అని చెప్పెను.

ఇంతవఱకును జెప్పి రాయమల్లుఁడు పిచ్చిపట్టినవానివలెఁ బఱుగెత్తెను. ఆయన జీవితకాలములో నేకార్యము నంత యావేశముతోఁ జేయలేదు. పఱుగెత్తుచుఁ బఱుగెత్తుచుఁ దన వెనుక ననుచరుఁ డొక్కఁడు వచ్చుటఁ జూచి యిట్లు చెప్పెను. 'మీ రేమియు భయపడవలదు. నాకొఱకుఁ జింత పడవలదు. నా వెంట రానక్కఱ లేదు. నేను ప్రాణము పోయినను నేనొక్కఁడనే వనమంతతో యుద్ధము చేయుటకు జడియను. నీ విప్పుడే కొత్వాలు నొద్దకుఁ బోయి నా పేరు చెప్పి యింకనుబదిమంది యస్త్రధారు లగు మనుష్యులను దీసికొని నిన్న రాత్రివలె నేమాయింటి యొద్దఁ గావలి యుండుఁడు.'

ఎక్కడ నాగకుండఁ దొందరగా రాయమల్లుఁడు వెడలిపోయెను.

అంతటను నానిజ భీషణాకారము గాంచి స్తంభీభూతురాలై యుండెను. చాల సేపటివఱకు నొక్క మాట లాడ లేదు. కొంతసేపటికి జయసింహునిఁ గూర్చి మంగళుని కిట్లు అడిగెను. 'మంగళా, నీ వెక్కడికి వెళ్లితివి !

మంగళుఁడు కొంత స్వస్థత నొందెను. వాఁడు నెమ్మదినెమ్మదిగా జవాబుచెప్పెను. "మీ ఆహారపదార్థములు తెచ్చుటకు నేను దుకాణము దగ్గఱ నిలిచి యున్నాను. అప్పుడొక్కఁడు వచ్చి 'నీపేరు మంగళుఁడా? నీవు జయసింహుని యింటియందుండువాఁడవా?' యని యడిగెను. నేను 'ఔను' అని జవాబు చెప్పితిని. 'అట్లైన శీఘ్రముగ రమ్ము.' అని వాఁడుచెప్పెను. నేను వానిమాట కర్థము తెలియక 'ఏమిటని?' యని యడిగితిని. 'ఆసంగతి చెప్పుటకు వ్యవధి లేదు. రాయమల్లసాహేబు ఈదగ్గఱనే యొక యింటఁ జావునకు సిద్ధముగా నున్నాఁడు. ఆలస్యము చేసినఁ జచ్చి పోవును. ఆతఁడు మీచేతికిఁ బోవలయునొక్క యాస్తిసంగతించి యేమియో కాగితము లియ్యవలయు నఁట, కొన్నిమాటలు చెప్పవలయునఁట మీ కొరకి నాలస్యము చేయవలదు. పదు గత్తిఁగొనిపోయి యాబండి నెక్కి కూర్చుండుము. రాయమల్లుఁడుచచ్చిపోవుటకు సిద్ధముగా నున్నాఁడు'—ఈమాట విని మీయొక్క నా కేమియు దోఁచలేదు. తొందరగఁ బోయి బండి నెక్కితిని. వాఁడును నాతోఁగూడ వచ్చి బండి యెక్కెను. తత్క్షణమే బండి యాయువేగముగఁ బోయెను. కొంత దూరము పోయిన తరువాత మఱియిద్దఱు వచ్చి బండికి రెండుప్రక్కల నున్న మెట్లపై నెక్కిరి. తత్క్షణమే ప్రక్కలనున్న మనుష్యుఁడొక తళతళ మెఱయుచున్న సురియను జేతఁ దీసికొని నావైపు దానితోఁ జూపించి 'నే నెవరినో యెఱుఁగుదువురా, సర్దారు రఘునాథ్ నాపేరు. నోరు మెదలించితివా చంపి వేసెదను.' అనెను. నేను వచ్చిన శవముచాలెఁ బడి యుంటిని." అని జయసింహుఁడు

విస్మితుండై [illegible] జరిగిన [illegible] 'పిమ్మట!
పిమ్మట నేమాయెను?' అని యడిగెను

మంగళః— పిమ్మట నూరు వరహాలవెలగల యొక [illegible] దీసికొని వెళ్ళి యక్కడ నొక [illegible] యింటియొద్ద [illegible].

అజయః— అటుపిమ్మట?

మంగళః— ఆ యింటిలో నొక గదియందు నన్నుంచి గట్టిగా బయటఁ తాళము బిగించి వారందఱును వెడలిపోయిరి. తరువాత దాదాపొక గంటసేపు [illegible] దంతెయ్యబడిన కిటికీ యూచలు వగులఁగొట్టి బయటకు దాటి [illegible]. ఆ సమయములో వారలే మగల [illegible] యదే [illegible] మఱి యెవరినో తీసికొని తొందరగా వచ్చు చుండిరి. నాకును సందేహము పొడమినది. [illegible] నేను వచ్చితిని. మరలి నాడను బండిలోఁ దిరుగఁ [illegible] నాకు జాల భయమై పోయి [illegible] బడితిని. కొంతదూరము పోయి చూచితిని. ఆ బండి యొక పెద్ద యింటియొద్ద నాగెను. అందుండి యొక [illegible] స్త్రీని [illegible] యింటిలోపలికి కొనిపోయిరి. [illegible] తారసీ యూ విషయముగా [illegible] దీసికొని పోయినా [illegible] నాకు స్పష్టముగాఁ దోఁచెను. నేను [illegible]. వారలందఱు యువకులు, బలశాలులు. వారిని [illegible] చేయఁగలను? ఏమైనను మాటలాడినచో యెడల కత్తితో నొక్కపోటు గ్రుచ్చి చంపెదరు. అట్లు చేసిన లాభము లేదు. రామానుల్లా సాహెబు మాట జ్ఞాపకము వచ్చినది. [illegible] నీకు [illegible] నుండి రక్షించువారని [illegible]. [illegible] సరాసరి కొత్వాలు నొద్దకుఁ బఱుగెత్తితిని. అక్కడ రాయమల్లుఁడు [illegible] వచ్చితిని. అయ్యో! నే నను

—కానవచ్చినది! మనతార నిన్నిరోజులైన తరువాత దొంగలు చంపివేయుట తటస్థించుచున్నది—"

సూనలివాఁ డింతకన్నఁ జెప్పి యింకేమియుఁ జెప్పలేక పోయెను. కన్నీటిధారలు రొమ్ముమీఁద బడి యంతము లేకుండఁ బ్రవహించుచున్నవి.

౨౬

దుర్వృత్తదళము

సర్దారు రాయమల్లసాహేబు సారాదుకాణమునుండి బయటకు వచ్చి యేమి చేసెనో యింతపర్యంతమును జెప్పలేదు.

ఆయన నెమ్మది నెమ్మదిగా నింటికిఁ జాలదూరముగా వెళ్ళెను. కొంతదూరము వెళ్ళునప్పటికి వెనుకఁగాని ముందుగాని యెవ్వరును గనఁబడలేదు. హఠాత్తుగఁ బిస్తోలు కాల్చినట్లు చప్పుడాయెను. చిన్నదని యొకగుండాయన ప్రక్కనుండి వెళ్ళెను. దొంగలు తనదగ్గఱకు వచ్చి పరాక్రమించుటకు భయపడి దూరమునుండి ప్రాణము తీయవలయు నని యోచించుచున్నారని యాయన తెలిసికొనెను. ఈ విధముగాఁ జచ్చుట కాయన సంసిద్ధుఁడై యుండలేదు. ఆయన కొకయుపాయము తోఁచినది.

మార్గముప్రక్క నొకగృహనిర్మాణ మగుచుండెను. దానికిఁ జుట్టుకోట కట్టవలెనని పునాదులు లోతుగఁ దీసి యుంచిరి. అప్పుడది యాయనకుఁ జాల వీలుగా నుండెను. ఒక్క దుముకు దుమికి యాయన పునాదులలోఁ జేరెను. ఆయన వెంట వచ్చిన దొంగ లిద్దఱు నాయనకుఁ గనఁబడకుండ జాగ్రతగ నతని ననుసరించుచు వచ్చిరి. అంతలోనే హఠాత్తుగ నాతఁడు [illegible] వారిగుండు దెబ్బ

చేతఁ గ్రిందఁ బడినాఁ డని యనుకొని మహాహ్లాదముతో నచ్చటికి వాఁడు వచ్చెను.

అందులో నొకఁడు, 'ఏడీ వాఁడు?' అనెను.

రెండవవాఁడు:— ఎట్లు పారిపోయినాఁడు నాకుఁ దోఁచుట లేదు. ఏమైనాఁడు?

ఇద్దఱును గలిసి చుట్టుపట్ల నంతయు బాగుగా వెదకిరి. ఎక్కడను గనఁబడలేదు.

మొదటివాఁడు:— ఈ రాయసమల్లుఁడు మానిసి కాఁడురా దయ్యము. చూచుచుఁ జూచుచు నుండఁగానే మాయమైనాఁడు బాబా! యిది యేమి! యింద్రజాలమువలె నున్నదే?

రెండవవాఁడు:— కాదు కాదు. ఈ గోతిలోఁ బడి యుండును. గుండు చప్పుడు విని ప్రాణమునకు భయపడి ఎరుగత్తి చూడక యీ గోతిలోఁ బడినాఁడు.

మొ. వా:— అయితే మంచిపని యైనది. ఈసారి చాల బాగుగా నైనది. ఇంక నెక్కడికిఁ బోఁగలఁడు?

ఇద్దఱు మనుష్యులును జాల యుత్సాహముతో నచ్చట గూర్చుండిరి. పునాదులలోఁ జాల నంధకారము! అందులో నెవ్వరైన నున్నారో లేదో తెలిసికొనుటకు వీలు లేదు.

ఒకమానిసి:— గుండు సరిగాఁ దగిలినది.

రెం. వా:— దానివలన లాభ మేమి? చీకటిలో బాగుగఁ దగిలినదో లేదో తెలియుటకు వీలులేకుండఁగ నున్నది. పద. మన మిద్దఱమును లోపలకు దిగి చూతము.

రాయసమల్ల సాహేబీ యవస్థలో నేమి చేయవలయునో ముందే యాలోచించి సరిగాఁ జేసి యుండెను. దొంగలలో నొకఁడు రాజారాముఁ డనియు రెండవవాఁడు రఘునాథుఁ డనియు నిక్కడ పాఠకులకుఁ

చెప్పవలసి యున్నది.

రఘునాధుఁడు:— రాజారామ్! ఇద్దఱము నొక్కపైపునుండియే దిగినం దిన్నగా వెదుకలేము. నీవాపైపునుండి దిగుము. నేనీపైపునుండి దిగెదను.

రాజారా మట్లే చేసెను. రాయమల్లసాహెబును సిద్ధముగా నుండెను. రఘునాధుఁడు నెమ్మది నెమ్మదిగా దిగుచుండఁగా రాయమల్లుఁడు వాని రెండుకాళ్ళను బట్టుకొని చరాలున నేలమీఁదకు లాగి కొట్టెను. రఘునాథుఁడు క్రిందబడి యొకకేక పెట్టి లేచి నిలువఁబడెను. రాయమల్లసాహెబు వాని చేతినుండి పిస్తోలు లాగుకొని వాని గుండెలమీఁద నెక్కి వానిగొంతుక గట్టిగాఁ బట్టుకొనెను. రాజారాము కొంచెము కొంచెముగా దిగుచుండెను. కాని రఘునాధుఁడు గొంతుక పిసికినట్లు నోట మాటరాక కేకలు వేయుటను విని కొంతవఱకు నేమియుఁ దోఁచక యుండెను. అకొలఁది కాలములో రాయమల్లుఁడు తన బట్టలలో నుండి యొక గట్టి త్రాడు తీసి వాని చేతులు వెనుకకు బిగించికట్టెను. ఈ విధముగాఁ గట్టి వాని కంఠమునుండి మాట రాకుండఁ బట్టుకొని యుండెను. వాఁడు చాలకొంచెమాత్ర మూపిరిఁ గొంచెమువదలి పెట్టుచుండెను. రఘునాథుని కంఠమునుండి వచ్చుచున్నమాట యస్పష్టముగా నుండుట విని రాజారాము కొంతతడ వేమిచేయుటకును దోఁచక యూరకుండెను కాని వాఁడు రఘునాధునివలెఁ బిరికివాఁడు కాఁడు. వానికి సాహస మున్నది. శక్తి యున్నది. మానసిక తేజమున్నది. మూఁడునాల్గు నిముసములు లాగి వాఁడు గర్తము నందు దిగెను. రాయమల్లుఁడు దానమయమున దగ్గఱకు వెళ్ళి నిలువఁబడెను. రాజారాము తనదగ్గఱకు రాఁగానే యాయన యొక దెబ్బ కొట్టెను.

వాఁడు దాసితో క్రిందబడెను. రాజారాము చేతిలోఁ బిస్తోలున్నది. వాఁడు క్రిందఁ బడినతోడనే పిస్తోలు చప్పు డయ్యెను. పిస్తోలునుండి గుండు

బయటకు వచ్చి రాజారామునకే తగిలెను. ఆదెబ్బ తగిలినమీఁదట వాఁడు స్మృతిఁ దప్పి పడిపోయెను.

రాజారాము వాని పిస్తోలుదెబ్బకే వాఁడు పడిపోయెనని రాయమల్లుఁడు తెలిసికొనెను. లేనియెడలఁ దిరిగి లేచుటకుఁ బ్రయత్నము చేసెడివాఁడే యని యతఁ డూహించెను. అతఁ డంతటఁ గాలవిళంబనము సేయక వానిని గూడ వెనుకటిప్రకారమే చేతులు విఱిచికట్టివేసెను.

ఇంతట రఘునాథుఁడుమాట లాడఁగల్గెను. "రాజారామ్ రాజారామ్' అని వాఁడు కేక వేసెను.

ఎవ్వరును జవాబు చెప్పలేదు. రాయమల్లసాహెబు క్రోధముతో రఘునాథుని ముఖముమీఁద దన్ని 'జాగ్రత! నోరు మూసికొనుము! మెల్ల మెల్లఁగా లేచి నావెంట రమ్ము' అనెను.

రఘు:—ఎట్లు రాను? నాచేతులు కట్టివేసినావు.

రాయమల్లసాహెబువానిని లేవఁదీసి నిలువఁ బెట్టెను.

రాయ:—రఘూ! ఈసారి విను. నీకు శిక్ష తప్పదు. నీ విప్పటికైన మాట వినునెడల నీశిక్ష చాలవఱకుఁ దేలిక యగునట్లు చేసెదను.

రఘు:—నన్ను నీవు చంపివేసినను సరే, నేను నీమాట వినను. నన్ను బట్టుకొని వెళ్లి నీ వేమి చేసెదవో చేయుము. నే నిప్పుడు నిన్నేమియుఁ జేయలేకపోయిన నెప్పుడో యొకప్పుడు నాచేతిలో నీచావు వున్నది. నే నిప్పుడు జయిలునకు వెళ్ళినను నీమాట మరువను. రెండు సంవత్సరములు కానిమ్ము. పదిసంవత్సరములు కానిమ్ము. జయిలునుండి బయటకు వచ్చి నీ ప్రాణములు తీసెదను.

రఘునాథుఁడు సామాన్యముగా మాట లక్ష్యపెట్టువాఁడు కాఁడని రాయమల్లుఁ డెఱుఁగును. కాఁబట్టి యాతని మాటల నింకనొక సారి

యొక్క పాదప్రహారము నిచ్చెను. ఆప్రహారముం దిని సాహు క్రిందబడి సంబాళించుకొనలేకపోయెను. రాయమల్లుడు రఘునాథుని బట్టను దీసి దానితో వాసపెతులను గాళ్ళను గట్టిగాం గట్టెను. అటుతరువాత నాగర్తమునుండి వాని నెత్తి బయటం బడవేసి సూసారా యంగడి యొద్దకు వెళ్ళెను. అటుతరువాత సిద్ధ అనుచరులను వెంటం దీసికొని యొకరిని బండి తీసికొని రమ్మని పంపితిరి గర్తము యొద్దకు వచ్చెను. ఒక యరగంటలో దొంగరఘునాథుని రాజారాముని కొత్వాలుయొక్క యంధకూపమునం బడవేయించెను.

30

విపత్తుయొక్క యంతము

సర్దారు రాయమల్లుం డనుచరులపై భారము నుంచి తారను రహస్యముగ దాచియుంచిన ఇంటికి వెళ్ళి చూచిన సంగతి నీ పఠకులకుం జెప్పి యుంటిమి. అక్కడనుండి సారాయంగడి యొద్దకు వెళ్ళి పిమ్మట రఘునాథుని రాజారామును బట్టుకొనిన సంగతిని దెలిపి యుంటిమి. అటుపిమ్మట నున్మత్తుపరీతి నెచ్చటికి వెళ్ళి యుండెనో చెప్ప లేదు. ఇప్పుడు చెప్పుచున్నాము.

ఆయన సర్కారి తారయొక్క తండ్రియింటికి వెనుకవైపునకు వెళ్ళెను. తారయొక్క తండ్రి యిల్లని యిప్పు డక్కడ వాడుకలేదు. జగత్సింహుని యిల్లనియే పేరు. వెనుకటి సంగతు లెవ్వరికిని దెలియవు. ఆయన యనాయాసముగ నింటిచుట్టుగోడ దూకి లోపల బ్రవేశించెను.

తారయొక్క తండ్రి యింటికి నాలుగువైపుల నుద్యానవన ముండెను. మధ్యస్థలమునం బెద్దయిల్లు. రాయమల్లుడు సత్వరముగ నా యింటియొద్దకుం జేరెను. ఆ యింటియం దెవ్వరును మనుష్యుల

సందడి లేదు. అంతయు ఘోరమగు నిద్రావస్థయందున్నదా యన్నట్లుండెను. రాయమల్లుఁడొక పెద్ద చెట్టుపై నెక్కెను. ఆ చెట్టుపై నుండి గోడమీఁదికెక్కి యక్కడనుండియే యా చెట్టుకొమ్మ నొకటి పట్టుకొని యొకమేడ రెండవ యంతస్తుమీఁదికి దిగవచ్చెను. తరువాత నెమ్మదిగా రెండవ యంతస్తులోనికి వచ్చెను. అక్కడ నెవరికంఠ స్వరముగాని నడచిన చప్పుడు గాని వినఁబడలేదు. అతఁడు నలు దిక్కులకును జూచెను. కాని యెవరును వచ్చుచున్నట్లు చప్పుడు వినఁబడలేదు. ఇంట నెవరు నున్నట్లు సంచారము లేదు. అంతయును నిశ్శబ్దముగా నుండెను.

రాయమల్లుఁడు మూఁడవ యంతస్తుపై కెక్కెను. అక్కడను నాలుగు వైపులను జూచెను. ఎవరును చలనముగాని చప్పుడుగాని లేదు. ఒక గదిలోపలఁ జాలచిన్నదీప మొక్కటి వెలుఁగుచుండెను. ఆతురపాటుతో నా గది ముందరి కాయన వెళ్ళెను. జాలకత్తియొక్క తలు పొకటి తీసియున్నది. అందులోనుండి చూడఁగా గదిలో నొక మూలఁ గొంచెము సన్నముగా నొక దీపము వెలుఁగుచుండెను. ఆ వెలుతురులో నొక మంచముమీఁదఁ బఱుపు పైన నొక స్త్రీ పరుండి యుండెను. రాయమల్లుఁ డా శయ్యయొక్క ద్వారము నొద్దకు వచ్చి తలుపు గుంజి లాగెను. తలుపు గొళ్ళ వేయలేదు. అందుచేత లాగిన మాత్రముననే తలుపు తెరచుకొనెను. ఆయన యా గదిమధ్యకుఁ బోయెను. శయ్యప్రక్కను నిలిచి చూడ హతభాగ్యురాలగు దాని స్మృతి తప్పి శిథిలావస్థయందున్నది కేశము లన్నియుఁ నానావిధములఁ బడియుండ శయ్యపై నుండెను. రాయమల్లుఁ డామెకు స్మృతి తెప్పించుట కుపచర్యలు చేసెను. కాని లాభము లేకపోయెను.

అనహాయముగా గదికి వెలుపల నెవరో వచ్చుచున్నట్లు చప్పుడయ్యెను. రాయమల్లుఁ డింక నేమి యుపాయమును దోఁచక మంచము

క్రింద దాగుకొనెను. అంత నెంతసేపటికో నాగడిలోనికి జగ త్సింహుడును వారయొక్క సవతితల్లియు వచ్చిరి.

సవతితల్లి:— ఇకనో నే నిచ్చటికి సహింపజాలను. చంపవలెను.

జగత్:— పిచ్చిదానా, నీ కేమి తెలియును? వానిని చంపుట తప్ప యింక నొక యుపాయము లేదు. ఎక్కడ నైన దాచియుంచిన రాయమల్లు డేదో విధముగ నీమెను బయటకు తీసికొని రాగలడు. అంతర్యామి యైన దేవుని కైనఁ గొన్ని తెలియనివి యుండును. గాని రాయమల్లునికిఁ దెలియనివి లేవు.

మన మిప్పు డిక్కడ మాటలాడుచుంటిమా, వాఁడు మనకుఁ గనఁబడకుండ నెక్కడనో మన ప్రక్కనే యుండి వినుచుండును. రాయమల్లుఁ డొక పిశాచభూతమువలె నెప్పుడును కనిపెట్టి యుండును. ఎవరికిని వాఁడు కనఁబడఁడు కాని వాఁ డందరిని జూచుచుండును. దేశ దేశాంతరపు సంగతు లన్నియు వానికి కరగతమై యుండును. ఎట్లు తెలియునో యెవరికిఁ దెలియును? వానికిఁ బిశాచసిద్ధి యైనదేమో యనుకొందును.

తారన. తల్లి:— ఇప్పుడు రాయమల్లుఁ డెక్కడ నున్నాఁడు?

జగత్:— రఘునాధుఁడును రాజారాముఁడు సిద్ధులును గలిసి వానివెంట బడినారు. నేఁడు వానిని చంపి వేయవచ్చును. కాని వారలింకను రాలేదు. అందుచేతఁ గొంత సందేహముగా నున్నది. ఒకవేళ రాయమల్లుని వలనఁ బట్టుపడినారేమో.

తారన. తల్లి:— అటులైన నీ విప్పు డేమి చేసెదవు?

జగత్:— వారలకొఱ కెదురు చూచుచున్నాను. వారు రాక పోయినయెడల నేనే స్వయముగా జంపి వేసెదను. నా కిటికీ ప్రక్క చెట్టుక్రింద నొక గొయ్యి త్రవ్వుమని యిద్దఱు మనుష్యులను నియోగించినాను. వారు త్రవ్వి యుందురు. ఈమెను జంపి

శవము నందులోఁ బారవేసి తప్పి వేయును.

రాగ-న-త:—పాతిపెట్టు నెడల నట్లేఁ జంపు టెందుకు? యీ స్మారకము తప్పి యున్నప్పు డమానముగా నందులోఁ బాతి పెట్ట వచ్చును.

జగత్:—ఏదో యొక విధముగా నంతము చేయుట మంచిది.

ఇంతవరకు మాటలాడి యిద్దఱును వెడలిపోయిరి. రాయమల్లుఁడు తత్క్షణము మంచము క్రిందనుండి బయటకు వచ్చి కనఁబడకుండ వారి వెంట నంటి వెళ్లెను. వారొక ప్రక్క నున్న కక్ష్యయందుఁ బ్రవేశించిరి. రాయమల్లుఁ డీకాఠిన్యము నేయక వెనుకకు మరలివచ్చి యుపాయముగాఁ దారను దన మూపుపైఁ బెట్టుకొని బయలువెడలెను. మూఁడవ యంతస్తునుండి రెండవ యంతస్తునకును రెండవయంతస్తునుండి యొకటవ యంతస్తునకును వచ్చెను. ఎవ్వరు నెక్కడ నడ్డగించలేదు. కాని క్రిందికి వచ్చిన పిమ్మటఁ దలుపు గడియ తీసినగాఁ గనఁబడలేదు. ఒక పాదతాడనము చేసి తలుపు గడియ విఱుగఁగొట్టి తలుపు తీసికొని బయటకు వచ్చెను.

ఆచప్పుడున కితరమనుష్యు లందఱును నిద్ర లేచిరి. ఇంట దొంగలు పడిరి. 'దొంగలు' అని యున్న వైపులనుండియు నందఱును కేకలు పెట్టిరి. ఆగోలకు జగత్సింహుఁడు కన్నులు నలుపుకొనుచు నిద్రఁబోయి లేచిన వానివలె బయటకు వచ్చెను.

రాయమల్లుఁ డేమియు మాటలాడ లేదు! ఆయన శరవేగముతో రాజవీధికి వచ్చెను. మొట్టమొదటఁ గనఁబడిన కావలి భటుని బిలిచి వానికి రక్షకభటుల సైగలు చేసి సహాయము చేయు మని చెప్పెను. వాఁడు 'నెమ్మది' నెమ్మది' యని కేకలు వేసికొనుచు నాయనవెంటఁ బఱుగెత్తెను. త్రోవలో నొక బండి కనఁబడగా నాబండివానిని లేపించెను. వాఁడు కావలిభటుని

జూచి చకితుడై నిలువఁబడెను. రాయమల్లుఁడు తారను బట్టుకొనియా శకటములోఁ గూర్చుండెను కావలిభటుఁడును [illegible] యెక్కెను. అతురవడుచును [illegible] గ్గురు వల్లురు కావలిభటులు వారితోఁ గలిసికొనిరి. వారి నుండి కిన్నలు చెప్పిన శకటముల నొక్క వెంట వచ్చిరి. [illegible] లో రాయమల్లుఁ డిజయసింహుని యొద్దకుఁ జైతన్య [illegible] యగు తారను దీసికొని వచ్చె[illegible]. మార్గమధ్యమున తారకు శుశ్రూష చేయు నారంభించెను. రాయమల్లుఁ డొక యుత్తరము వ్రాసి పోలీసు [illegible] బంపెను. అక్కడ నుండి వెంటనే జవాబు వచ్చెను.

మీ యొక్క యాదేశ ప్రకారము మీ రాత్రి యింటియందే యుండుడు. మీ యొద్ద నుండి నూతనయాదేశము వచ్చునంతవఱకు జగత్సింహుని యింటిచుట్టును గావలి వాండ్రను నిలుపుచుండి యున్నాను. పైఁ జెప్పిన యింటి నుండి యొక్కమానిసియైనను బైటికిఁ బోకుండ సంపూర్ణప్రయత్నము చేయుచున్నాను. జగత్సింహుని యింటివాకిట నేను స్వయముగా మాఱువేసములో నుండెదను. మీ యాజ్ఞాప్రకారము కావలివాండ్రు మాఱువేసములతో నపరిచితులవలెఁ దిరుగుచున్నారు. జగత్సింహుని యింటియొద్ద గూఢమనుష్యులు కావలియున్నట్లు పర లెవ్వరికిని సందేహము గలుగకుండునట్లు తగు జాగ్రత పెట్టియున్నాను.

ఉత్తరమునకీ జవాబీ విధముగా వచ్చిన తరువాత నాయన యా రాత్రి ఆ యింటియందు విశ్రాంతి తీసికొనెను. అనుచరులలో నెవ్వరి కేయే పని నియమించవలయునో వారిని నియమించి కనిపెట్టి యుండెను.

౩౧

ఉపసంహారము

మఱునాఁడు ప్రాతఃకాలమున జాము ప్రొద్దెక్కకమునుపే రాయమల్లుఁ డెక్కడికిఁ బోయెనో యెవరిని జూచెనో గాని దానిని స్థిరముగ జెప్పలేము. ఆతఁడు తన యేర్పాట్లను గట్టిగాఁ జేసికొని జగత్సింహుని యింటి యొద్దకు వచ్చెను.

జగత్సింహుఁడు కచేరీసావడి యందుఁ గూర్చుండి యిద్దఱు మనుష్యులతోఁ గలిసి గతించిన రాత్రి జరిగిన పరిణామమును గూర్చి మాటాడుచుండెను. ఏయుపాయముచేత నన్ని విధములఁ దప్పించుకొనవచ్చునో గాని గూర్చి యాలోచనను స్థిరముచేసికొను చుండెను.

రాయమల్లుఁ డచ్చటకు వచ్చి 'జగత్సింహుఁ డెవరి పేరు?' అని యడిగెను.

ఆయన జగత్సింహు నెఱుంగఁ బోలేదు. అయిన నెందు కిట్లు ప్రశ్నించె? దానికి గారణ మాయనకే తెలియవలెను.

జగత్సింహుఁడు సందిగ్ధచిత్తుఁడై, 'ఎందుకు మహాశయా! మీ కేమి యావశ్యకము? తమ పేరు?' అని ప్రశ్నించెను.

రాయమల్లసాహెబు గంభీరభావముతోఁ బ్రత్యుత్తర మిచ్చెను. 'నా పేరా! నా పేరు రాయమల్లుఁడు. నే నపరాధపరిశోధనఁ జేయుదును. దొరతనమువారు నన్ను సర్దారు రాయమల్లసాహెబని పిలిచెదరు. అందఱును రాయమల్లగోవిందుఁ డనియెదరు.'

జగత్:— తమ రిక్కడ కేపనిమీఁద దయచేసినారు?

రాయ:— నేను తమ యాస్తి విక్రయముచేసినఁ గొనుటకు వచ్చితిని.

జగత్:— నా యాస్తి యొక సెంటుభూమికూడ నమ్మునది లేదు.

[illegible] వని తేలపోయిన [illegible] మీరు [illegible]

రాము:— [illegible] యుద్ధగతి [illegible] కొంటకాడు. ఆస్తి [illegible] చేయుట [illegible]. [illegible] వెంబడించి వచ్చినాము.

జగత్:— [illegible] మీరు [illegible] ముందెవరికైనను వచ్చి [illegible] రానిచ్చుచున్నారు. [illegible] తెలిసికొని [illegible] నా [illegible] కోసము వచ్చిన [illegible] గలను.

రాము:— ఈ [illegible] మది కాదు. ఇందులో [illegible] కూడ [illegible].

ఈ మాటలు చెప్పి రాయమల్లవాహో బాక చిన్న బి[illegible]ను జేబు నుండి తీసి [illegible] మూలవిసి [illegible] ప్రవేశించెను. [illegible] జగత్సింహునకు [illegible] వచ్చెను. రాయమల్లు [illegible] '[illegible] రాణిగారు [illegible] మీరు [illegible]ంచినది?'

జగత్:— [illegible] నెన్నడును [illegible] నెవ్వడును జూడను లేదు.

రాయమల్లు [illegible] వేసెను. తత్క్షణమే [illegible] యొక దృఢకాయుడు [illegible] వచ్చెను. జగత్సింహుడు వానిని జూచి కనులెఱ్ఱజేసి 'నీ వెవరు? నీ [illegible] బాటు [illegible] బాధించుటకు వచ్చినవాడ వేనా?'

వృ. మంగళుడు:— [illegible] వాలు పట్టలేవా? నేను మంగళుండను [illegible] వచ్చినవా! (క్రోధముతో) [illegible] విశ్వాస ఘాతకా!

జగత్ప్రతాపుఁడు మూఁడవది యొక్క దుర్గమునకు మంగళుని దగ్గఱకు వచ్చి 'ఏమా! నీవు నామాట చేత [illegible] వచ్చి [illegible] చెప్పఁ దీసికొని పోయెను. [illegible] తెలిసికొని నామాట [illegible] పాపీ! [illegible]'

రాయమల్లుఁడు జగత్ప్రతాపుని [illegible] పెట్టెను. 'ఇంత కోప మెందుకయ్యా [illegible] చల్లఁ బడుము. ముందు నా మాట వినుము.'

జగత్ప్రతాపుఁడు క్రోధపరాయణుఁడై 'రాయమల్ల గోవిందా! ఇది యంతయును బాగుగ నుండెను. [illegible] వచ్చిన పెద్దమనుష్యుని నిట్లు అవమానము చేయఁ దగునా? [illegible] తెలిసికొనుము. [illegible] నగిన [illegible]'

రాయమల్లుఁడు నవ్వుచు [illegible] 'నా కీ నా సంగతి తెలియును. [illegible] తక్కువ తెలియు [illegible] వెనుక [illegible] లాలోచించి చేసినను. ఆ విషయము [illegible] పడ నక్కఱలేదు.' అని పలికెను.

అటు పిమ్మట రాయమల్లుఁడు [illegible] గొణగుచుఁ బూర్ణమైన క్రోధముతో, 'పాపీ, [illegible] చేసి నాతో మాటలాడవలెనా? [illegible] తండ్రియాత్మ [illegible] ఉన్నది. నీ వెవరి నంపిన విశ్వాసఘాతకుఁడవై [illegible] వాని [illegible] చున్నది. నీ వంటి విశ్వాసఘాతుకుని కేమి [illegible] స్వర్గము నుండి వచ్చి యున్నాఁడు. [illegible] నని చెప్పెను.

రాయమల్లుఁడు మరల బిగులు వేసెను; ఈసారి యజ్ఞసింహుఁడు నెమ్మది నెమ్మదిగా లోపలికి వచ్చెను.

జగత్సింహుఁడు వానిని జూచి 'ఓహో! వీనిని నేను బాగుగా నెఱుఁగుదును. వీఁడు పట్టిపక్కరి. ఒక యబద్ధపుఁబిల్ల నెక్కడనుండియో తీసికొని వచ్చి నాతో వ్యాజ్యమునకు దిగినాఁడు. ఆసంగతి దొరతనంపు సభయందే పూర్తిగా బుజువైనది. వీనిని దీసికొని వచ్చి మమ్ములను బెదిరించ వచ్చితివా? నేను యింకు స్పష్టముగ నున్నమాట చెప్పుచున్నాను. నన్ను భయపెట్టి నాదగ్గఱనుండి యొక్కపైసయుఁ దీసికొనలేరు.'

రాయమల్లుఁడు మరల ఈల వేసెను. నలుగురు మనుష్యులు రఘునాథుని రాజారామునను చేతులకు బేడీలు వేసి యక్కడకుఁ దీసికొనివచ్చిరి.

రఘునాథుని నీ విధముగా బంధీకృతునిఁగ జూచినప్పుడు జగత్సింహుని ధైర్యమంతయు సడలి పోయెను. వాఁడు నిరాశ నొంది 'ఏమి దేవుఁడా! రఘునాథుఁడా! నీవును నాకు వ్యతిరేకముగా సాక్ష్యమియ్య వచ్చితివా!' యని పలికెను.

రఘునాథుఁడు బదులు చెప్పెను. 'ఇదిగో జగత్సింహా! వినుము. ఇఁక నీ మర్యాద దక్కదు. ఇప్పుడైన నీయాస్తి యంతయు నెవరిదో వారి కిచ్చి వేయుము. రాయమల్ల సాహేబు కాళ్ళు పట్టుకొనిన నీకు శిక్ష తేలికగా వేయించును. నీమూలమున నాకు సర్వ... నాశనమైనది. నీపని చేబట్టుటవలన నాకీ దుర్దశ వచ్చినది. రాణియొక్క స్వత్వమును బుజువు చేయుటకుఁ గావలసిన కాగితము లన్నియును నేను రాయమల్లున కిచ్చి వేసితిని. నీ విఁకఁ దప్పించుకొనుట కేమార్గమును లేదు.'

జగత్సింహుఁడు నిర్వీర్యుఁడై యొక్క నిట్టూర్పు పుచ్చి "అందఱును దొంగలు. కాగితములు, పత్రములు, అన్నియుఁ గల్పిత... మీ రందఱును గూడి నన్ను మోసము చేయువలె [illegible]

చున్నారు." అనెను.

రాయమల్లుఁడు, 'జగత్సింహా! నీయదృష్టము తిరిగి పోయినది. నీకుఁ జెడుదినములు వచ్చినవి. నీవెంతను మాతో చతురత్వముగా మాట లాడిన లాభము లేదు. నీకుఁ దెలియదా! నే నేపనిని చేపట్టినను దానిని గట్టిగజాగ్రత వహించునదే సాంతము చేయుదును. కావలసిన దృష్టాంతము లన్నియును సిద్ధము చేసికొని వచ్చినాను. నీ విప్పుడొప్పు కొనక పోయిన నే నాజ్ఞ యిచ్చినతోడనే భటులు నీ చేతులకు సంకెలలు తొడిగెదరు. తిన్నఁగాఁ గొత్వాలు దగ్గఱకుఁ దీసికొని పోయెదరు. ఆలోచించి లాభము లే దని తెలిసి కొనుము.'

జగత్సింహుఁడు జేవుఱుగముతో, "తమ రేమిచేయ మనెద రో చెప్పుఁడు" అనెను.

రాయమల్లు:— ఈమనుష్యు లందఱియెదుటను, నీవు కాగితమును గల ముము దీసికొని యీ యాస్తి యెవరిదో వారికిఁ దిరిగి వ్రాసి యిమ్ము. వారందఱును సాక్షు లగుదురు. దానికి నీకిష్టము లేక పోయిన యెడల నీ వెంత కాలము నెన్ని దొంగతనములు, ఎన్ని కూనిలు, ఎన్ని మాయలున్యాయస్థానములో విచారణ కాఁగలవు. అంతటితో నీకు యావజ్జీవము కారాగారవాస శిక్ష పడును.

జగత్:— ఈవిషయమునుగూర్చి తారయొక్క సవతితల్లిని గూడ నడు గుట మంచిది. నేను లోపలికి వెళ్ళి యడిగి వచ్చెదను పాఱి పోయెద నని మీరు భయపడ నక్కఱలేదు.

రాయమల్లుఁడు కొంచెము నవ్వి, 'పాఱిపోవుటకు వీలు లేకుండఁ జేసి యున్నాము. ఈ యింటినుండి యెవ్వరు యీగకూడ బయటకుఁ బోవుటకు వీలు లేదు.'

జగత్సింహుఁ డిట లోపలకు వెళ్ళి తత్క్షణమే యేడ్చుచు బయ టకు వచ్చెను. రాయమల్లుఁడు 'జేసిన ... త్వరితముగా బయటకు వచ్చి

౪౬. ఏమి, యేమవు వచ్చుచున్నది?

జగత్పాలుఁడు, 'సర్వనాశనమైనది. సర్వనాశనమైనది. తార నవతతల్లి [illegible] చాటునుండి యున్నదని [illegible] విషము తిని ప్రాణత్యాగము చేసికొన్నది. [illegible] పడియున్నది' అజయసింహాలుఁడు:—మంచిపని యైనది. పరువునిలుపని చేసినది గొప్ప

వారి యింటిబిడ్డ జయసింహ [illegible] ఇట్టి [illegible]. ఆమె పాపశాసన [illegible] పరలోక [illegible] శేషమును [illegible]. [illegible] వలసిన యవసరము లేదు.

ఇక్కడ రామమల్లుఁడు [illegible] యున్న [illegible] జగత్పాలుఁడు దొంగప్రతిమవలె వ్రాయ నారంభించెను. అక్కడ నున్న [illegible] సాక్షిసంతకములు చేసిరి. రామమల్లుఁడు [illegible] పూర్వము [illegible] జగత్పాలుని యనుచరుల [illegible] నున్న [illegible] సాక్షిసంతకము [illegible].

రామమల్లుఁడు [illegible] పూర్తి చేసిన [illegible] జగత్పాలుని యనుచరులను దొంగరఘునాథుని [illegible] వెంటఁ దీసికొని వెడలి పోయెను.

దొంగరఘునాథుఁ డీవిధముగా రామమల్లునికి లొంగి పోయిన మొదలు [illegible] దారయొక్క [illegible] ప్రమాదము చేయగలఁడో లేఁడో యని సందేహము [illegible] కొన్ని [illegible] లును [illegible] లను దొరకుటవలనఁ దారయొక్క స్వత్వమును ఋజువుచేయుట యానాయనకు సులభమైనది. ప్రథమమున దొంగ రఘునాథుఁడు రామ మల్లుఁడు చెప్పిన మాటల నంగీకరింప లేదు. కాని [illegible] లను దొంగతనముల నొక్కటొక్కటే పెద్ద జాబితాగా [illegible] వానిఁ బట్టుకొనుటకై యెన్నిదొరతనపు టాజ్ఞాపత్రికలున్నవో చెప్పినపుడు

పితృహత్య [illegible] పాతకము [illegible] కారాగారశిక్ష యనుగా తెలిసి [illegible] రామదాసు [illegible] గన్నెను.

[illegible]ంహాలు [illegible] వా [illegible] మ [illegible] హాముల చేత [illegible] [illegible] రాజేశ్వర్యా పత్య[illegible] గుప్త[illegible] [illegible] పట్టువిడచి వలెను [illegible] పట్టవలె నని [illegible] [illegible]హాలు మహామము చేత [illegible] కారాగారము [illegible] [illegible] వాడు రాజేశ్వర్యాపత్యకమున కేగి మహారాష్ట్రమునకు [illegible] దీసికొని వచ్చెను. గోవింద శ్రద్ధాను నేవిధముగనో [illegible] [illegible] యెఱుకపా యముచేతనో కారాగారవాసము చేసెను. [illegible] [illegible] సంత సనుభవించ [illegible] [illegible] చిట్టచివర [illegible] [illegible]ండెను. ఈ యుద్దేశములో వాడు కారాగృహము [illegible] దీసికొని వచ్చెను. కాని వాడు (భూతభవిష్యద్వర్తమానములు) త్రికాలజ్ఞుడును సర్వాంతర్యామియు నగు చక్రవర్తి [illegible]చే విపత్తుల [illegible] అనన్యశరా జయుడు [illegible] [illegible] [illegible] వసాని రాము మల్లు చే బంధింపబడెను [illegible] [illegible] [illegible] తీవ్రశిక్షను తెలియజేసె [illegible] [illegible] రాయనుల్లుని కిచ్చెను.

రామనుల్లుడు [illegible] కూడ [illegible]లంచవిధి సంపాదింపగలెను. అందుచేత [illegible] నూరసించి యతని యావజ్జీవ కారాగార శిక్షను తప్పించి తేలికగా శిక్షపడునట్లు సహాయము చేసెను.

జగత్సింహాలునకు జీవ కారాగారవాసశిక్ష ప్రాప్తమాయెను. కాని యంతశిక్ష యనుభవింపలేదు. కొద్దికాలమునకే కారాగారములోనే బాము గఱచి యతడు చనిపోయెను.

రాజారామునకు [illegible] శిక్ష సంభవించెను. వాడు [illegible] నితరదొంగలను వారివారినేరములకు దగినట్లుగా

శిక్ష ననుభవించిరి. అప్పటినుండి రాజపుత్రస్థానమునందు జారచోరులకు భయభావన యంతయు నంతర్హిత మయ్యెను.

తార తన యాస్తి నెల్లఁ బడసినదై పినతండ్రి యజయసింహునిపై సమస్తభారము నుంచి నిశ్చింతతో నుండెను. అజయసింహుఁడు రాయమల్లున కిచ్చి తారను వివాహము చేయవలెనని ప్రస్తావించెను. తార రాయమల్లసాహేబుయొక్క గుణములచేతను నాతని కృతజ్ఞతా పాశములచేతను బద్ధురాలై యుండెను. అందుచేత నీప్రస్తావమున కామె యనుమతియు నొసంగెను. రాయమల్లుఁడును తారయొక్క రూపు, రేఖా, గుణ, విలాసములచేత నత్యాసక్తుఁడై యుండెను. కావున శుభదినమున, శుభనక్షత్రమున, శుభయోగమున, రాయమల్లునకును తారకును జయప్రదముగా వివాహము జరిగెను. అజయసింహుఁడు తారయొక్క గర్భమున నొక కుమారుఁడును కుమార్తెయు జన్మించఁగాఁ జూచి యానందించి పరలోకమున కేగెను.

దొంగ రఘునాథుఁడు కారాగారమున వేసిన శిక్ష ననుభవించి విముక్తుఁడై వచ్చి తారా రాయమల్లులను శరణుఁ జొచ్చెను. వారును వాఁడు చేసిన నేరములను మరచి క్షమించి వానిని తమ సన్నిధికిఁ దీసికొని వాఁడు బ్రతికి యున్నంతకాలమును గాపాడిరి.